Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 208 Issue No : 208 | శనివారం Saturday | ఏప్రిల్ 11, 2026 11 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ప్రభుత్వ ఉద్యోగాల్లో

## 33 శాతం రిజర్వేషన్

**బిజెపి మేనిఫెస్టో**

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం బిజెపి మేనిఫెస్టోని విడుదల చేసింది. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా 'సంకల్ప్ పాత్ర' పేరుతో ఆయన మేనిఫెస్టోని విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోలో ప్రధానంగా 15 హామీలను బిజెపి ఇచ్చింది. బిజెపి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో కోటి ఉద్యాగాల కల్పన, స్వయం ఉపాధి అవకాశాల్ని కల్పించనున్నట్లు హామీనిచ్చింది. నిరుద్యోగ యువతకు పదివేల ఆర్థిక సాయం చేయన్నుట్లు ప్రకటించింది. మహిళల సాధికారతకు దుర్గా సురక్షా సహాయ పథకం కంద మహిళలతో కూడిన పోలీస్ బెటాలి యన్లు ఏర్పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్. మహిళా లబ్ధిదారులకు నెలకు మూడు వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు వంటి హామీలనిచ్చింది.

వివరాలు 2లో..

ప్రపంచ సాంకేతిక పటంలో

# ఏపీకి నవశకం

**క్వాంటం డీప్ టెక్ లో అజేయ శక్తిగా అమరావతి**

- ఏప్రిల్ 14 తేదీన ప్రారంభం క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీ
- మేధాటవర్స్, ఎస్ఆర్ఎం నుంచి పనిచేయనున్న 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్ బెడ్స్
- డ్రగ్ డిస్కవరీ, వెదర్ మోడలింగ్ సహా వివిధ పరిశోధనలు, ఆవిష్కరణల కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ
- దేశంలోనే తొలిసారి స్వదేశీ తయారీ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

నవశకం సాంకేతికత క్వాంటం టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ గా అమరావతి ఎదుగుతోంది. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకుని దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా అవసరమైన ఎకోసిస్టం సిద్ధమవుతోంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవానికి నాంది పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ తో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ ప్రపంచానికి చిరునామాగా మారుస్తున్నారు. ఏప్రిల్ 14, ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ క్వాంటం కంప్యూటర్ల టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం ప్రారంభించనున్నారు.

2 లో

క్యూబాకు అండగా

# ఉంటాం

**రష్యా ఉప విదేశాంగ మంత్రి**



హవానా : అమెరికా దురాక్రమణ బెదిరింపుల నేపథ్యంలో రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ తాజాగా క్యూబా లో పర్యటిం చారు. గురువారం హవానా కనెన్షన్ సెంటర్‌లో సెర్గీతో క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ సమావేశమ య్యారు.

- మిగతా 2లో..

## జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖ సమర్పణ**

- విచారణ కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ
- తీవ్ర ఆవేదనతో పదవి నుంచి వైదొలగుతున్నట్లు లేఖలో వెల్లడి



ఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు.ఢిల్లీలోనితన నివాసంలో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

- మిగతా 2లో..

రాజ్యసభ సభ్యునిగా

## నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం



పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు.

2 లో




ఉత్తర ప్రదేశ్

## ఎస్ఐఆర్ జాబితా

**తుది జాబితాలో 84 లక్షల ఓటర్లు చేరిక**

లక్నో : ఉత్తరప్రదేశ్ ఎస్ఐఆర్ తుది జాబితాను శుక్రవారం ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా విడుదల చేశారు.


2 లో

దీపం లబ్ధిదారులకు పీఎన్జీ వినియోగంపై

# అవగాహన కల్పించండి

**పీఎన్జీ కనెక్షన్లు పెరగాలి... ఆయిల్ కంపెనీలు లక్ష్యం చేరుకోవాలి**

- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం
- శ్రీకాకుళం-కాకినాడ నేచురల్ గ్యాస్ పైపు లైన్ పనుల పూర్తికి కేంద్రం మంత్రికి సీఎం ఫోన్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: యుద్ధాల కారణంగా తలెత్తిన ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కొనేందుకు మరింత సన్నద్ధతతో పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు, ఆయిల్ కంపెనీలకు సూచించారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీపం పథకం లబ్ధిదారులకు పీఎన్జీ వినియోగంపై అవగా హన కల్పించాలని సూచిం చారు. దీపం పథకం లబ్ధిదా రులు పీఎన్జీకి మారితే... వారికి దీపం పథకం కింద ఇచ్చే రాయితీ సొమ్మును జమ చేసేం దుకు ఇప్పటికే నిర్ణయం తీసుకు న్నామని... దీనిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

- మిగతా 2లో..



## శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి

2 పేజీలో..

- జిల్లాకు సాగునీటి వసతి కల్పించడమే లక్ష్యం
- వంశధారతో సమస్యలను తీర్చే ప్రయత్నం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం : ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు.

రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు

# ఆమోదం

**క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు**

- విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు
- విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు
- సత్యసాయి జిల్లాలో సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యం గా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవా దాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టు బడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.




మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది.

2 లో..

- గొంతుకోసి చంపిన యువకుడు
- ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతి గొంతు కోసి చంపిన యువకుడు
- సోషల్ మీడియా పోస్టుల విషయంలో గతంలో గొడవ జరిగినట్లు ఆరోపణ
- నిందితుడు వెంకటేశ్‌ను అరెస్టు చేసి విచారిస్తున్న పోలీసులు

# విద్యార్థిని దారుణ హత్య



కడప : కడప జిల్లాలోని ఖాజీపేటలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థినిని ఓ యువకుడు గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం జరగగా, స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే... ఖాజీపేటకు చెందిన కీర్తన ఇంటర్మీడియట్ చదువుతోంది. పరీక్షలు పూర్తికావడంతో ఇంటి వద్దే ఉంటోంది. శుక్రవారం ఉదయం ఆమె తల్లిదండ్రులు వ్యాపార పనులపై బయటకు వెళ్లారు. ఇంట్లో కీర్తన ఒంటరిగా ఉన్న సమయంలో వెంకటేశ్ అనే యువకుడు వచ్చి, ఆమె గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు.

2 పేజీలో..

ప్రజాభూమి
శనివారం, ఏప్రిల్ 11, 2026


# క్యూబాకు అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి

ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలను మరింత బలపరుచుకునే విషయాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇప్పటికే ఉన్న సంబంధాల ను మరింత పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు సుముఖత వ్యక్తం చేసినట్లు క్యూబా విదేశాంగమంత్రిత్వశాఖ టెలిగ్రామ్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. క్యూబాను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో మాస్కో అందిస్తున్న సంఘీభావ ప్రయత్నాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌కు డియాజ్ కానెల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ



పర్యటన సందర్భంగా 'మేము మీకు అండగా ఉంటాము' అని ర్యాబ్కోవ్ కానెల్‌కి నొక్కి చెప్పారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య రాజకీయ, వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలపై ఇరు ప్రతినిధి బృందాలు దృష్టి సారించాయి.

ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు క్యూబాలోని పారిశ్రామిక సదుపాయాలను నిర్వహించేందుకు రష్యన్ కంపెనీలకు అధికారం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 1న సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన 23వ రష్యా-క్యూబా అంతర్ ప్రభుత్వ కమిషన్‌లో ఈ నిర్ణయం ఖరారు చేయబడింది. ఈ కమిషన్‌లో క్యూబా ఉత్పాదక సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఉమ్మడి ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ చొరవ వ్యాపార సహకారానికి కొత్త అవకాశాల్ని కలిస్తూ, పెట్టుబడుల గమ్యస్థానంగా క్యూబా ఆకర్షణను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు రష్యా పరిశ్రమ, వాణిజ్య శాఖ ఉపమంత్రి రోమన్ చెకుషెవ్ అన్నారు.

# ప్రపంచ సాంకేతిక పటంలో ఏపీకి నవశకం

గన్నవరంలోని మేధాటవర్స్ తో పాటు రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో 1ఎస్, 1 క్యూ పేరిట రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు ప్రారంభం కానున్నాయి. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్సు ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది.

ఈ స్వదేశీ నిర్మిత క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీలు అమరావతిని ఓ అత్యాధునిక క్వాంటం ఎకోసిస్టమ్ గా తీర్చిదిద్దనున్నాయి. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో భారత్ లోనే తొలిసారి క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్ ను పరీక్షించే సౌకర్యాన్ని అమరావతిలో ఏర్పాటు చేశారు. అమరావతి 1ఐ పేరిట మినీ క్వాంటం కంప్యూటింగ్ టెస్టింగ్ ఫెసిలిటీని గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఏర్పాటు చేశారు. అమరావతి 1ఏ పేరిట రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులు, పరిశోధకుల కోసం ఇది 'ఓపెన్ యాక్సెస్' ప్రాతిపదికన మరో క్వాంటం రిఫరెన్సు టెస్ట్ ఫెసిలిటీని తీర్చిదిద్దారు. క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించేలా ఓపెన్ యాక్సెస్ రిఫరెన్సు ఫెసిలిటీగా దీనిని ఏర్పాటు చేశారు.

**క్వాంటం హార్డ్‌వేర్ తయారీలో కీలకం :** మేధాటవర్స్ సహా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ఈ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ టెస్ట్ బెడ్ లు క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం కానున్నాయి. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో క్వాంటం కంప్యూటర్లు పనిచేయనున్నాయి. క్వాంటం కంప్యూటర్లలో ఉపకరించే వివిధ పరికరాలను టెస్ట్ చేసేలా ఈ రిఫరెన్సు ఫెసిలిటీలు తోడ్పాటు అందించనున్నాయి. క్వాంటం టెక్నాలజీలో కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్ తో పాటు హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం. ఇందులో భాగంగా క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను తయారు చేయాలని కూడా లక్ష్యంగా నిర్దేశించారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్ వేర్ తయారీ సంస్థలతో ముఖ్యమంత్రి సమావేశం కూడా నిర్వహించారు. అమరావతిలో ఏర్పాటు అవుతున్న క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ భారత్ లో క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్ గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించారు. క్వాంటం తయారీ రంగంలో క్రయోజెనిక్స్ లాంటి సాంకేతికతలను ఉపయోగించి ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్, క్వాంటం గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ లాంటి రంగాల్లో స్వదేశీ క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాల తయారీకి కేంద్రంగా అమరావతి మారాలన్నది ఈ ఆలోచన ముఖ్య ఉద్దేశం. ఇక్కడ పరీక్షించిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా ఈ టెస్ట్ ఫెసిలిటీలను సిద్ధం చేశారు.

**ఆధునిక గ్లోబల్ టెక్ హబ్ గా ఏపీ :** అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా తీర్చిదిద్దేలా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తోంది. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్ పాలసీ 2025-30ని కూడా విడుదల చేసింది. గత ఏడాది జూన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం డిక్లరేషన్ ను కూడా ప్రకటించారు. అమరావతిలోని ఉద్దండరాయుని పాలెం వద్ద 50 ఎకరాల్లో ఏక్యూఏసీ కేంద్రం నిర్మితం అవుతోంది. ఆరు టవర్లుగా నిర్మిస్తున్న ఈ భవనాల్లో అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో అత్యంత శక్తివంతమైన 133 క్యూబిట్, 5 కే గేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. ఐబీఎంతో పాటు టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, కేంద్ర ప్రభుత్వంలోని సీఐఎస్ఆర్ నేతృత్వంలోని నేషనల్ టెస్టింగ్ ల్యాబ్ లాంటి సంస్థలు కూడా దీనికి సహకారాన్ని అందిస్తున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, సంక్లిష్ట వ్యాధులకు వ్యాక్సీన్ల ఉత్పత్తిలో వేగం, వెదర్ మోడలింగ్, సెమీ కండక్టర్లు పాలన, లాజిస్టిక్స్ రంగాల్లో డేటా అనలటిక్స్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలకమైన పరిశోధనలు చేసేలా దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో త్వరలోనే ఆవిష్కృతం కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం నుంచి పరిశోధనలు, ఆవిష్కరణల కోసం ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, విద్యా సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. క్వాంటం కంప్యూటింగ్ అల్గారిథమ్స్ లో నిపుణులైన మానవ వనరులను సిద్ధం చేసేందుకు ఐఐటీ చెన్నై, వైసర్ లాంటి సంస్థలతో ప్రభుత్వం భాగస్వామ్యం కూడా కుదుర్చుకుంది. క్వాంటంలో నైపుణ్యాల కోసం ఇప్పటికే 60 వేల మంది శిక్షణ పొందుతున్నారు. వచ్చే ఐదేళ్లలో 45 లక్షల మందిని క్వాంటం నిపుణులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి

శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు. త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

# ఉత్తర ప్రదేశ్ ఎస్ఐఆర్ జాబితా

ఈ సందర్భంగా లక్నోలో లోక్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రిన్వా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ముసాయిదా జాబితా కంటే.. తుది జాబితాలో 84 లక్షల మందికిపైగా ఓటర్లు చేరారని, మొత్తం ఓటర్ల సంఖ్య 13.39 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అక్టోబర్ 7 -- 2025 నుంచి ఏప్రిల్ 10 -- 2026 వరకు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ 75 జిల్లాల్లో 403 అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాలను కవర్ చేసిందని ఆయన పేర్కొన్నారు. జనవరి 6 -- 2026న ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను రిన్వా విడుదల చేశారు. ఆ జాబితాలో 12,55,56,025 మంది ఓటర్లున్నారు. ఇందులో 6.88 కోట్ల మంది పురుషులు, 5.67 కోట్ల మంది మహిళలు, 4,199 ట్రాన్స్‌జెండర్ ఓటర్లున్నారు. 18 -- 19 వయసు గల ఓటర్లు 3,33,981 మంది ఉన్నారు. ప్రతి వెయ్యి మంది పురుషులకు 824 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.




ఇక నేడు విడుదల చేసిన తుది జాబితాలో ఓటర్ల సంఖ్య 13,39,84,792 మంది ఉన్నారు. పురుషుల ఓటర్లు 7,30,71,071 (54 శాతం), మహిళా ఓటర్లు 6,09,09,525 (45.46 శాతం), ట్రాన్స్ జెండర్ ఓటర్లు 4,206 (0.01 శాతం కన్నా తక్కువ) ఉన్నారు. ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో 18-19 వయసు గలవారు 17,63,360కి పెరిగారు. సుమారు 1.32 శాతం పెరిగింది. లింగ నిష్పత్తి కూడా మెరుగుపడింది. ప్రతి వెయ్యిమంది పురుషులకు 834 మంది మహిళా ఓటర్లున్నారు. మొత్తంగా ముసాయిదా జాబితాకు, తుది జాబితాకు 84, 28,767 మంది ఓటర్లు పెరిగారు. పెరిగిన వారిలో పురుషులు 42,27,902, మహిళలు 42,00,778 మహిళలు, 87 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు పెరిగారు. ఇక మొత్తంగా 18 -- 19 వయసు గల వారు 14,239,379 మందికి పెరగగా, లింగ నిష్పత్తి 824 నుంచి 834కి పది పాయింట్ల మేర పెరిగింది. ఓటర్లు ప్రత్యేకించి కొన్ని జిల్లాలో పెరిగారని ఎన్నికల అధికారి వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో 3,29,421, లక్నో 2,85,961, బరేలీ 2,57,000, ఘజియాబాద్ 2,43,666, జౌన్‌పూర్‌లో 2,37,590 మంది ఓటర్లు పెరిగారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికావడానికి ఎన్నికల అధికారులు, రాజకీయపార్టీలు, ఓటర్లను సమన్వయం చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని సిఇఓ రిన్వా తెలిపారు.

ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో 75 మంది జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లు (డిఇఓ), 403 ఇఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు), 12,758 అసిస్టెంట్ ఇఆర్ఓలు, 18,026 బిఎల్ఓ సూపర్‌వైజర్లు, 1,77,516 బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ), 5,82,877 మంది బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## మహిళా బిల్లుతో పాటు.. సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమాజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదించేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావ రణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళి తత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశా యి. అయినప్పటికీ.. సమాజంలో మహి ళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దుర దృష్టకరం అని చెప్పకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వా ములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందిం చాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శషభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి.

జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్మలాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో చేరే అవివాహిత విద్యార్థినులకు 50 వేలు చెల్లింపు వంటి హామీలనిచ్చింది. వీటితో పాటు ఉచితంగా హెచ్‌పివి టీకా, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, ఉత్తర బెంగాల్‌లలో ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎం వంటి సంస్థలను విస్తరిస్తామని బిజెపి మేనిఫెస్టోలో హామీనిచ్చింది. ఉమ్మడి పౌరస్మృతిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని అమిత్ షా ప్రకటించారు.

# రాజ్యసభ సభ్యునిగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం



నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభా నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా, ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోకసభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోకసభ స్పీకర్ 'జడ్జెస్ (ఇన్‌క్వైరీ) యాక్ట్, 1968' ప్రకారం ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే.

# దీపం లబ్దిదారులకు పీఎన్జీ వినియోగంపై అవగాహన కల్పించండి

పీఎన్జీ కనెక్షన్ తీసుకున్నా దీపం పథకం ద్వారా కలిగే లబ్ది పొందవచ్చన్న విషయంపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. గ్యాస్ సరఫరా ఇబ్బందులను అధిగమించడానికి ఆయిల్ కంపెనీలు పీఎన్జీ కనెక్షన్లను పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. వచ్చే 6 నెలల్లో మొత్తం 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని... ఈ విషయంలో జాప్యం ఉండకూడదని, టార్గెట్ ఎట్టిపరిస్థితుల్లో చేరుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ సరఫరాలో సమస్యలను అధిగమించామని తెలిపారు. డొమెస్టిక్ పంపిణీకి సంబంధించి సమస్యను తగ్గించామని... త్వరలో సాధారణ స్థితికి తీసుకువస్తామన్నారు. శ్రీకాకుళం - కాకినాడ నేచురల్ గ్యాస్ పైప్ లైన్ పనుల్లో జాప్యంపై సీఎం అధికారుల వివరణ కోరారు. దీనికి సంబంధించి కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని అధికారులు చెప్పడంతో... సమీక్ష నుంచే కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి ముఖ్యమంత్రి ఫోన్ చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున వెంటనే పనులు పూర్తి చేసేలా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థిని దారుణ హత్య

సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు, తమ కుమార్తె రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి షాక్‌కు గురయ్యారు.ఆరు నెలల క్రితం నిందితుడు వెంకటేశ్... కీర్తన సోషల్ మీడియాలో ఫొటోలు పెడుతోందని, కంట్రోల్ లో పెట్టుకోవాలని తమకు ఫిర్యాదు చేశాడని తల్లిదండ్రులు తెలిపారు. అయితే, తమ కుమార్తె వద్ద అసలు ఫోనే లేదని, అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకుని ఈ దారుణానికి పాల్పడ్డాడని వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ఆరోపించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణ హత్యతో ఖాజీపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శనివారం, ఏప్రిల్ 11, 2026




# బందరు కూటమిలో ముసలం

**రామ-లక్ష్మణుల మధ్య కొబ్బరితోట చిచ్చు**
**- జనసైనికుడి ఇంటి కూల్చివేతతో బీటలు వారిన బంధం**
**- మంత్రి కొల్లు కార్యక్రమాలకు బండి రామకృష్ణ డుమ్మా**
**- ఎంపీ బాలశౌరి ఎంట్రీతో సీన్ రివర్స్.. పట్టుబట్టిన జనసేన శ్రేణులు**
**- అలజడి సముస్తుందా? తుపానుగా మారుతుందా?**


(ప్రజాభూమి బ్యూరో, కృష్ణాజిల్లా):
రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుందనుకున్న మచిలీపట్నం కూటమి రాజకీయాల్లో ఒక్కసారిగా అలజ డి రేగింది. గత రెండేళ్లుగా రామ-లక్ష్మణులుగా పేరుగాంచిన మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ మధ్య చిలకలపూడి కొబ్బరి తోట ఘటన చిచ్చు పెట్టింది. సొంత కూటమి ప్రభుత్వంలోనే ఒక జనసైనికుడి ఇంటిని అధికా రులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ఇప్పుడు రాజకీయ ప్రకంపనలకు దారితీసింది.జనసేన సెల్ఫ్ డిఫెన్స్.. పేర్ని నాని ఎంట్రీతో సెగతొలుత ఈ ఇంటి కూల్చివేత అంశంపై స్థానిక జనసేన నేతలు మిన్నకుండిపోయినప్పటికీ, మాజీ మంత్రి పేర్ని నాని రంగంలోకి దిగి దీనిని రాష్ట్రస్థాయి ఇష్యూగా మార్చడంతో సీన్ మారిపోయింది. కూటమిలో ఉండి కూడా జనసైనికుడి ఇంటిని కాపాడుకోలేరా? అన్న విమర్శలు రావడంతో శ్రేణుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అప్పటివరకు స్తబ్దుగా ఉన్న నేతల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి పర్యటన కొత్త జోష్ నింపింది.బాలశౌరి హామీ.. మారిన సమీకరణాలుఎంపీ బాలశౌరి బాధితుడిని పరామర్శించి, ఏ ఒక్క జనసైనికుడికి కష్టం వచ్చినా నేనూ సైనికుడినే అని ప్రకటించడంతో పాటు, తానే ఇల్లు నిర్మిస్తానని హామీ ఇవ్వడం స్థానిక కేడర్‌లో ఆలోచన రేకెత్తించింది. ఎంపీ పర్యటన ముగిసిన వెంటనే జనసేన నేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు.

బాధితుడికి న్యాయం జరిగే వరకు, మంత్రి ఇచ్చే హామీ నెరవేరే వరకు సంయుక్త కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తీర్మానించారు.దూరమైన బండి.. చర్చనీయాంశమైన గైర్హాజరుగురువారం బందరు మండలం వాడపాలెం మరియు నగరంలోని 8వ డివిజన్ కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి బండి రామకృష్ణ పాల్గొనాల్సి ఉంది. అయితే, అనూహ్యంగా ఆయన ఈ కార్యక్రమాలకు దుమ్మా కొట్టడం నగరంలో హాట్ టాపిక్ అయ్యింది.ప్రశ్నార్థకంగా మారిన ఐక్యత ఎన్నికల ప్రచారం నుంచి నేటి వరకు నీడలా వెంట ఉన్న బండి రామకృష్ణ, నేడు మంత్రికి దూరం జరగడం కూటమిలో ముసలాన్ని సూచిస్తోంది.
కేడర్ ఒత్తిడి: సొంత కార్యకర్తకే అన్యాయం జరుగుతుంటే మంత్రి పక్కన ఎలా తిరుగుతామని జనసైనికులు నిలదీస్తుండటంతో బండి రామకృష్ణ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.క్లైమాక్స్ ఎటువైపు?నిన్నటి వరకు రామలక్ష్మణుల్లా మెలిగిన నేతల మధ్య ఈ 'కొబ్బరితోట' గోడ ఎత్తు పెంచుతుందా? లేక మంత్రి దిగివచ్చి బాధితుడికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి ఈ మంటలను చల్లారుస్తారా? అనేది సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుతం మచిలీపట్నంలో నెలకొన్న ఈ రాజకీయ అలజడి కేవలం చిన్న పాటి అల మాత్రమేనా లేక కూటమి తీరాన్ని తాకే భారీ తుపానా అనేది వేచి చూడాలి.




## వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రాంగణ ఎంపికలు

**ట్రిన్వో సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు**
**తుది దశకు 19 మంది విద్యార్థులు ఎంపిక**
**ప్లేస్‌మెంట్ అధికారి జె. ఉదయ్ భాస్కర్**



కృష్ణాజిల్లా మచిలీపట్నం(ప్రజాభూమి రూరల్):
స్థానిక వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో సాఫ్ట్‌వేర్ రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థ 'ట్రిన్వో సొల్యూషన్స్' మంగళవారం నాడు ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ నియామక ప్రక్రియను చేపట్టారు.
ఎంపిక విధానం:ఈ సందర్భంగా కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డాక్టరు జె. ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ.. సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు వివిధ పరీక్షలు నిర్వహించారని తెలిపారు.తొలి రెండు దశల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 19 మంది విద్యార్థులు తుది దశకు చేరుకున్నారని పేర్కొన్నారు.వీరికి నిర్వహించే చివరి దశ ఇంటర్వ్యూల ద్వారా తుది నియామకాలను చేపడతారని ఆయన వివరించారు.
ప్రతినిధుల పర్యవేక్షణ:ట్రిన్వో సంస్థ ప్రతినిధులు ప్రమోద్, చందు, మరియు సాయి ఈ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పరిశీలించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాల నిరంతరం కృషి చేస్తోందని మేనేజ్మెంట్ మెంబర్ వీరమాచినేని కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. రవికుమార్‌వైస్ ప్రిన్సిపాల్: డాక్టరు బి. నాగజ్యోతిమరియు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.



# ఓబీసీ మహిళలకు కూడా రాజకీయాల్లో సముచిత వాటా దక్కేలా వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలి

## మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని ఓబీసీ మహిళల రాజకీయ హక్కుల కోసం గళమెత్తారు



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :
ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం ముందు పెట్టిన ప్రధాన డిమాండ్లు రాజ్యాంగ సవరణ చేయాలి: "ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఇస్తున్నట్లుగానే, ఓబీసీ మహిళలకు కూడా రాజకీయాల్లో సముచిత వాటా దక్కేలా వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలి. ఇది వారి హక్కు, దాతృత్వం కాదు."
మండల్ కమిషన్ సిఫార్సులు: "మండల్ కమిషన్ సిఫార్సులను తు.చ. తప్పకుండా అమలు చేయాలి. ఓబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.
" కులాధారిత జనాభా గణన: "ఏ కులం జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారు? తక్షణమే కులాధారిత జనాభా గణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి." కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శ: "కేంద్రం తీసుకొచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం' కేవలం కంటితుడుపు చర్యలా ఉంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన సాకులు చెప్పి అమలును ఆలస్యం చేయడం సరికాదు. ఇందులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడం దారుణం.
" మేనిఫెస్టోల్లో చేర్చాలి: "రాజకీయ పార్టీలు ఓబీసీ మహిళల సీట్ల కేటాయింపును తమ ఎన్నికల మేనిఫెస్టోల్లో స్పష్టంగా ప్రకటించాలి. మాటలతో కాకుండా చేతల్లో జవాబుదారీతనం చూపాలి." నిర్ణయాధికారంలో భాగస్వామ్యం: "ఓబీసీ మరియు అట్టడుగు వర్గాల మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. దేశ నిర్ణయాధికార ప్రక్రియల్లో వారికి ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండాలి."ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యురాలు గంగా భవాని పాయింట్స్ బిసి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం: బిసి సంఘాల నేతృత్వంలో జరిగిన సమావేశంలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం గురించి చర్చించారు. నారీ శక్తి వందన్ అధినియం అమలుపై ప్రశ్నలు: ప్రధాని మోదీ గారు జనాభా గణన జరిగిన తర్వాతే రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు హడావిడిగా ఈ చట్టం తేవడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని ఆమె ప్రశ్నించారు. సుదీర్ఘ పోరాటం: గత 30 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో ధర్నాలు, లోకల్ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆమె గుర్తు చేశారు.
ఓబీసీ కోటా కావాలి: "మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు కూడా సముచిత వాటా ఉండాలి. అప్పుడే సమాజంలోని అన్ని వర్గాల మహిళలకు న్యాయం జరుగుతుంది" అని డిమాండ్ చేశారు.రాజకీయ వారసత్వంపై విమర్శ: లోకేష్ గారు ఒక పెళ్లికి వెళ్లి అక్కడ ఒక నాయకుడి కూతురుతో "నువ్వే నెక్స్ట్ ఎమ్మెల్యే" అని చెప్పడాన్ని ఆమె తప్పుబట్టారు. కేవలం పలుకుబడి ఉన్నవారి కుటుంబ సభ్యులకే కాకుండా, సాధారణ ఓబీసీ మహిళలకు కూడా చట్టసభల్లో అవకాశం కల్పించాలని ఆమె అన్నారు. పి.ఓ.డబ్ల్యూ (POW) డిమాండ్: ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఫర్ విమెన్ (POW) తరపున ఓబీసీ రిజర్వేషన్లతో కూడిన మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు.కొలనుకొండ శివాజీ పాయింట్స్పార్లమెంటు సమావేశాల్లో అమలు చేయనున్న 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేకంగా సబ్‌కోటా కల్పించాలి .కేవలం స్థానిక సంస్థలకే పరిమితం చేయకుండా లోక్‌సభ, శాసనసభల్లోనూ బీసీ మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలి.నిరక్షరాస్యత తదితర కారణాల వల్ల అగ్రవర్ణాల మహిళలతో బీసీ, బడుగు బలహీన వర్గాల మహిళలు పోటీ పడలేరు కాబట్టి వారికి సబ్‌కోటా ద్వారా ప్రాధాన్యం దక్కాలి కేంద్రం నిధులతో పనిలేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల కోసం ప్రత్యేకంగా 'బీసీ రక్షణ చట్టం' తీసుకురావాలి.పార్లమెంటులో ఏపీ కూటమి నేతలు, జగన్మోహన్ రెడ్డి బీసీల సమస్యలను ప్రధాన ఎజెండాగా చర్చించాలి.యనమల రామకృష్ణుడు, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ తదితర బీసీ నేతలు తమ పార్టీల అధిష్ఠానాలను ఒప్పించి సబ్‌కోటా కోసం పోరాడాలిమహాత్మా జ్యోతిరావు పూలే 200వ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'భారతరత్న' పురస్కారం ప్రకటించాలి.బీసీలందరూ ఏకమై రాజకీయ పునరేకీకరణ సాధించి, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ప్రెజర్ గ్రూప్‌గా మారాలి అన్నారు.



# నాడు-నేడు బందరు తాగునీటి గోస తీరేదెన్నడు?

**- శాశ్వత పరిష్కారాన్ని విస్మరించిన మాజీ మంత్రి పేర్ని, ప్రస్తుత మంత్రి కొల్లు**
**-దశాబ్దాలుగా వేధిస్తున్న దాహార్తి.. పాలకుల అలసత్వానికి పరాకాష్ట**
**పంపుల చెరువే దిక్కు.. ఐఎస్ఐ లేని వాటర్ ప్లాంట్ల దోపిడీ**

(మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి)
మచిలీపట్నం నియోజకవర్గంలో పార్టీలు మారుతున్నాయి, నాయకులు మారుతు న్నారు, ఏళ్లు గడుస్తున్నాయి.. కానీ ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్య మాత్రం గాలిలోనే వేలాడుతోంది. దశాబ్దాలుగా వేధిస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో గత ప్రభుత్వంలోని పేర్ని నాని, ప్రస్తుత ప్రభుత్వంలోని కొల్లు రవీంద్ర ఇద్దరూ విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బ్రిటిష్ కాలం నాటి చెరువే ఆధారంఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, నేటికీ బందరు వాసులకు 1921లో బ్రిటిష్ వారు తవ్వించిన పంపుల చెరువు మాత్రమే ప్రధాన ఆధారం కావడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. 90వ దశకంలో తరకటూరు వద్ద 200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కొంత ఉపశమనాన్ని ఇచ్చినప్పటికీ, పెరిగిన జనాభా అవసరాలకు అది ఏమాత్రం సరిపోవడం లేదు.
నాడు: పేర్ని హయాంలో తప్పిదాలువైఎస్ఆర్ సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా సాగింది.అరకొర సరఫరా రోజు విడిచి రోజు మాత్రమే నీటిని వదిలేవారు.విద్యుత్ కత్తెర మంచినీటి సరఫరా సమయంలో విద్యుత్ నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గ్రామీణ ప్రాంతాల నిర్లక్ష్యం గ్రామాలకు వాటర్ ట్యాంకర్లే దిక్కయ్యాయి. ఈ అసంతృప్తే 2024 ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి ఒక ప్రధాన కారణమైంది.
నేడు :కొల్లు హయాంలోనూ అదే బాటకూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతిరోజూ మంచినీరు వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది.ముందుకు సాగని మున్సిపాలిటీ 2014-19 మధ్య ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించినా, 22 కోట్లతో వాటర్ క్లీనింగ్ మిషనరీ పెట్టినా, నేటికీ ప్రతిరోజూ నీరు అందించే సామర్థ్యం లేకపోవడం విచారకరం. యథా రాజా.. తథా ప్రజా గత ప్రభుత్వం అనుసరించిన రోజు మార్చి రోజు విధానాన్నే ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్ర హయాంలోనూ కొనసాగిస్తున్నారు. రెండు ఏళ్లు గడుస్తున్నా మార్పు శూన్యం.అలంకారప్రాయంగా మోటార్లు కరెంట్ లేకుండా నీరు వదలడంతో ఇళ్లలో ఉన్న మోటార్లు మూలకు పడిపోయాయి.అదును చూసి అక్రమ దందాలుప్రభుత్వ నీటి సరఫరా నమ్మశక్యంగా లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్లపై ఆధారపడుతున్నారు.ప్రమాదకర హెచ్చరిక: నియోజకవర్గంలో ఐ ఎస్ ఐ గుర్తింపు లేని వందలాది వాటర్ ప్లాంట్లు వెలిశాయి. నాణ్యత లేని నీటిని సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఈ వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారు.ప్రజాభూమి విశ్లేషణకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఇప్పటికైనా మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధ వహించి, కలుషితం లేని మంచినీటిని ప్రతిరోజూ సరఫరా చేసే దిశగా అడుగులు వేస్తారా? లేక యథా రాజా తథా ప్రజా అన్నట్లుగా కాలం వెళ్లదీస్తారా? బందరు ప్రజల మన్ననలు పొందాలంటే మాటలు కాదు.. కుళాయిల్లో రోజూ నీళ్లు పడాల్సిందే.

# కోడి పందాల స్థావరం పైదాడి.. కేసులు నమోదు

ప్రజా భూమి పెడన
గూడూరు మండలం రాయవరం గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న కోడి పందాలని బరి పై గూడూరు ఎస్సై సిహెచ్ దివ్య ప్రకాష్ తన సిబ్బందితో మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 11 బైకులు,2 కోళ్లు, ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.2000 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు.



# రక్తదానంతో ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్

**సర్వే డే వేళ ఘనంగా రక్తదాన శిబిరం**
**కలెక్టరేట్ ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ కేంద్రాన్ని ప్రారంభించిన డీకే బాలాజీ, జెసి నవీన్..**
**స్వయంగా రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఉన్నతాధికారులు**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా):
నిరంతరం ప్రజా సేవలో తలమునకలయ్యే జిల్లా యంత్రాంగం, సామాజిక బాధ్యతలోనూ తాము ఎవరికీ తీసిపోమని చాటిచెప్పింది. కృష్ణా జిల్లా సర్వే డేను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బ్లడ్ బ్యాంక్ స్థావరాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ నవీన్ కలిసి ప్రారంభించారు. కేవలం రిబ్బన్ కటింగ్ కే పరిమితం కాకుండా, స్వయంగా రక్తదానం చేసి సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు.కలెక్టర్ డీకే బాలాజీ మానవత్వం:జిల్లా పాలనాధికారిగా కఠిన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడే రక్తదానంలోనూ తాను ముందుంటానని కలెక్టర్ నిరూపించారు. రక్తదానం ప్రాణదానంతో సమానం.. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఆయన స్వయంగా రక్తదానం చేయడం చూసి ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ నవీన్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు మరియు రక్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. కలెక్టర్‌తో కలిసి ఆయన కూడా రక్తదానం చేయడం ద్వారా జిల్లా ఉన్నతాధికారుల మధ్య ఉన్న సమన్వయం మరియు సేవా దృక్పథం వ్యక్తమైంది.సర్వే డే సందర్భంగా భూ రికార్డుల ప్రక్షాళన మరియు సర్వే వ్యవస్థ పటిష్టతపై కలెక్టర్ సమీక్షించారు. సర్వే సిబ్బంది పడుతున్న శ్రమను గుర్తిస్తూనే, ప్రజలకు భూ సంబంధిత సేవలను పారదర్శకంగా అందించాలని దిశానిర్దేశం చేశారు. సర్వే డేను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా, సేవా కార్యక్రమాలతో ముడిపెట్టడం విశేషం.జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం రక్తదాతలతో సందడిగా మారింది. బ్లడ్ బ్యాంక్ అధికారులు సేకరించిన రక్తం అత్యవసర సమయాల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.అధికారుల మాట..సర్వే డే సందర్భంగా భూ సమస్యల పరిష్కారంతో పాటు, సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరం. రక్తం కొరతను తీర్చడంలో కలెక్టరేట్ సిబ్బంది స్పందన అభినందనీయం.— డీకే బాలాజీ, జిల్లా కలెక్టర్.యువత, ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలి. కలెక్టరేట్ ప్రాంగణంలో ఇలాంటి శాశ్వత లేదా తాత్కాలిక కేంద్రాల ఏర్పాటు వల్ల అవగాహన పెరుగుతుంది.— నవీన్, జాయింట్ కలెక్టర్.



# మేమున్నాం సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజా భూమి పెడన
ప్రజా సంక్షేమమే పరమావధిగా,పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపుమేరకు ప్రజా సేవలో భాగంగా మేము న్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వ ర్యంలో సంస్థ సభ్యులు దాతల సహకారంతో త్రాగునీరు సరఫరా చేయడానికి చలువ పందిరి నిర్మాణం చేపట్టి చలివేంద్రం ప్రారంభం కొరకు ముఖ్యఅతిథిగా సంస్థ సభ్యులు మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి వెంకటేష్ ఎంబిబిఎస్ ఎండి గుడివాడ ప్రభుత్వ వైద్యాధికారి చలివేంద్రాన్ని ప్రారంభించి గంగా సేవకు అనంతరం మజ్జిగ పంపిణీ చేయడం సంతోషించదగ్గ పరిణామమని తెలుపుతూ కార్యదక్షత గల యువత ప్రజా సేవలో భాగస్వామ్యం అయితే ఫలాలు ప్రజలందరికీ సేవ రూపంలో చేరతాయనే సంకల్పంతో ఏర్పాటు చేసినదే మేమున్నాం సేవా సంస్థ అని వైద్యులు తెలియజేసినారు కొన్ని సంవత్సరాల నుండి నిర్విరామంగా నిరుపేద ప్రజలకు సంస్థ సభ్యులు ధాతల సహకారంతో అనేక కార్యక్రమాలు మేమున్నాం సేవా సంస్థ ఆ నాటి నుండి నేటి వరకు నిర్విరామంగా పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందించడం గర్వించదగ్గ విషయమని పలువురు అభినందనలు కృతజ్ఞతలు తెలియచేసినారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం, సింగరాజు ప్రకాశరావు,కొలుకుల శ్యామ సుందర్రావు, వీణం రావమ్మ,అయ్యప్ప,ఏలూరి శ్రీనివాసరావు, పట్టిసపు పవన్ కళ్యాణ్, గాయత్రి నల్ల సాయి బాబు, పిచ్చుక విజయ్,,నల్ల వినాయకరావు, రాహుల్ పట్టణ ప్రముఖులు కూటమి నాయకులు మీడియా మిత్రులు బంధువులు అభిమానులు సేవాతత్పరులు వివిధ హోదాలలో గల అధికారులు స్థానికులు పాల్గొన్నారు.




# సచివాలయాల్లో ముడుపుల రాజ్యం కలెక్టర్ కొరడా

**పనితీరు మారకపోతే ఇంటికే.. అవినీతి తిమింగలాలపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సీరియస్**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి):
ప్రజల గడప వద్దకే పాలన అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ నేడు అక్రమాలకు, నిర్లక్ష్యానికి నిలయంగా మారుతోంది. ప్రజా సేవను విస్మరించి, సొంత పనులకు ప్రాధాన్యమిస్తూ, ప్రతి చిన్న పనికీ ముడుపులు ఆశిస్తున్న కొం దరు సిబ్బంది తీరుపై కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు సచివాలయాల దుస్థితికి అద్దం పడుతున్నాయి.నిర్లక్ష్యం వీడకుంటే వేటేవాలంటీర్ల వ్యవస్థ రద్దు తర్వాత సచివాలయ సిబ్బందికి బాధ్యతలు పెరిగినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. పది మంది ఉండాల్సిన చోట సగం మంది కూడా కనిపించకపోవడం, ఆఫీసు వేళల్లో ప్రైవేటు పనులకు వెళ్లడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ముఖ్యంగాసర్టిఫికేట్ల దందాకుల, ఆదాయ, ధృవీకరణ పత్రాల కోసం వచ్చే సామాన్యులను ము ప్పుతిప్పలు పెడుతూ, డబ్బులు ఇస్తేనే పని చేస్తామనే ధోరణి పెరిగిపోయింది.గైర్హాజరు పర్వం ప్రభుత్వం జీతాలు ఇస్తున్నా.. విధులకు ఎగనామం పెడుతున్న ఉద్యోగుల జాబితా సిద్ధమైంది. అంగన్‌వాడీల్లో అక్రమాలు బాలింతలు, గర్భిణీలకు అందాల్సిన పోషకాహార పంపిణీలోనూ చేతి వాటం ప్రదర్శిస్తున్న తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. మహిళా సంక్షేమ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.బ్లాక్ లిస్ట్‌లో ఆ సచివాలయాలు..ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నగరంలోని వలంద పాలెం (03), భాస్కరపురం (12), చింతకుంట పాలెం (32), రాజుపేట (37), నిజాంపేట (45) తో పాటు బందరు మండలంలోని పలు సచివాలయాలపై ఫిర్యా దులు వెల్లువెత్తాయి. వీరందరినీ కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి గట్టిగా హెచ్చరించడమే కా కుండా, తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వివరణ సరిగ్గా లేని పక్షంలో సస్పెన్షన్ వేటు తప్పదని తేల్చి చెప్పారు.రాజకీయ జోక్యం.. కీలుబొమ్మలుగా సిబ్బంది?కూటమి ప్రభు త్వం వచ్చాక కొందరు రాజకీయ నేతలు అనాధికారికంగా ఇన్చార్జిలుగా అవతారమెత్తి, సచివాలయ సిబ్బందిని తమ కీలుబొమ్మలుగా వాడుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ జోక్యం వల్లనే వ్యవస్థ గాడితప్పిందని, పారదర్శకత లోపించిందని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా.. పాలన ప్రజల చెంతకు చేరాలన్నా.. ఇలాంటి అవినీతి అన కొండల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం సచివాలయాల్లో జవాబుదారీతనాన్ని పెంచుతుందని ఆశిద్దాం. లేదంటే, ఈ వ్యవస్థ కేవలం కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.

# ప్రజాభూమి



## ప్రభుత్వ పనులకు సంబంధించి జీఎస్టీ వస్తువులుపై దృష్టి సారించాలి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల నుండి జిఎస్టి వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల నుండి జిఎస్టి వసూళ్లపై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుండి శుక్రవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 220 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ఆర్ డబ్ల్యూఎస్,, రహదారులు భవనాలు శాఖ, ఇరిగేషన్, గృహ నిర్మాణం , తదితర శాఖల ద్వారా నిర్మాణ పను లు చేపడుతూ సదరు కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు అందిస్తున్నామని, సదరు చెల్లింపుల కు సంబంధించి జిఎస్టి పన్నుల వసూలు చేసేందుకు సంబంధిత పనుల నిధుల చెల్లింపుల వివరాలను వాణిజ్యపన్నుల శాఖల అధికారులకు వెంటనే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల నుండి జిఎస్టి వసూళ్లకు సంబం ధించి వివరాలను వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఇరిగేషన్పం, చాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి, , ఎస్ఈ లు దేవప్రకాష్, రమేష్, త్రినాధ్ బాబు, రాజా రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూజివీడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు.

-రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ డిఐజి ఎన్.మాధవి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.



నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మి క తనిఖీలు నిర్వహించిన రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాం ప్స శాఖ డీఐజీ ఎన్ మాధవి. ఏలూరు జిల్లా పరిధిలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపి న డీఐజీ ఎన్ మాధవి.గత ఏడాది టార్గెట్ 68 కోట్లు కాగా, 78 శాతం మాత్రమే టార్గెట్ పూర్తి చెయ్యడం జరిగిందని, అన్ని మార్గాల్లో ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపిన డీఐజీ ఎన్ మాధవి.ఈ ఏడాది 79 కోట్లు ఆదాయం పెంచే విధంగా టార్గెట్ నిర్దేశం చినట్లు తెలిపిన డీఐజీ ఎన్ మాధవి.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనధి కారికంగా ఔట్ సోర్సిం గ్ సిబ్బందితో పని చేయిస్తున్నారని, వారికి జీతాలు ఏ విధంగా చెల్లిస్తున్నారని ప్రశ్నించగా, ఇప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని, సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపిన డీఐజీ ఎన్ మాధవి.ప్రైవేటు వ్యక్తులతో పని చేయించడం కుదరదని, ఫిర్యాదు వస్తే వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపిన డీఐజీ ఎన్ మాధవి.ప్రస్తుతం నిర్వహణలో ఉన్న కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చినవారు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూతన కార్యాలయ నిర్మాణం చేపడతామన్న డీఐజీ ఎన్ మాధవి.

## రేపు మందపల్లి దేవస్థానంలో రూ.4.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాక.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో గోదావరి పుష్కరములు-2027ను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. భక్తుల సౌకర్యార్థం సిజిఎఫ్ (సర్వ శ్రేయో నిధి) గ్రాంట్ ద్వారా మొత్తం రూ.4.20 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ మేరకు తైలాభిషేక మండప నిర్మాణానికి రూ.3.00 కోట్లు, అన్నప్రసాద భవన నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం ఏప్రిల్ 12, 2026 ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొననున్నారు. గోదావరి పుష్కరములను పురస్కరించుకుని చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా తైలాభిషేకం కోసం ప్రత్యేక మండపం, అన్నప్రసాదం కోసం విశాల భవనం నిర్మాణం ద్వారా యాత్రికులకు సౌలభ్యం పెరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మెరిసిన శోభనాపురం విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జన విజ్ఞాన వేదిక నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్‌పోలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. చెన్నూరి భవ్య శ్రీ, గంజరపల్లె హేమ శరణ్య ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కె.వి. నారాయణ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన చ. జనన్య, చ. లాస్య, చ. జయనాగలక్ష్మి విద్యార్థులను కూడా సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-1 హెబెల్, మండల విద్యాశాఖాధికారి-2 కె. ఆనంద్ కుమార్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. 2025-26 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సాధించిన విజయాలను గుర్తించారు. ప్రధానోపాధ్యాయురాలు యామినీ కృష్ణ ప్రియ మాట్లాడుతూ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయి నుంచి ఎంపికైన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి వెళ్లి ఈ విజయాన్ని సాధించాయని తెలిపారు. ఉపాధ్యాయులు జి. సుధారాణి, బి. సోనీ పాత్రను ప్రస్తావించారు. కాంప్లెక్స్ చైర్మన్ శారద, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, గ్రామ పెద్దలు నలజాల రాంబాబు, నలజాల హరిబాబు, ఉప్పు వెంకటేశ్వరరావు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు దుశ్శాలువాలతో సన్మానించారు.

### సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు

# బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలవాలి

### రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ నూటికినూరు శాతం అవగాహన కల్పించి, జిల్లా రైతు సంపదను మార్కెటింగు పెంచేలా సమష్టిగా కృషి చెద్దామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేటు లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం ఏలూరు జిల్లాలో సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు. సహజ మరియు సేంద్రియ వ్యవసాయ కొన్ని ఉత్పత్తులను నిశితంగా పరిశీలించి, రుచులను చూసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కొన్ని వస్తువులను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల ద్వారా సాధ్యమని అన్నారు. సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలిచి, మన ఆరోగ్యాలను కాపాడుకుందామని అన్నారు. ఈ నెల 18వ తేదీ గాని 19వ తేదీగాని ఒక తేదీని ఖరారు చేసి ఏలూరులో రైతు సంపద ఉత్పత్తులు 200 మంది రైతులతో 250 వివిధ రకాలు వస్తువులు ప్రదర్శనతో ఒక మేళా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఏలూరు డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏలూరు రైతుసంపద అమ్మకాలకు ఒక షాపు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు అమ్మకాలు పెరిగి పుష్కలంగా అధిక లాభాలు వస్తాయని అన్నారు. కథలు చెప్పేకన్నా మంచి ఉత్పత్తులు విజయగాధగా వీడియో తీసి పంపాలని, అందరికీ తెలిసేలా పబ్లిష్ చేసి అమ్మకాలను పెంచుతామని, రైతులు వ్యాపార అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలలో మంచి అవగాహన ఉందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకన్నా ఎక్కువ ధర లభిస్తున్నదన్నారు. ఏలూరు జిల్లా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలకు ఆన్లైన్ పోర్టల్ ను ప్రతి



ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఏలూరు జిల్లా ప్రజలు ఆన్లైన్ పోర్టలను పరిశీలించి కావలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవాలని, నేను కూడా కావలసిన వస్తువులు కొనుగోలు చేసుకుంటున్నానని అన్నారు. జిల్లాలోని రైతులు సేంద్రియ ఉత్పత్తులైన వంటనూనె, కొబ్బరి నూనె, వంట దినుసులు, హోమ్ మేడ్ చాకొలేట్, బెల్లం ఉత్పత్తులు, ఆహార పొడులు, తదితర ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించి, అనుమతులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం నుండి వెళ్ళే రైతులు తమ ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగు సౌకర్యాలుపై స్పష్టమైన శిక్షణ పొంది పూర్తి అవగాహనతో వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వినియోగదారులకు నేరుగా రైతులు తమ ఉత్పత్తులు వినియోగించుకునేలా ఆన్లైన్ మార్కెటింగు ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్, తదితర సమావేశాలకు సహజ మరియు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా తయారైన స్నాక్స్ ను కొనుగోలు చేసి ప్రోత్సహిస్తామని అన్నారు. ఏలూరు రైతు సంపద ఉత్పత్తులను దూర ప్రాంతాలకు పంపుటకు కార్గో బస్సులు, పార్సిల్స్ సర్వీసులు సులభతరం చెయ్యాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపి ఫుడ్ ప్రాసెసింగు జోనల్ మేనేజరు సి.హెచ్.సాయి శ్రీనివాసు, ఐఐపియం సెంటరు ఇంచార్చి డా.డి.నబీర సూల్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీభ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్,డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, డిసివో అరిమిల్లి శ్రీనివాసు, ఏపియస్ ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి యస్.కె.షబ్నమ్, మెప్మా పిడి యం.రాజబాబు, ఫుడ్ సహాయక కంట్రోలరు కె.వెంకటరత్నం, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖా అధికారులు, టెక్నికల్ బృందం సభ్యులు, డ్వాక్రా, మెప్మా, వెలుగు సూపర్వైజర్లు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

కొత్తపేట నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం లబ్ధిదారులకు వరంగా మారిందని బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం బిళ్ళకుర్రు సబ్‌స్టేషన్ వద్ద రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 11 కెవి ట్రాన్స్ ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఏర్పాటుతో మోడేకుర్రు, గొలకోటి వారిపాలెం గ్రామాలకు 24 గంటల త్రీ-ఫేస్ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం కొత్తపేట గోగువారిపేటలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏర్పాటు



చేసిన సోలార్ యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2 కిలోవాట్ల ఉచిత సౌర విద్యుత్ యూనిట్లు అందించడం ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. వినియోగించిన తరువాత మిగిలిన విద్యుత్తును విద్యుత్ సంస్థలకు విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.ఈ పథకం కింద ఒక్కో లబ్ధిదారుకు సుమారు రూ.1.50 లక్షల విలువైన సౌర యూనిట్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా నెలకు రూ.200 అద్దె, సంవత్సరానికి రూ.2400 లబ్ధిదారులకు అందుతుందని చెప్పారు. కొత్తపేట నియోజకవర్గంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వినియోగిస్తున్న 12,243 మంది అర్హులను గుర్తించినట్లు వెల్లడించారు. వీరిలో ఇప్పటివరకు 3,278 మంది ముందుకు వచ్చారని, అందులో 3,189 మంది ఎస్సీ, 89 మంది ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. పథకం ద్వారా ఉచిత విద్యుత్తు పొందడమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుతామని ఎమ్మెల్యే అన్నారు. అవగాహన లేక కొందరు ఇంకా ముందుకు రావడం లేదని, ఈ మంచి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇతర వర్గాల వారికి కూడా 3 కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్‌పై రూ.78,000 సబ్సిడీతో పాటు రూ.1.20 లక్షల వరకు బ్యాంకు రుణ సౌకర్యం లభిస్తుందని తెలిపారు. అదనపు విద్యుత్తు ఉత్పత్తి ద్వారా ఆదాయం పొందే అవకాశం కూడా ఉందని వివరించారు.ఈ సందర్భంగా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులను ఎమ్మెల్యే అభినందించారు.

## ఇంటింటికీ చేరుతున్న విద్యా సందేశం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని అడవినెక్కలం, గొల్లగూడెం గ్రామాల్లో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవినెక్కలం ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నేరుగా కలుస్తున్నారు. పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైనదని, అందువల్ల ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ ల్యాబ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వృత్తి విద్యా కోర్సులు, క్రీడా సౌకర్యాలు వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరిస్తున్నారు. అదేవిధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ద్వారా నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ద్వారా విద్యార్థులకు లభించే ప్రభుత్వ ప్రయోజనాలను కూడా తల్లిదండ్రులకు వివరంగా తెలియజేస్తున్నారు.పాఠశాల పరిధిలోని అడవినెక్కలం, నెక్కలం, గొల్లగూడెం, చనుబల్లివారిగూడెం, కనసానపల్లి గ్రామాల్లో ఉపాధ్యాయులు జట్లుగా ఏర్పడి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రచారం నిర్వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని, తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని వారు హామీ ఇస్తున్నారని చెప్పారు.సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తుంటే, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కూడా ముందుకు వచ్చి ఇంటింటికీ చేరడం ప్రజల్లో ఆసక్తిని కలిగిస్తోంది.



## జనాభా లెక్కలు-2027 శిక్షణ ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

"జనాభా లెక్కలు-2027" కార్యక్రమం సందర్భంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమితులైన సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో మూడు బ్యాచ్‌లుగా నిర్వహించే శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. మొదటి బ్యాచ్‌కు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల తాసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల విధులు, బాధ్యతలు మరియు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు రామెళ్ళ సాంబశివరావు, కలపాల అజరయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీరామ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎనిమిదవ పోషణ పక్వాడ" కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం, మెడికల్ ఆఫీసర్ వసుంధర శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలని అన్నారు. పెద్దలకు, పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వరాదని, పిల్లలకు జంక్ ఫుడ్ అలవాటు చేసినట్లయితే చిన్న వయసులోనే రక్తపోటు, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు వస్తాయని తెలిపారు. తక్కువ "ఉప్పుతో మెరుగైన ఆరోగ్యం" కోసం ప్రతి ఒక్కరూ ఉప్పు తగ్గించి తినాలని



చెప్పారు. శారీరక స్థితిని బట్టి తగిన వ్యాయామం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుట్టాయిగూడెం అంగన్వాడి సెంటర్ లో తల్లుల సమావేశం నిర్వహించి, గర్భవతులకు, బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. పిజ్జా, బర్గర్లు వంటి జంక్ ఫుడ్ తినడం, మితిమీరి కూల్ డ్రింక్స్ తాగడం వలన అధిక బరువు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. పండ్లు, కూరగాయలు వంటి సాత్వికాహారం ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ప్రతి మహిళ తన కుటుంబానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు, బాలింతలు, సిహెచ్ఓ కోటేశ్వరి, ఆశ, ఏఎన్ఎమ్ లు అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనారు.

## మాజీ సీఎం జగన్‌పై విమర్శలు

ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రాన్ని తన పాలనతో నష్టపరిచిన మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి, ఇప్పుడు రాజకీయ స్వార్థం తో మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షు డు, ఎమ్మెల్యే బడేటి చంటి విమర్శించారు. పవర్‌పే టలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లా డుతూ, అమరావతికి అన్ని పార్టీలు మద్దతు ఇస్తుంటే జగన్ మాత్రం విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆగ్రహం దృష్టి మళ్లించేందుకు మీడియాపై దాడులు చేయిం చడం దుర్మార్గమని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఈతకోటలో ఎగ్ కార్ట్ పథకం ప్రారంభం

### మహిళా సాధికారతకు కొత్త దారులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో ఎగ్ కార్ట్ పథకం ఘనంగా ప్రారంభమైంది. కొత్తపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ ఎంప్లాయ్మెంట్ అండ్ పావర్టీ అలివియేషన్ మిషన్ (ఎంఈపిఎంఏ), జాతీయ గుడ్ల సమన్వయ కమిటీ (ఎన్ఇసిసి) సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి.




ఈ సందర్భంగా ఈతకోట గ్రామానికి చెందిన బంగారు సత్యవతి ని లబ్ధిదారుగా ఎంపిక చేసి, స్వయం సహాయక బృందం (ఎస్ హెచ్ జి) ద్వారా ప్రోత్సహించారు.ఈ పథకం కింద లబ్ధిదారునికి మొత్తం రూ.50,000 విలువైన సహాయం అందజేశారు. ఇందులో గుడ్ల బండి (స్టాల్) కోసం రూ.35,000, వంట పాత్రలు, గిన్నెల కోసం రూ.15,000 మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము, యర్రంశెట్టి బుజ్జి, మాసా బత్తుల ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు బొరుసు సీతారత్నం, ఆత్మ కమిటీ డైరెక్టర్ మట్ట వెంకటరమణ, నాగిరెడ్డి లక్ష్మీనారాయణ, యర్రంశెట్టి సతీష్ బాబు, కుడుపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఈపిఎంఏ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ ఎగ్ కార్ట్ పథకం ద్వారా గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# లక్ష్యం, కృషి, పట్టుదలే విజయానికి మార్గం




**గవర్నర్ అబ్దుల్ నజీర్**

**ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం 16వ, 17వ స్నాతకోత్సవ వేడుకల్లో రాష్ట్ర చాన్సలర్ గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మహేంద్ర పి. లామా, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు, కిమ్స్ అమలాపురం చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణరాజు, ఎంఎల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే లు బత్తుల బలరామ కృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారని అభినందించారు. విశ్వవిద్యాలయం వారికి సమగ్ర విద్యను అందించి, భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. జ్ఞానం మాత్రమే కాకుండా స్వతంత్ర ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి అవసరమని, విద్య మనలో విశాల దృష్టి, సహానుభూతి పెంచాలని సూచించారు. తెలుగు తొలి కవి నన్నయ్య రచించిన మహాభారతాన్ని ప్రస్తావిస్తూ..... 'అలిగిన నలుగక, యెగ్గులు పలికిన మణివిన యట్లు...' కోపాన్ని అదుపులో ఉంచి, అవమానాలను పట్టించుకోకుండా ప్రశాంతంగా ఉండే వాడే నిజమైన ధర్మజ్ఞుడు అన్నారు. "తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి" అనే భారతీయ సంస్కృతి విలువలను జీవితంలో అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. గవర్నర్ తన ప్రసంగంలో యువత విజయం కోసం మూడు ముఖ్య అంశాలను తప్పకుండా వారి జీవన విధానంలో ఆచరణలో చూపాలని..... లక్ష్యం నిర్ధారణ, కఠిన శ్రమ, అచంచల పట్టుదల ముఖ్యం అన్నారు. జాతీయ విద్య పాలసీ 2020 – విద్యలో విప్లవాత్మక మార్పులు ద్వారా ఉన్నత విద్యలో డిజిటల్ మార్పులు, మల్టీడిసిప్లినరీ విద్య, రీసెర్చ్ అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. విద్యా వ్యాప్తి నేపథ్యంలో 2035 నాటికి 50% గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో లక్ష్యంగా పెట్టుకున్నట్లు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్, మల్టిపుల్ ఎంట్రీ–ఎగ్జిట్ విధానం వంటి సంస్కరణలు విద్యార్థులకు ఉపయోగకరమని ఆయన వివరించారు. భారతీయ సంస్కృతిలోని "వసుధైవ కుటుంబకం" భావనను ప్రస్తావిస్తూ ప్రపంచాన్ని ఒక కుటుంబంగా చూడాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన " వికసిత్ భారత్ ఏ2047" లక్ష్యాన్ని సాధించడంలో యువత పాత్ర కీలకమని గవర్నర్ పేర్కొన్నా రు. దేశ అభివృద్ధిలో భాగస్వాములై సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. స్నాతకోత్సవంలో పట్టాలు అందుకున్న విద్యార్థులు సమాజ హితం దృష్టిలో ఉంచుకుని తమ బాధ్యతలను నిర్వర్తిం చాలని గవర్నర్ ఆకాంక్షించారు. "మీ విజ యమే దేశ విజయానికి పునాది కావాలి" అని తెలియ చేస్తూ చివరగా, విశ్వవిద్యాలయం త్వరలోనే దేశంలో ప్రముఖ విద్యాసంస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ మెటీరియల్ అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

స్థానిక ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీర బ్రహ్మం సారథ్యంలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ నందు ఆలమూరు గ్రామస్థులు వనుం బాల సుబ్ర హ్మణ్యం ఆర్థిక సౌజన్యంతో సమాకూర్చిన పాలిటెక్నిక్ మెటీరియల్‌ను ఎంపీడీవో ఎ. రాజు, మండల విద్యాశాఖాధికారి–1 బి. అప్పాజీ, మండల విద్యాశాఖాధికారి–2 ఎన్. రాజు, ఎలక్ట్రికల్ ఏ.ఈ. కె. ప్రసాద రావు ముఖ్య అధితులుగా హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యో గుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంది స్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ మెటీరి యల్ విద్యార్థులందరు సద్వినియోగం చేసు కొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని తెలిపా రు. ఉచిత కోచింగ్ ద్వారా విద్యార్థులకు ఉత్తమ సేవలు అందిస్తున్న బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులను ఎంఈఓ–1 బి.అప్పాజీ అభినందించారు. విద్యార్థులకు సాంకేతిక విద్యా విషయాలను ఎంఈఓ–2 ఎన్.రాజు, ఎలక్ట్రికల్ ఎఈ కె. ప్రసాద రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దుర్గాప్రసాద్, వై.వి. రమణ, గోవిందరాజు, శ్రీనివాసరావు ఫాకల్టీ వెంకటేశ్వరరావు, భద్రరావు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలి

**అంబేద్కర్ యూత్ ఐకాన్ సభ్యులు వినతి**



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యూత్ ఐకాన్స్ టీం మండల అధికారులను కోరింది. మండలంలోని 12 గ్రామాల పంచాయతీలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, రెవెన్యూ కార్యాలయాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏప్రిల్ 14వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ ఐకాన్స్ సభ్యులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. అన్ని కులాల మహిళలకు హక్కులు సాధించిపెట్టిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు. అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ నాలెడ్జ్ దినోత్సవంగా ఐక్య రాజ్య సమితి గుర్తించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన జీవితం ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఐకాన్స్ సభ్యులు గుర్రపు కొత్తియ్య, బడుగు మహిమ రావు, గుమ్మడి రాజేష్, దొరబాబు, రేవంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం మండలంలో ఎగ్ కార్ట్ యూనిట్ ప్రారంభం

**నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ యూనిట్ మంజూరు**



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెం మండలంలో గ్రామీణ మహిళల సాధికారతకు, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు దోహదపడే ఎగ్ కార్ట్ యూనిట్ ప్రారంభించబడింది. ఈ యూనిట్‌ను గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము ప్రారంభించి, లబ్ధిదారురాలైన బంగారు సత్యవతికి అందజేశారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ యూనిట్ మంజూరు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మిరియాల రాము మాట్లాడుతూ, ఎగ్ కార్ట్ పథకం గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబనను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందే అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. రావులపాలెం ద్వాక్రా ఏపీఎం మాట్లాడుతూ, ఈ యూనిట్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కలగడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఎగ్ కార్ట్ వంటకాలు ప్రోటీన్లు, ఫైబర్, ఖనిజ లవణాలు సమృద్ధిగా కలిగి ఉండటంతో ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో ఇలాంటి పథకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ యూనిట్ ద్వారా తయారయ్యే వంటకాలు స్థానిక మార్కెట్లలో తక్కువ ధరకు అందుబాటులోకి రావడం వల్ల గ్రామ ప్రజలకు పోషకాహారం సులభంగా లభించనుంది. అదే సమయంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ యూనిట్ కీలకంగా మారనుంది. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపీఎం కె. విజయ్, సీసీలు, వీఓఏలు, ద్వాక్రా సభ్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామచంద్రపురం పట్టణ వాసి ఆదిత్య వర్ధన్ కు గోల్డ్ మెడల్

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణానికి చెందిన గోదావరి కవి డా .ర్యాలి శ్రీనివాసు తనయుడు ఆదిత్యవర్ధన్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి బంగారు పతకం అందుకున్నారు. ఈ పతాకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా శుక్రవారం నన్నయలో వైస్ ఛాన్సలర్ ఎస్ ప్రసన్నశ్రీ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవం అందుకున్నారు. 2022–2023 వ సంవత్సరానికి బిటెక్ కంప్యూటర్ సైన్స్ నుండి టాపర్ గా నిలిచి బంగారు పతకాన్ని ఆదిత్య వర్ధన్ దక్కించుకున్నారు. ఇదిఇలాడండగా ఆదిత్య వర్ధన్ హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా ఉద్యోగం చేస్తున్నారు. ఆదిత్య వర్ధన్ రామచంద్రపురం పట్టణంలో గల మోడ్రన్ లో ఇంటర్ పూర్తిచేసి టెన్ బై టెన్ మార్కులు సాధించినట్టు పేర్కొన్నారు. ఈసందర్భంగా మోడ్రన్ సంస్థల అధినేత జి వి రావు ఆదిత్య వర్ధన్‌కు అభినందనలు తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు, పట్టణంలో పలువురు ప్రముఖులు, మిత్రులు ఈ సందర్భంగా ఆదిత్య వర్ధన్ కు అభినందనలు తెలియజేశారు.

## అన్నవరం సత్యదేవుని సాక్షిగా.. అక్రమాల 'కేశ' ఖండన!

- కేశఖండనశాలలో యధేచ్ఛగా సిబ్బంది గైర్హాజరు..
- విధులకు డుమ్మా!
- 'గుండు' గీయడం రాని వారూ సిబ్బందే.. అధికారుల అండతో జీతాల దందా?
- భక్తుల ఆవేదన.. తక్షణమే స్పందించాలంటున్న ఈఓ త్రినాధరావును కోరుతున్న భక్తులు



**ప్రజాభూమి ప్రతినిధి – అన్నవరం**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం దేవస్థానం నిత్యం వేలమంది భక్తులతో కళకళలాడుతుంటుంది. కానీ, అక్కడ భక్తులకు సేవలందించాల్సిన కొందరు సిబ్బంది మాత్రం భక్తుల కష్టాన్ని తమకు పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా కేశఖండనశాలలో జరుగుతున్న వ్యవహారాలు చూస్తుంటే అక్కడ భక్తి కంటే 'ముఠా' రాజకీయాలే ఎక్కువ నడుస్తున్నాయని స్పష్టమవుతోంది. కాగితాల్లో ఒక లెక్క.. క్షేత్రస్థాయిలో మరో లెక్క! దేవస్థాన నిబంధనల ప్రకారం, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేశఖండనశాల నిర్వహణకు పక్కా ప్రణాళిక ఉంది. ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం 12:00 వరకు 72 మంది, మధ్యాహ్నం 12:00 నుండి సాయంత్రం 5:00 వరకు 18 మంది సిబ్బంది విధుల్లో ఉండాలి. కానీ, ఏ రోజు కూడా అక్కడ పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్న దాఖలాలు లేవు. పేర్లకే సిబ్బందిగా ఉంటూ, విధులకు మాత్రం పాతరేస్తున్నారు.

నైపుణ్యం సున్నా.. జీతం మాత్రం ఖాయం!

అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కేశఖండనశాలలో పనిచేసే కొందరికి కనీసం 'గుండు గీయడం' కూడా రాదు. వృత్తిపరమైన నైపుణ్యం లేని వీరు విధులకు రాకుండా బయట తమ వ్యక్తిగత పనులు, వ్యాపారాలు చక్కబెట్టుకుంటూ, నెల తిరిగేసరికి దేవస్థానం నుంచి వేలాది రూపాయల జీతాన్ని మాత్రం జేబులో వేసుకుంటున్నారు. పని రాని వారు విధుల్లో ఉండటం వల్ల, ఉన్న కొద్దిమందిపై పని భారం పడటమే కాకుండా.. భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి నరకయాతన పడుతున్నారు.

**అధికారుల మౌనం.. భక్తుల ఆవేదన!**

ఏ ధైర్యంతో వీరు అధికారుల కళ్లు గప్పి బయట తిరుగుతున్నారు? వీరి వెనుక ఉండి నడిపిస్తున్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిది? బయోమెట్రిక్ హాజరును ఎలా మేనేజ్ చేస్తున్నారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిత్యం పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్లు తమకేమీ తెలియనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటో భక్తులకు అర్థం కావడం లేదు. "గోల గోవిందరాజుది.. ముడుపు వెంకన్నది అన్నట్లు, తలనీలాలు స్వామికి ఇస్తుంటే సిబ్బంది మాత్రం అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు" అని భక్తులు వాపోతున్నారు. దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాధరావు వెంటనే స్పందించి, కేశఖండనశాల సిబ్బందిపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. విధులకు డుమ్మా కొట్టే వారిని, పని రాని వారిని వెంటనే తొలగించి, నిజాయితీ గల వారితో భక్తులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని భక్తులు కోరుకుంటున్నారు

## వెంకటేశ్వరరావుకు పిహెచ్‌డి అవార్డు... ప్రముఖులు చేతుల మీదుగా ప్రధానం

**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన తాతపూడి వెంకటేశ్వరరావు పిహెచ్డి అవార్డును సాధించుకున్నారు. ఈమేరకు శుక్రవారం అధికవి నన్నయ యూనివర్సిటీ 16, 17 వ స్నాతకోత్సవం సందర్భంగా విసి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ప్రసన్నకుమారి అధ్యక్షతన కార్యక్రమం జరిగిగింది. ఈసందర్భంగా కాకినాడ జిల్లా కాజులూరు మండలం కుయ్యేరు గ్రామం నుండి తాతపూడి వెంకటేశ్వరరావుకు పిహెచ్.డి. అవార్డు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, నుండి సాధించుకున్నారు. ఈ సంర్భంగా శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ , జాతీయ భద్రతా మండలి సలహాదారులు మహేంద్ర పిలామా, ఏపీ ఎస్ సి హెచ్ ఈ,ఛైర్మెన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి, ప్రధానమంత్రి అనుబంధ కళాశాల కాకినాడలో పి.ఆర్.గవర్నమెంట్ కళాశాల (అటానమస్) నుండి మొట్టమొదటి



పిహెచ్.డి. అవార్డును వెంకటేశ్వరరావు వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం. 141 సంవత్సరాల చరిత్ర కలిగిన పిఆర్ గవర్నమెంట్ కాలేజీకి, జువాలజీ విభాగంకి మొట్టమొదటి డాక్టరేట్ అవార్డు తాతపూడి వెంకటేశ్వరరావు పూర్తి చేశారని ఈసందర్భంగా పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని "కాకినాడ బే"లోని స్టేబుల్ కార్బన్, నైట్రోజన్, ఐసోటోపిక్ సిగ్నేచర్లు,పార్టిక్యులేట్ ఆర్గానిక్ మ్యాటర్, (పిఓఎమ్) జూప్లాంక్టాన్ విశ్లేషణ" అనే అంశంపై పిహెచ్.డి. చేశారని ఈసందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు . "కాకినాడ బే "లోని 11 స్టేషన్లలో మూడు సంవత్సరాల పాటు పరిశోధన చేసి కార్బన్–నైట్రోజన్ ఐసోటోప్ స్టడీస్ ద్వారా ట్రోఫిక్ డైనమిక్స్, ఫుడ్ వెబ్ ఎనర్జీ లెవెల్స్ ఎలా ట్రాన్స్ఫర్ అవుతాయో అనేది విశ్లేషించారని పేర్కొన్నారు. జువాలజీ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పిహెచ్.డి. పూర్తి చేశారని తెలిపారు. వెంకటేశ్వరరావు తండ్రి వాడపల్లి , తల్లి రత్నమ్మ ఆశయం మేరకు కష్టపడి చదివి ఈ అవార్డును సాధించినందుకు తనకు చాలా ఆనందంగా ఉందని వెంకటేశ్వరరావు సందర్భంగా పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు అవార్డు సాధించినందుకు, కుటుంబ సభ్యులు, బంధువులు,మండలంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఈతకోటలో ఎగ్ కార్ట్ పథకం ప్రారంభం

**మహిళా సాధికారతకు కొత్త దారులు**




**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో ఎగ్ కార్ట్ పథకం ఘనంగా ప్రారంభమైంది. కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ ఎంప్లాయ్మెంట్ అండ్ పావర్టీ అలివియేషన్ మిషన్ (ఎంఈపిఎంఏ), జాతీయ గుడ్ల సమన్వయ కమిటీ (ఎన్ఇసిసి) సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఈతకోట గ్రామానికి చెందిన బంగారు సత్యవతి ని లబ్ధిదారుగా ఎంపిక చేసి, స్వయం సహాయక బృందం (ఎస్ హెచ్ జి) ద్వారా ప్రోత్సహించారు. ఈ పథకం కింద లబ్ధిదారునికి మొత్తం రూ.50,000 విలువైన సహాయం అందజేశారు. ఇందులో గుడ్ల బండి (స్టాల్) కోసం రూ.35,000, వంట పాత్రలు, గిన్నెల కోసం రూ.15,000 మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము, యర్రంశెట్టి బుజ్జి, మాసా బత్తుల ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు బొరుసు సీతారత్నం, ఆత్మ కమిటీ డైరెక్టర్ మట్ట వెంకటరమణ, నాగిరెడ్డి లక్ష్మీనారాయణ, యర్రంశెట్టి సతీష్ బాబు, కుడుపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఈపిఎంఏ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ ఎగ్ కార్ట్ పథకం ద్వారా గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామి అంతరాలయంలో హుండీ లెక్కింపు

- జిల్లా సహాయ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలతో లెక్కింపు
- 45, 160 రూపాయలు ఆదాయం



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ దాక్షారామం మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి అంతరాలయంలో జిల్లా సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేకించి ఉందిని లెక్కించారు. ఈ మేరకు శుక్రవారం ఈ విషయాన్ని ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారిణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు ప్రతినిత్యం జరుగు సేవలలో భాగంగా 9వ తేదీ గురువారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు జరిగిన స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ధూపం ఇచ్చే సమయంలో అగ్గి రవ్వలు ఎగిరి హుండీలో పడటంతో అక్కడ ఉన్న అర్చక స్వాములు గమనించి నోట్లు పాడైపోతాయని ఉద్దేశంతో హుండీలో నీరు వేసి హుండీలో ఉన్న నోట్లు అగ్గి రవ్వల కారణంగా పాడవకుండా కాపాడగలరు. దీంతో విషయం జిల్లా సహాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్వామివారి అంతరాలయంలో ఉండే హుండీని ఆయన ఆదేశముల మేరకు 10వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2– 30 నిమిషాలకు హుండీ తెరచి ఆదాయం లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని వెల్ల గ్రూప్ కార్యనిర్వాహణాధికారి వైవివి సత్యనారాయణ , అర్చకులు, భక్తుల సమక్షంలో హుండీ ని లెక్కించగా 45,వేల 160 రూపాయలు వచ్చినృా ఆలయ సహాయ కమిషనర్ ,కార్యనిర్వాహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని తెలియజేసారు.

ఆలమూరు మండలంలో అంబేద్కర్ విగ్రహాల ఎస్సై పర్యవేక్షణ

## జయంతి వేడుకల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్సై



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆలమూరు మండలంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ శాఖ దృష్టి సారించింది. మండలంలోని పెదపళ్ళ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను ఎస్సై జీ. నరేష్ స్వయంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ స్తులతో మాట్లాడుతూ, ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలు శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. విగ్రహాల వద్ద ఎటువంటి అపశ్రుతులు జరగకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, వేడుకల సమయంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు సంబంధిత వివాదాలకు దారి తీసే అవకాశం ఉండటంతో అవి నియంత్రణలో ఉండాలని సూచించారు. డీజే కార్యక్రమాలు, ఊరేగింపులు వంటి వాటికి ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రజలకు ఎస్సై నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రతా చర్యల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## నేడు ఈ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం"ల వరకు 33/11కేవీ కుయ్యేరు సబ్ స్టేషన్ పరిధిలో గల 11కేవీ దుగ్గుదుర్రు ఫీడర్ పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయునన్నట్లు. ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్నో ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో దుగ్గుదుర్రు ,దుగ్గుదుర్రు పాటి, మేకలగరువు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబడవ గ్రామాలతోపాటు ఇండస్ట్రియల్, ఆక్వా ఏరియాలకు లైన్ల మరమత్తుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయిదురని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉదయభాస్కర్ పేర్కొన్నారు.

## రైతులు దాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు జమ

**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

రైతులు తాము పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించి, రైతుకు ధాన్యం అమ్మిన 24 గంటల్లోపు డబ్బు చెల్లించే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు పేర్కొన్నారు. తాడిపూడి గ్రామం లో రైతు భరోసా వద్ద శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను రైతులకు తెలిపారు. కాళీ సంచులు కేటాయింపు, ఎప్పటికప్పుడు ధాన్యం తరలించి రైతు ఖాతాల్లోకి డబ్బు వచ్చేలా చర్యలు తిసుకుంటా మన్నారు. పండించిన చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలను మరియు టర్పాలిన్ లను కూడా అందిస్తున్నామన్నారు. రైతులెవరు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యవసాయ అధికారి రుచిత మాట్లాడుతూ రైతులకు సరిపడా నాణ్యమైన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇష్టం వచ్చిన మిల్లుకి ధాన్యాన్ని తరలించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన, సొసైటీ డైరెక్టర్ నామా రంగయ్య, స్థానిక నాయకులు సిద్ధన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్య నారాయణ, వీరిశెట్టి రాంబాబు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో జనగణన ప్రక్రియను పూర్తి చేయాలి: జిల్లా జె సి సి. విష్ణు చరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

క్షేత్రస్థాయిలోజనగణనప్రక్రియలో ప్రజల నుండి సమాచార సేకరణకు వెళ్లనున్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమ కర్తవ్య విధులను నిబద్ధతతో పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి .చరణ్ సూచించారు. శుక్రవారం ఉదయం ఆర్ట్స్ కళాశాలలోని కంప్యూటర్ కాన్ఫరెన్స్ హాల్లో జనగణన నమోదు ప్రక్రియపై జరుగుతున్న రెండవ రోజు శిక్షణా తరగతులను డిఆర్ఓ మాలోల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం యొక్క ముఖ్య పరిపాలన సంస్థలలో జనాభా లెక్కల సేకరణ అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ విధానాల రూప కల్పనలు, ప్రజల సంక్షేమం , దేశాభివృద్ధికి ప్రణాళికలు బడ్జెట్ కేటాయింపులు మరియు సమర్ధవంతమైన పాలనకు పునాదిగా ఈ జనగణన ప్రక్రియ ఉంటుందన్నారు. జనగణన 20 27నుజిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరి సామాజిక ఆర్థిక సాంస్కృతిక స్థితిగతులు తదితర వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇంటింటా ఖచ్చితమైన గణాంకాల వివరాలు సేకరించినప్పుడే జనగణన ముఖ్యలక్ష్యం సాధ్యమవుతుందన్నారు. ఇంటింటా సర్వే కు వెళ్ళినప్పుడు ఎన్నుమరేటర్లు, సూపర్వైజర్లు ప్రజలతో మర్యాదపూర్వకంగా పలకరించి వారిలో ఉన్న అనుమానాలను సందేహాలను నివృత్తి చేయాలన్నారు. మరి ముఖ్యంగా ఓర్పు, నేర్పుతో ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారిని ఒప్పించి జనగణన కు సంబంధించి భారత ప్రభుత్వం నిర్దేశించిన 33 అంశాలపై పూర్తిస్థాయిలో సమాచార సేకరణ నమోదు పూర్తి చేయాలన్నారు. ఏరోజుకారోజు నమోదు ప్రక్రియ ముగిసే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండల తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు ఆయా స్థాయిలో సమాచార సేకరణకు పర్యవేక్షణ చర్యలు తీసుకుని ప్రతి డేటాను పారదర్శకతతో పూర్తి చేయాలన్నారు. జనాభా గణన కార్యకలాపాలకు కచ్చితత్వం గోప్యత జవాబుదారితనం మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ప్రజలు కూడా జనగణన సమాచార సేకరణకుసహకరించాలన్నారు. ఈనెల 16 నుండి ప్రజలు నేరుగా తమ వ్యక్తిగత కుటుంబ వివరాలను నమోదు చేసుకుని అవకాశం ఉంటుందన్నారు. మొదటి విడతలో ఇల్లు కుటుంబాల జాబితా ఇండ్ల గణన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డిఆర్ఓ మాలోల మాట్లాడుతూ ప్రస్తుతం ఈ శిక్షణ తరగతులలో ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా నివృత్తి చేసుకొని అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక జేఎన్టీయూలో కూడా శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, రేపటి రోజున ముగియనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో డిఆర్ఓ మాలోల ఇంచార్జ్ తాసిల్దార్ రాజా, సెన్సస్ విభాగం డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన రావు, ఆర్ ఐ యువ తేజ, జె. ఎ. షఫీ, ఫీల్డ్ ట్రైనర్లు డా.రామచంద్ర, అహ్మద్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ నగర్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పర్యటన



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

గార్లదిన్నె మండల కేంద్రం పరిధిలోగల దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ, పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్)ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంత వ్యవసాయ యంత్రాల శిక్షణ, పరీక్షా సంస్థ యొక్క మౌలిక సదుపాయాలు, శిక్షణా తరగతి గదులు, శిక్షణా ప్రయోగశాలలు, వివిధ కట్-మోడల్స్, డ్రోన్ ప్రయోగశాల, టెస్టింగ్ ల్యాబ్‌లు, ఇంజన్ టెస్ట్ ల్యాబ్‌లు, ప్లాంట్ ప్రొటెక్షన్ టెస్ట్ ల్యాబ్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ట్రాక్టర్ ఆపరేటెడ్ ఏరో బ్లాస్ట్ స్ప్రేయర్, బూమ్ టైప్ స్ప్రేయర్ వంటి వివిధ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సిబ్బంది, సభ్యులు ప్రదర్శించారు. ఇందులోభాగంగా అకడమిక్ ట్రైనింగ్ కోర్సు శిక్షణార్థులతో (మహారాష్ట్ర) జిల్లా కలెక్టర్ సంభాషించారు. అలాగే సమీప గ్రామాల రైతులతో కూడా మాట్లాడి, శిక్షణ పొందుతున్న వారికి, రైతులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థలో నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి, క్షేత్రేతర శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాల ద్వారా రైతులు ఇతర భాగస్వాములలో వ్యవసాయ యాంత్రీకరణను ఎలా ప్రోత్సహించవచ్చో, అలాగే సంస్థ యొక్క కార్యకలాపాలు విజయాల గురించి ఎస్ఆర్ఎఫ్ఎమ్టిటిఐ డైరెక్టర్ డాక్టర్ పి.పి.రావు వివరించారు. ఆర్పిటిఓ ల్యాబ్, మొక్కల రక్షణ బ్యాటరీ/ఎలక్ట్రిక్ ఆపరేటెడ్ టెస్ట్ ల్యాబ్ వంటి పూర్తయిన వివిధ నిర్మాణ పనుల గురించి, అలాగే హై-టెక్ తరగతి గదులు, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్ ఆడిటోరియం వంటి నిర్మాణంలో ఉన్న పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎఫ్ఎమ్టిటిఐ డైరెక్టర్ డాక్టర్ పి.పి.రావు నాయకత్వంలో చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయి వ్యవసాయ యాంత్రీకరణలో ఈ సంస్థ అందించే శిక్షణ, ప్రదర్శన పరీక్షా సేవల నాణ్యతకు, అలాగే దాని నిపుణుల నైపుణ్యానికి గాను ఎస్.ఆర్.ఎఫ్.ఎం.టి.ఐ., గార్లదిన్నె ఇన్స్టిట్యూట్ ఒక విశిష్టమైన సంస్థ అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ యాంత్రీకరణలో ఈ సంస్థ నిర్వహిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవడం ద్వారా అనంతపురం జిల్లాలోని రైతులకు, నిరుద్యోగ యువతకు ఈ సంస్థ ఎలా ప్రయోజనం చేకూరుస్తోందో కూడా వివరించారు. గార్లదిన్నెలోని ఎస్ఆర్ఎఫ్ఎమ్టిటిఐని బలోపేతం చేయడానికి డైరెక్టర్ మరియు బృందం చేస్తున్న నిరంతర కృషికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి వంటి పలు రంగాల్లో ఆర్డీటీ సంస్థ దశాబ్దాలుగా అందిస్తున్న సేవలు విశిష్టమైనవని: ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఆర్డీటీ సేవలను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం విశాలా ఫెర్రర్, మాంచో ఫెర్రర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి వంటి పలు రంగాల్లో ఆర్డీటీ సంస్థ దశాబ్దాలుగా అందిస్తున్న సేవలు ఎంతో విశిష్టమైనవని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జిల్లాలోని వేలాది కుటుంబాలకు మేలు చేస్తుందని ఎంపీ అంబిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్, విశాలా ఫెర్రర్ మాట్లాడుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు ఆయన చేసిన కృషి ఎంతో ముఖ్యమైందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు నర్సింహులు, రవి శంకర్, రైల్వే స్టేషన్ కమిటీ సభ్యుడు జి నరేష్, లవ్ కుమార్, బందుక రాజా, ఆది, జగన్, హరీష్, నాయకులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలంలో పెట్రేగిపోతున్న దొంగలు. పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో దొంగలు రోజురోజుకు పెట్రేగిపోతున్నారు. తక్కళ్లపల్లి గ్రామంలో ఆదినారాయణరెడ్డి(డిష్ బాబు)పొలంలో వున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ హెడ్ పీజులు తొలగించి ట్రాన్స్ ఫార్మర్ లో వున్న ఆయిల్,కాపర్ వైర్ ఎత్తుకెళ్లినట్లు రైతు ఆదినారాయణ రెడ్డి తెలిపారు. మండలంలో ఏదో ఒకచోట చోరీ చేస్తూ పోలీసులకు దొంగలు సవాల్ విసురుతున్నారు. నిన్న పుట్లూరు గ్రామానికి చెందిన నలుగు రైతులకు సంబంధించి కేబుల్ వైరు దొంగలించడం జరిగినది. మొన్న చింతకుంట గ్రామంలో కేబుల్ వైర్ దొంగలించడం జరిగినది. ఇలా ప్రతిరోజు ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసులు నిగా ఉంచి ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని రైతులు వాపోతున్నారు. ఇలాంటి వరుస చోరీలతో రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు

# సీనియర్ సివిల్ న్యాయమూర్తికి పదోన్నతి

## -శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సీనియర్ సివిల్ న్యాయమూర్తి డి. వెంకటేశ్వర్లు నాయక్ కు పదోన్నతి లభించింది. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదనపు జిల్లా న్యాయమూర్తులుగా నియమించేందుకు 12 మంది సీనియర్ సివిల్ జడ్జిలకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేయగా అందులో స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ అవకాశం దక్కింది. ఆయన గత ఏడాది ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఆయన అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతిపై బదిలీ కానున్నారు. కాగా వెంకటేశ్వర్లు నాయక్ కు అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతి లభించిందన్న విషయం తెలియడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, ఇందాద్, నాగప్ప, జయరాం, వెంకటేష్, అభిషేక్, వర్షారెడ్డి, పార్వతి, రసూల్ బీ తదితరులు ఉన్నారు.

# నూతన న్యాయస్థానం ఏర్పాటుకు భవన సముదాయం పరిశీలన --సూచనలు చేసిన అదనపు జిల్లా జడ్జి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం న్యాయస్థాన సము దాయానికి ఇటీవల రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం మంజూరైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సంబంధిత కోర్టు నిర్వహ ణ కోసం అవసరమైన భవన సముదాయాన్ని అదనపు జిల్లా జడ్జి కంపల్లి శైలజ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ భవన సముదాయంలో నిర్వహిస్తున్న న్యాయస్థానాల సముదాయంలోని మూడవ అంతస్తులో నూతన న్యాయస్థానాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ తదితర కార్యవర్గానికి సూచించారు. పోడియం, బెంచ్ ఏర్పాటు, సంబంధిత న్యాయస్థానం కార్యాలయ నిర్వహణ, ఫర్నీచర్ తదితర అంశాలపై పూర్తి చర్చించి సూచనలు చేశారు. అదే విధంగా సంబంధిత కోర్టు న్యాయమూర్తి చాంబర్ కోసం రెండవ అంతస్తులు గదిని సిద్ధం చేయాలని తెలిపారు. దీనికి తోడు ఇప్పటివరకు మూడవ అంతస్తులో నిర్వహిస్తున్న రెండవ తరగతి న్యాయస్థానం సముదాయాన్ని రెండవ అంతస్తులోకి మార్పు చేసుకోవాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. త్వరలోనే నూతనంగా మంజూరైన రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం ప్రారంభం కానున్నట్లు ఏడిజె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదరపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట, రెండవ తరగతి న్యాయస్థానం న్యాయమూర్తి రమాదేవి, బార్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి సంతోషి కుమారి లతోపాటు న్యాయవాదులు నాగరాజు రెడ్డి, సిద్దు, శ్రీనివాసరెడ్డి, మురళి, నాగేశ్వరరావు, జయరాం, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

## -మానవత్వం చాటుకున్న అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 65 సంవత్సరాల వయస్సు గల ఓ అనాథ వ్యక్తి మృతి చెందగా ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడం హృదయ విదారకంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రెండో పట్టణ సీఐ కరీం వెంటనే అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఎండిఎస్ అమన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అమన్ తన ట్రస్టు సభ్యుల సహకారంతో సంఘటనా స్థలానికి చేరుకుని ఆ అనాథ మృతదేహాన్ని తమ కుటుంబ సభ్యుడిదిగా భావించి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ బాలాజీ నాయక్, కానిస్టేబుల్ నాగరాజు, సహకారంతో అంత్యక్రియలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ, సమాజంలో మానవత్వం, దయ ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. అనాథలకు అండగా నిలబడటం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. ఇలా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మరణిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు అరఫాత్, సాదిక్, రెహ్మాన్, అంబులెన్స్ రమణ, హుజైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పాదయాత్రకు ఆర్.ఎస్.పి.సంఘీభావం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ పాదయాత్ర చేపట్టింది. ఈ పాదయాత్రకు ఆర్.ఎస్.పి సంఘీభావం ప్రకటించింది. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ లో జరిగిన పాదయాత్రలో ఆర్ఎస్పీ నాయకులు ఏ. శ్రీనివాసులు నేతృత్వంలో సమత గ్రామ్ ప్రారంభమై కృష్ణం రెడ్డిపల్లి క్రాస్ వరకు పాదయాత్రలో సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అనేక దశలుగా పోరాటాలు ఫలితంగా సాధించు కోవడం జరిగిందన్నారు. అయితే ఈ చట్టాన్ని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి చట్టాన్ని మార్చాలని ప్రయత్నంలో భాగంగా నవంబర్ లో జరిగిన పార్లమెంటు సమావేశంలో బిల్లు మార్చి జిరామ్ జి స్కీమ్ మార్చడం జరిగిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కొనసాగించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య గారు నేతృత్వంలో సాగుతున్న పాదయాత్రలో సంఘీభావంగా పాల్గొన్నట్లు రెవలేషనరీ సోషలిస్ట్ జిల్లా నాయకత్వం జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు తెలిపారు. ఈ పాదయాత్రలో తనతో పాటు నాయకులు మంజుల నరేంద్ర, నరసింహులు, సుబ్బయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నట్లు వివరించారు.

# ముస్లింల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దాం

## -మాతృభూమి కోసం తాగాలకు సిద్ధం కావాలి

## -ముస్లిం సంఘాల నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మాతృభూమి కోసం ముస్లింలు త్యాగాలకు సిద్ధం కావాలని ముస్లిం సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని టిప్పు సుల్తాన్ కార్యాలయంలో ముస్లింల చైతన్య కార్యక్రమం అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు ముస్లిం చైతన్య ఉద్యమ నేత, సామాజిక సేవకులు సయ్యద్ సమీ హుసైనీ పాల్గొని ప్రసంగించారు. మాతృభూమి కోసం 40 కోట్ల ముస్లింలు త్యాగాలకు గతంలో, ఇప్పటికీ, ఎప్పటికీ సిద్ధమని, ముస్లిం యువత రాజకీయ ప్రలోభాలకు గురి కాకుండా ముస్లిం సమాజం అభివృద్ధి, అభ్యున్నతికి పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ముస్లింలు రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ హక్కుల కోసం రాజ్యాంగ బద్ధంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు ముస్లింలు అన్ని పార్టీల్లో రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. పార్టీలలో ఉండి ఒకరినొకరు దుమ్మెత్తు కొని తిట్టుకొనే అలవాటును మార్చుకోవాలన్నారు. భారతదేశం అభివృద్ధి, దేశ సుస్థిరత, జాతీయ సమైక్యత, దేశ శ్రేయస్సు, దేశభక్తి, దేశం కోసం త్యాగం చేయాలని ముస్లింలతో శపథం చేయించారు. ఇందులో భాగంగా సయ్యద్ సమీ హుస్సేనీ ని ఉమర్ ఫారూఖ్ ఖాన్ మరియు వారి మిత్ర బృందం దుశ్శాలువతో భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా షాబుద్దీన్ ముస్లిం ఆలోచనా చైతన్య నాయకులు ఉబేదుల్లా హుసేన్, అహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు దౌలా సాహెబ్, ముస్లిం ప్రజాసంఘాలు హ్యూమనిజం అధ్యక్షులు అజ్మతుల్లా ఖాన్, టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం షేక్ షబ్బీర్, నాజిమ్, ఉసామా ఖాన్, మాస్టర్ అల్తాఫ్ అల్ మదత్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు అల్తాఫ్, అల్ ఖురైషీ సేవా సంఘం, సెల్ ఫోన్ అసోషియేషన్ నూరుల్లా, టిప్పు టీమ్ నూరు., కలీమ్.టిప్పు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలకు నిధులు మంజూరు: ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతులమీదుగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను ఎంపీ ల్యాడ్స్ నిధులు నుండి మంజూరు చేయగా, అప్లై చేసుకున్న నలుగురు దివ్యాంగులకు శుక్రవారం ఎంపీ కార్యాలయంలో వాహనాల తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో



ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయంప్రతిపత్తితో జీవించేందుకు, వారి రోజువారీ అవసరాలు సులభంగా నిర్వహించుకునేందుకు ఈ మూడు చక్రాల వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా తాము నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మూడు చక్రాల వాహనాలను అందుకున్న వారిలో షేక్ నబీ సాబ్, హరినాథ్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనాథ్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా షేక్ నబీ సాబ్ మాట్లాడుతూ తమ ఆర్థిక పరిస్థితిని గమనించి దరఖాస్తు చేసుకున్న వెంటనే త్రీ వీలర్ వాహనాన్ని మంజూరు చేసినందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి అర్చన, సూపరింటెండెంట్ అనిల్, సిఆర్ నాగమోణి, ఎంపీ కార్యాలయ సిబ్బంది, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు, ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వాసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు--మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి. ఓవైపు రోగులకు మెరుగైన సేవలు అందజేయాలని సూచిస్తూ మరోవైపు అందుకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను ఎమ్మెల్యే సమకూర్చుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ ల నేతృత్వంలో ప్రభుత్వాసుపత్రిలోని రక్త నిధి కేంద్రానికి అత్యాధునిక పరికరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పరికరాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ వైద్య పరికరం వల్ల రక్తాన్ని నిల్వ చేయడంతో పాటు ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలను సైతం ఐదు సంవత్సరల పాటు నిల్వ ఉంచుకొని అవకాశ ఉంటుందన్నారు. నీకు తోడు ప్లేట్ లెట్స్ లను సైతం నిలువ చేసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి లభించిందన్నారు. రోగులను ఇతర ప్రాంతాలకు పంపించకుండా స్థానికంగానే వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, నాయకులు రఘు, డైమండ్ బాబా, యుగంధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూల్ నాల్గవ వార్షికోత్సవం వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



పోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం అని ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ నాల్గవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర




కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ స్పానిష్ టీచర్, స్కూలు సిబ్బందిని అభినందించడమే కాకుండా ఎస్పీ నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 11 ఏప్రిల్ 2026


# క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**- నైపుణ్యం ప్రతి విద్యార్థిలో ఉండాలి - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా - పరిపాలనాధికారి డా.రవికుమార్**

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డా. రవికుమార్ లు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో గేట్ పరీక్షలో ప్రతిభ చాటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యాభ్యాసం చేస్తున్న 155 మంది విద్యార్థులు గేట్ పరీక్షల్లో రాణించడం సంతోషకరమన్నారు. టాప్ 1000 ర్యాంకుల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి చెందిన 36 మంది విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. ఆర్జీయూకేటీలో ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో మరింత మంది విద్యార్థులు గేట్‌లో మంచి ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులే అధిక సంఖ్యలో ట్రిపుల్ ఐటీలో విద్యాభ్యాసం చేస్తున్నారని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ కూడా అందుబాటులో ఉందని, క్వాంటం టెక్నాలజీపై దృష్టి పెట్టాలని సూచించారు. నైపుణ్యం ప్రతి విద్యార్థిలో ఉండాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశాలు పొందాలని, క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర క్యాంపస్‌లతో పోలిస్తే ఇడుపులపాయి క్యాంపస్‌లో అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపస్‌ను రిసోర్స్ సెంటర్‌గా తీర్చిదిద్దాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గేట్‌లో రాణించిన విద్యార్థులు తమ జూనియర్లకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు కూడా గేట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించడం సంతోషకరమన్నారు. క్యాట్ పరీక్షల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. గేట్ పరీక్షకు అవసరమైన మెటీరియల్ ట్రిపుల్ ఐటీలో అందుబాటులో ఉందని, ఏస్ అకాడమీ, సంకల్ప స్కీమ్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి డా. రమేష్, సిఎస్ఈ హెచ్ఓడి డా. రత్నకుమారి, ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షల విభాగం కో ఆర్డినేటర్ డా.కోనప్ప, సివిల్ హెచ్ఓడి ధనుంజయ, క్వాంటం టెక్నాలజీ కో ఆర్డినేటర్ భాస్కరయ్య, పీఆర్ఓ డా. తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య, కంటి వైద్య శిబిరం



**- చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర బాబు**



ప్రజాభూమి, వేంపల్లె

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మెగా ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర బాబు లు తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో ఈ శిబిరం ఏప్రిల్ 12, 2026 (ఆదివారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. రైయిన్ షైన్ హాస్పిటల్ వారి ప్రముఖ వైద్యులు డా. యస్. శివకృష్ణ, డా. అపర్ణ లు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. వీటిలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు విష జ్వరాలకు, గుండె సంబంధిత సమస్యలు, నెమ్ము , క్షయ వ్యాధి, (టిబి) మూర్ఛ వ్యాధి, జీర్ణకోశ వ్యాధులు, నరాల బలహీనత, కామెర్లు, మూత్రపిండం వ్యాధులు, పాముకాటు, పాయిజన్ కేసులకు చికిత్స అందించబడుతుంది. అలాగే గర్భిణీ స్త్రీలకు, గర్భాశయ సంబంధిత వ్యాధులకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించబడును. యుక్త వయసు ఆడపిల్లలకు హెచ్పివి వ్యాక్సిన్ పై, పిసిఓడి సమస్యలు మొదలగు అన్ని రకముల స్త్రీ వ్యాధులపై అవగాహనా కల్పించబడును. ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి వారిచే మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. దగ్గర చూపు, దూరపు చూపు సమస్యలు, కంటి ఫోరం, కంటి శుక్లము వంటి సమస్యలు ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయబడును. ఆపరేషన్ కి ఎంపిక అయిన వారిని అదే రోజు మధ్యాహ్నం ఉచితంగా తిరుపతి అరవింద్ హాస్పిటల్ కి తీసుకెళ్లి, మరుసటి రోజు ఆపరేషన్ తరువాత వేంపల్లెలో వారే వదిలివేయబడతారు. శిబిరానికి హాజరయ్యే వారు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని, ఉదయం త్వరగా వచ్చి నమోదు చేసుకోవాలని, వేంపల్లె పరిసర గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా. యోగీశ్వర బాబు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9502485242, 9849804120 కు సంప్రదించాలని వారు తెలిపారు.

## మస్జిద్-ఎ-అల్ హబీబ్‌లో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్..



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :-శుక్రవారం పవిత్రతకు, ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి పండుగ రోజు ఏ విధంగా ప్రార్థనలకు హాజరవుతారో అదేవిధంగా చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. స్దానిక ముస్లింల ఆహ్వానం మేరకు మదనపల్లె మండలం బసినికొండ వై-జంక్షన్ శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ సమీపంలోని మస్జిద్-ఎ-అల్ హబీబ్‌లో ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. స్దానిక ముస్లింల ఆహ్వానం మేరకు ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో ప్రార్థనలు చేయడానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం స్దానిక వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ముతవల్లె లతీఫ్ మన్సూర్ రిజ్వీ, సయ్యద్ వసీం, సయ్యద్ బాషా, ఫరీద్, యూనస్, ఎన్. నవాజ్, ఫక్రుద్దీన్, జబివుల్లా, అన్సార్, బషీర్, నాసిర్, సత్తార్, యాసిన్, తాజ్ నట్స్, ఇలియాస్, రియాజ్, జైనుద్దీన్, అరా మస్తుద్దీన్, అరాఫా తదితరులు పాల్గొన్నారు.

## భాకరాపేట హైవేపై నిలిచిపోయిన లారీ..

**భారీగా ట్రాఫిక్ జామ్**



ప్రజాభూమి, సిద్ధవటం : కడప-చెన్నై జాతీయ రహదారిపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిద్ధవటం మండలంలోని భాకరాపేట హైవే రోడ్డుపై శుక్రవారం మధ్యాహ్నం సాంకేతిక కారణాల వల్ల ఒక లారీ అకస్మాత్తుగా ఆగిపోయింది. రహదారి మధ్యలోనే లారీ నిలిచిపోవడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎండ తీవ్రతకు తోడు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ప్రజల సమస్యలు వింటున్న బీటెక్ రవి**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చి, వారికి అండగా ఉండటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. శుక్రవారం సింహాద్రిపురంలోని ఆయన స్వగృహంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యలను ఆయన, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తానూ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా వచ్చి కలవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించాలి

**పురపాలక శాఖ మంత్రి నారాయణ కు మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వినతి**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డు నా సొంత గ్రామం అయినాబ్రాహ్మణ పల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి శుక్రవా రం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో డ్రైనేజీ పనులు 70 శాతం పూర్తయ్యాయని 30 శాతం పెండింగ్ లో ఉన్నాయని ఆయనకు వివరించారు. గ్రామంలో యుజుడి పనుల కోసం రోడ్లు గత ప్రభుత్వంలో పగలగొట్టి అలాగే వదిలేయడంతో ప్రజలు నడవాలంటేనే ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. 32, 33 వ వార్డు సంబంధించిన రోడ్డు ఒక కిలోమీటర్ వేసి మిగతాది అలాగే వదిలేయడం జరిగిందన్నారు దాన్ని కూడా నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరడం జరిగిందన్నారు. 32 వ వార్డులో పార్కులో పిల్లలు ఆడుకునే పరికరాలు బిగించడం జరిగిందన్నారు. దానికి బెడ్ వేయకుండా అలానే వదిలేయడం జరిగిందని ఇంత పని చేసి ఏం లాభం లేదన్నారు. గ్రామంలో 85% నీటి పైపులేని పనులు పూర్తయ్యా యని 15% పెండింగ్లో ఉన్నాయని వాటి వల్ల నీటి కష్టాలు ఎక్కువయ్యాయని వెంటనే వీటి సమస్య లు అన్నిటిని పరిష్కరించేందుకు నిధులు ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. గ్రామంలో ని ప్రజలు 20 సంవత్సరాల నుండి ఇంటి పన్ను కడుతున్న కూడా వారి పేరు మీద ఇంటి పన్ను రాలేదని వెంటనే వారి పేరు మీద ఇంటి పన్ను వచ్చే విధంగా చూడాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరింప చేస్తామని ఆయన తెలుపడం జరిగిందన్నారు.

## ప్రాంగణ ఎంపికలో 33 మంది సిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపిక

ప్రజాభూమి :పీలేరు:

ఉద్యోగాల కల్పన కోసం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆ కళాశాల కరస్పాండెంట్ సి. విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఫస్ట్ సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ నియామక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు రెండు దశల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ అరుల్ మొదటి దశలో గ్రూప్ డిస్కషనన్, రెండవ దశలో ఆప్టిట్యూడ్ పరీక్షను నిర్వహించి మొత్తం 33 మంది విద్యార్థులను షార్ట్‌లిస్ట్ చేశారు. ఉద్యోగాల కోసం ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ. 2.44 లక్షల నుండి రూ. 3.10 లక్షల వరకు వేతనం అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లావణ్య, అధ్యాపకులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.




## విరిగిపడిన చెట్టుకొమ్మ... తప్పిన ప్రమాదం

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై చెట్టుకొమ్మ విరిగి పడింది. చెట్టు కొమ్మ విరిగి పడిన సమయం లో దారిన పోయే బాటసారులు, ఎటువంటి వాహనాలు రాకపోవ డంతో పెను ప్రమాదం సంభవించింది అని స్థానికులు చెబుతున్నారు. నిత్యం రద్దీ ఉన్న రహదారిలో రోడ్డుకు అడ్డంగా చెట్టుకొమ్మ విరిగి పడడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మను తొలగించి, ట్రాఫిక్కు అంతరాయం కలవకుండా చూడాలని ప్రజలు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు.

## జిల్లా నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. రవికుమార్..

**జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అధికారి.**



మదనపల్లె,ప్రజాభూమి ప్రతినిధి : - అన్నమయ్య జిల్లా లో నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా ఎం. రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మదనపల్లి లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ని మర్యాదపూర్వకంగా పూలమొక్కను అందజేసి కలిశారు. ఎం. రవికుమార్ పోలీసు శాఖలో తన ప్రస్థానాన్ని 2009లో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించారు. తన సుదీర్ఘ సర్వీసులో అనంతపురం, చిత్తూరు జిల్లాలతో పాటు రైల్వే శాఖలోనూ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన ఆయన, అత్యంత కీలకమైన గ్రేహౌండ్స్ విభాగంలోనూ పనిచేశారు. తాజాగా బదిలీపై అన్నమయ్య జిల్లాకు విచ్చేసి నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు అభినందనలు తెలుపుతూ పలు కీలక సూచనలు చేశారు. "జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో రిజర్వ్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ గారు తన అనుభవంతో జిల్లాలోని పోలీసు సిబ్బందిని సమన్వయపరుస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేయాలి." అని ఆదేశించారు.

## చేనేత అనుబంధ కార్మికులకూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలి

**రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం కార్యదర్శుల విజ్ఞప్తి**



ప్రజాభూమి, సిద్ధవటం: చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న అనుబంధ విభాగాల కార్మికులను కూడా ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకంలో చేర్చాలని రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీరాందాసు వెంకట్, అవ్వారు రవిశంకర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిద్ధవటం మండలం, మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధి లోని బంగారుపేటలో శుక్రవారం జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. అయితే, కేవలం మగ్గం నేసేవారికే కాకుండా, దానికి అనుబంధంగా పనులు చేసే కార్మికులకు కూడా ఈ లబ్ధి చేకూర్చాలని సంఘం కార్యదర్శులు కోరారు. అచ్చులు అతకడం, వార్పులు చుట్టడం, పడుగులు చేయడం, బాబిన్లు చుట్టడం, రంగులు అద్దడం వంటి పనులకూ విద్యుత్ అవసరమని, వారు కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఏప్రిల్ 1, 2026 నుండి ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93,000 చేనేత కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ యూనిట్లు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి. ఈ పథకం వల్ల చేనేత కుటుంబాలకు ఏడాదికి సుమారు ?8,640, పవర్‌లూమ్ నిర్వాహకులకు ?21,600 వరకు విద్యుత్ ఖర్చు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అనుబంధ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి కూడా ఉచిత విద్యుత్ వర్తింపజేయాలని జౌళిశాఖ అధికారులను వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గూండ్ల రామాంజనేయులు, రామకృష్ణ, నాగరాజు, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా దారులు ధ్వంసం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని డేగనవారిపల్లె సమీపంలో పెన్నా నదీ పరివాహక ప్రాంతం నుండి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపారు. 'ఉచితం' ముసుగులో ట్రాక్టర్ల ద్వారా కడపకు ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు స్పందించారు. శుక్రవారం జేసీబీ యంత్రంతో ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న రహదారులను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రజిని మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య**



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని నేకనాపురం గ్రామంలో శుక్రవారం 104 వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాధవరం పీహెచ్‌సీ వైద్యాధి కారిణి డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాగునీరు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. నీరసం, అధిక చెమట వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టరును సంప్రదించాలని, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-సిద్ధవటం ఎస్సై హారిక**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హారిక హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన సిద్ధవటం సమీపంలోని కమ్మపాలెం వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,920 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆమె శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కోడి పందేలు, అక్రమ మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాల పై ప్రత్యేక నిఘా ఉంచామని, చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే ఎవరినీ విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూములకు రేణిగుంట సబ్ రిజిస్టార్ ఆఫీసులో మోక్షం



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
తిరుపతి సమీపంలోని శెట్టిపల్లి భూ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శెట్టిపల్లి భూ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ తన బృందంతో కలిసి మీడియా ముందుకు వచ్చారు, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు తిరుపతి ఎమ్మెల్యే ఆరాణి శ్రీనివాసులుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీఓ రామమోహన్ ల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సులభతరమైందని రాధాకృష్ణ పేర్కొన్నారు.దాదాపు 12 సంవత్సరాల తర్వాత మాకు న్యాయం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారమై రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఇది వేలాది మంది గ్రామస్తుల విజయం."అన్నారు.

# హరే కృష్ణ నేత్రాలయ సహకారంతో.... ఉచిత కంటి వైద్య శిబిరం......



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
రాస్ పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం...... హరే కృష్ణ నేత్రాలయ వారి సహకారంతో, ఏర్పేడు మండలం,రాజుల కండ్రిగ గ్రామంలో 10.04.2026 వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా గ్రామ ప్రెసిడెంట్ చంగలరాజు . గ్రామ పెద్దలు మాధవ రాజు. రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాల సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు ఎన్నో ఉపాధి కార్యక్రమాలతో పాటు, మెడికల్ క్యాంపులు,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 120 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 45 మంది ఆపరేషన్ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ నేత్రాలయ జనరల్ మేనేజర్ షౌకత్ అలీ, మేనేజర్ వెంకటేష్, టెక్నీషియన్ హిమబిందు, మరియు లీడర్స్ నాగమణి మల్లీశ్వరి, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, సిబ్బంది సురేష్, గౌతమి, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం ఆమరణ దీక్ష చారిత్రాత్మకం..

## మంగళగిరి దీక్షను విజయవంతం చేయండి...



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
బీసీల ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11న మంగళగిరిలోని పూలే భవన్‌లో చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ నాయకులు మరియు వై హెచ్ పి సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ.. "బీసీల ఉనికిని కాపాడేందుకు బోడె రామచంద్ర యాదవ్ చేస్తున్న ఈ పోరాటం అభినందనీయం. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో, ఉద్యోగాల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ న్యాయబద్ధమైనది. బీసీ రక్షణ చట్టం అమలు చేయడం ద్వారానే వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చు" అని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమగ్ర కుల గణన జరగాలని, బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి వెనుకబడిన కులాల ఆర్థిక పురోగతికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు వంటి డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఈ యుద్ధంలో తామంతా సైనికుల్లా అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగళగిరిలో జరిగే ఈ దీక్షకు బీసీ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు మరియు బీసీ సోదరులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి బోడె రామచంద్ర యాదవ్ కి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ పునరుద్ఘాటించారు.

# నాయుడుపేటలో ట్రాన్స్ఫార్మర్ల దొంగలు అరెస్ట్

**వారి వద్ద నుండి నాలుగు లక్షల విలువచేసే 350 కేజీల కాపర్ రికవరీ**

**ఒక మోటార్ సైకిల్ ,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**

**8 కేసులు చేదించిన నాయుడుపేట పోలీసులు**



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్
తిరుపతి జిల్లా నాయుడుపేట పోలీసులు నాలుగు లక్షల విలువచేసే ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను,8 మంది దొంగలను బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక మోటారు సైకిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ గొర్రెపల్లి గుంట గ్రామానికి చెందిన పతంగి హేమంత్, మచ్చ చిన్న ఆల్లయ్య, జోషుల వారి కండ్రిగ సంబంధించిన బల్లవోలు వెంకటరమణయ్య, భీమవరం గ్రామానికి చెందిన తుపాకుల శీను, ఈగ మస్తాన్ సిద్ధపరెడ్డి మురుగేష్ మరో ఇద్దరితో సహా 8 మంది ఈరోజు మల్లం కూడలి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వ్యసనాలకు బానిసైనా వీళ్లు గుట్టుచప్పుడు కాకుండా రైతుల ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను అపహరించి.. 700 చొప్పున అమ్ముతూ వారు వ్యసనాలను తీర్చుకునే వారని, ఒక రైతు కొత్త ట్రాన్స్ఫార్మర్ను బిగించేందుకు రెండు లక్షలు నుండి 2,50,000 వరకు ఖర్చు అవుతుందని, అలాగే ఒక్కో ట్రాన్స్ఫారం కింద పది ఎకరాల సాగు ఆధారపడి ఉందని ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొన్నా పోలీసులు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో కేసు నమోదు చేశారు. అక్కడనుండి నిఘా ఉంచిన పోలీసులు వీళ్లను మల్లాం కూడలి వద్ద అరెస్టు చేశారని తెలిపారు. విచారనలో ఈ దొంగలు ఎనిమిది ట్రాన్స్ఫార్మర్ లను దొంగలించినట్లు వారు తెలిపారని,వారి వద్ద నుండి నాలుగు లక్షల 20 వేల రూపాయల విలువచేసే రాగి వైర్లను, ఒక మోటార్ సైకిల్ ను మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ తుడా ఛైర్మన్ - వైస్ ఛైర్మన్






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది.శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.లి చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో తుడా వైస్ ఛైర్మన్ ఆర్ గోవింద రావు,తిరుపతి అర్బన్ సబ్ రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి గ్రామస్తులు మరియు రైతులు మాట్లాడుతూ, తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి, జాయింట్ కలెక్టర్ మరియు తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవింద రావు కి గ్రామస్తులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:గత 40-50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్యకు నేటితో పరిష్కారం లభించింది. తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తానన్న మాటను నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందిలి తిరుపతి టౌన్, రూరల్ మరియు రేణిగుంట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా హక్కు పత్రాలు అందజేస్తున్నామని తెలియజేశారులి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువనేత నారా లోకేష్ చొరవతో, అధికారులు పురపాలక శాఖ,రెవెన్యూ మంత్రులు, కలెక్టర్ మరియు తుడా వైస్ ఛైర్మన్ తుడా అధికారుల సమన్వయం తోనే ఈ ప్రక్రియను ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు.లి లబ్ధిదారులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలని, సుమారు 16 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వమే భరిస్తోంది. ప్రజలు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.లి రెండు సెంట్ల లోపు భూమి ఉన్న సుమారు 900 మంది పేదలకు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో రెండు సెంట్ల భూమిని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. శెట్టిపల్లిని ఒక మెగా టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మరియు స్మశాన వాటిక వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.లి ఏళ్ల నాటి శెట్టిపల్లి వాసుల కల నేడు సాకారమైంది. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, సీ పి ఓ దేవికుమారి,ఎస్ ఈ రవీంద్రయ్య, జేపిఓ వాసుదేవ నాయుడు, ఏపీఓ లు, తుడా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎప్పుడూతెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, యువతకు అందుబాటులో ఉంటా -ఎమ్మెల్యే పులివర్తి నాని

## పార్టీ సీనియర్ నాయకులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలతో ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం
రామచంద్రపురం మండలం నేత్త కుప్పం పంచాయతీలో పార్టీ సీనియర్ నాయకులు, బూతు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు. సమావేశానికి విచ్చేసిన వారందరినీ పేరుపేరునా ఆప్యాయంగా ఎమ్మెల్యే పలకరించారు. మీసాధకభాధలను




తెలుసుకోవడానికి... మీ మనసులో మాటను స్వయంగా వినడానికి ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నను. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు..ప్రతి ఒక్కరు కలసి పార్టీ విజయానికి దోహద పడితేనే నేను ఎమ్మెల్యే గా గెలుపొందాను. మీ మీ గ్రామాలలో జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పై దృష్టి పెట్టి పార్టీని మరింత బలోపేతం చేయండని పిలుపునిచ్చారు. మండల పరిధిలో మంజూరు అయిన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు నాయకులకు, కార్యకర్తలకు వివరించినారు. నేను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు, యువతకు అందుబాటులో ఉంటానన్నారు. మండలంలో సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, వాటర్ ప్లాంట్, మినీ గోకులాలు, వ్యవసాయ శాఖ ద్వారా పనిముట్లు, వేరుశనగ విత్తనాలు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఎలక్షన్ సమయంలో రామచంద్రాపురం మండలం గుండోడుకణం రోడ్డు వేస్తా అని హామీ ఇచ్చిన విధంగా నేడు సుమారు 2కోట్ల 55 లక్షల రూపాయలతో గుండోడుకణం రోడ్డు పనులు ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబా టలోకి వచ్చే విధంగా చర్యలు చేపడతానన్నరూ. మండలంలో 2 నూతన సబ్ స్టేషన్ లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది......త్వరలోనే



టెండర్ల ద్వారా పనులు ప్రారంభిస్తారు. మండలం పరిధిలో కొన్ని పంచాయతీలలో వీఆర్వోలను..... మండల స్థాయిలో అధికారులను త్వరలోనే నియమించే విధంగా చర్యలు చేపడతానన్నారు.. నియోజక



అభివృద్ధికి అడ్డుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో కుటుంబ పాలన మాత్రమే జరిగింది... ప్రజాప్రతినిధులకు ఎక్కడ గౌరవం లభించలేదు... వారికి స్వేచ్ఛగా నిధులను ఖర్చు పెట్టుకునే అవకాశం ఇవ్వలేదన్నారు.పంచాయతీల వారిగా నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై.... సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉండి.... ప్రతిపక్ష పార్టీ వాళ్లకు సహాయం చేస్తున్న వారు పద్ధతి మార్చుకోండి....... లేదంటే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది. కులాలు, మతాల మధ్య కొందరు మన పార్టీ వాళ్ళ మధ్య చిచ్చు పెడుతున్నారు. అదే విధంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ట్రాప్ లో పడితే మీరు నష్టపోతారన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్, కో క్లస్టర్ ఇన్చార్జిలు, బూతు, యూనిట్ ఇంచార్జులు, పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన తడ--వరదయ్యపాలెం-తిరుపతి రోడ్....? వెంటనే మరమ్మతులు చేయాలి

## -సత్యవేడు సిపిఐ ప్రధాన కార్యదర్శి చిన్నరాజు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.
తడ నుంచి వరదయ్యపాలెం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంటలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ రహదారి చెన్నై నుంచి తిరుమల వెళ్లే భక్తులకు ప్రధాన మార్గంగా ఉండటంతో ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఈ దారిలోనే నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. అయితే రోడ్డు దుస్థితి కారణంగా వారి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా శ్రీ సిటీ, అపాచి, హీరో పరిశ్రమల ప్రాంతాలకు ఈ మార్గం కీలకంగా ఉండటంతో 24 గంటలు కంపెనీల బస్సులు, ఉద్యోగుల వాహనాలు నిరంతరం ఈ రూట్‌లో రాకపోకలు సాగిస్తూనే ఉంటాయి. భారీ వాహనాలు ఎక్కువగా తిరగడంతో ఇప్పటికే






దెబ్బతిన్న రోడ్డు మరింత దయనీయ స్థితికి చేరుకుంది.సత్యవేడు సిపిఐ ప్రధాన కార్యదర్శి చిన్ని రాజు మాట్లాడుతూ ఎక్కడ చూసినా భారీ గుంతలు ఉండటంతో వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఇప్పటికే పలుచోట్ల చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా ఈ రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తారని, తరువాత మాత్రం ఈ సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. అప్పుడప్పుడు చేసే మరమ్మతులు కూడా నాసిరకంగా ఉండటంతో కొద్ది రోజులకే మళ్లీ రోడ్డు పాడైపోతుందని అంటున్నారు.ఈ రహదారిపై విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మాత్రమే కాకుండా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్తున్న భక్తులు కూడా నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాంటి కీలక రహదారి ఇంత దయనీయ స్థితిలో ఉండటం పట్ల భక్తులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదం మరింత పెరిగి, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని, నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 12 న జరగనున్న యూపీ ఎస్ సి- సంయుక్త రక్షణ సేవల పరీక్ష



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
ఈ నెల 12 న జరగనున్న యూపీఎస్సీ- సంయుక్త రక్షణ సేవల పరీక్ష, 2026 మరియు జాతీయ రక్షణ అకాడమీ ఌ నావల్ అకాడమీ పరీక్ష, 2026 నిర్వహణకు పగడ్భందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియజేసారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు యూపీఎస్సీ - సంయుక్త రక్షణ సేవల పరీక్ష , 2026 మరియు జాతీయ రక్షణ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్ష, 2026 పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు లైజనింగ్ అధికారులు మరియు సంబందిత ఆదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తము 4 పరీక్ష కేంద్రాలలో 1535 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షా కేంద్రముల వివరాలు:

1. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (వింగ్-ఎ), పద్మావతి గెస్ట్ హౌస్ సమీపంలో, ఎస్.పి.డబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రక్కన, తిరుపతి. 2 . శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (వింగ్- బి), పద్మావతి గెస్ట్ హౌస్ సమీపంలో, ఎస్.పి.డబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రక్కన, తిరుపతి.
3. ఎస్.వి ఆర్ట్స్ కళాశాల, (టి.టి.డి.), (వింగ్-'ఎ'), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి.
4. ఎస్.వి ఆర్ట్స్ కళాశాల, (టి.టి.డి.), (వింగ్-' బి '), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి

ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ జితేంద్ర కుమార్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# జన వనరుల శాఖ నీటిభద్రత ,--సాగు సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంటలో సాగునీటి సంఘాల బాధ్యతలపై అవగాహన సదస్సు -- వంద రోజుల ప్రణాళికపై ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. జల వనరుల సంరక్షణ మరియు నీటి భద్రతలో సాగునీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని రేణిగుంట ఎంపీడీవో రవిచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రేణిగుంట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వంద రోజుల కార్యక్రమం'పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సాగునీటి వనరులను వృథా చేయకుండా ప్రతి బొట్టును ఒడిసిపట్టాలని అధికారులను, సంఘాల ప్రతినిధులను ఎంపీడీవో కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోయే 100 రోజుల్లో చెరువులు, కాలువల పూడికతీత మరియు మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి పంపిణీలో పారదర్శకత పాటించాలని, రైతులందరికీ సమానంగా నీరు అందేలా సంఘాలు బాధ్యత వహించాలని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ 100 రోజుల కార్యక్రమంలో సాగునీటి సంఘాల ప్రతినిధులు క్రియాశీలకంగా వ్యవహరించాలి. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి, జల వనరుల శాఖ సమన్వయంతో పరిష్కరించాలి. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఈ సమావేశంలో, తెలుగుదేశం సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి,ఎంపీడీవో రవిచంద్ర, ఇరిగేషన్ ఏఇ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావు, ఆర్డబ్ల్యూఎస్ సిద్ధారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి, సునీల్ కుమార్, జల వనరుల శాఖ యుఅధికారులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రామికులకు విరివిగా ఉపాధి -- నీటి సంరక్షణ పనులకు వేగం పెంచాలి: డ్వామా పీడీ సి.వి. శ్రీనివాస ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చి నాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం పల్లమాల గ్రామపంచాయతీలో కొనసాగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పనులను డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ, 10 మంది శ్రామికులు ఒక గ్రూపుగా ఏర్పడి సమన్వయంతో పనులు చేయాలని సూచించారు. అందులో 3 మంది గడ్డపార పనులు, 3 మంది పారతో మట్టి తీయడం, మరో 4 మంది బుట్టల ద్వారా మట్టి మోసే విధంగా పనులను విభజించుకోవాలని చెప్పారు. కాలువల పూడిక తీయడం, సెక్షన్ ప్రకారం పనులు పూర్తి చేయడం ద్వారా రోజువారీ కొలతల ప్రకారం రూ.307 వేతనం పొందవచ్చని తెలిపారు. వారానికి సుమారు రూ.1,842, సంవత్సరానికి 125 రోజుల పని ద్వారా రూ.38,375 వరకు ఆదాయం పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవచ్చని వివరించారు.ఇదే క్రమంలో రాబోయే సోమవారం నుండి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. మొత్తం 3,075 మంది శ్రామికులను పనిలో నియమించాలని నిర్ణయించారు.

పంచాయతీవారీగా శ్రామికుల సంఖ్య: బుచ్చినాయుడు కండ్రిగ--210, నేరిని కండ్రిగ--30, గోవిందప్పనాయుడు కండ్రిగ--70, గాజుల్లపెల్లూరు--140, కలివెట్టు--90, కనమనంబేడు--110, కారని--80, కాటూరు--200, కొత్తపాళ్యం--120, కుక్కంబాకం--150, నీరూపకోట--200, నెలవాయి--100, పెలేటివారి కండ్రిగ--165, పల్లమాల--185, పెద్దవల్లవేడు--50, తల్లారివెట్టు--140, వి.ఎస్.పురం--135, వేణుగోపాలపురం--120, వెస్ట్ వర్రతూరు--150, కంచనపుత్తూరు--80, ఆర్. అనంతపురం--40, కాంపాళ్యం--130, భవానీశంకరపురం--10, పార్లపల్లి--120, తిమ్మభూపాలపురం--50, వుతేరి--100, చిన్నయ్యగుంట--20, అలత్తూరు--80. శ్రామికులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి వేసవి దృష్ట్యా శ్రామికులకు తగిన నీడ, త్రాగునీరు, ప్రథమ చికిత్స పెట్టె వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే శ్రామికులు ఉదయం 6 గంటలకల్లా పనులు ప్రారంభించి, ఉదయం 10 గంటలలోపు కొలతల ప్రకారం పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు, తద్వారా వేసవి తీవ్రతకు గురికాకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు, ఏ. దేవరి, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, మేట్ రవి మరియు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# 13 న హతి రాంజీ మఠం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- పేదల భూమిని ఆక్రమించిన రామ సుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలి.......
- మఠం భూములను కాపాడండి సిపిఎం డిమాండ్......

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 13 లో ఒక ఎకరా తొమ్మిది సెంట్లు చెందిన భూమి 32 మంది గాంధీ పురం వాసులు కొనుకున్నారు. వాటిని రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి కాంపౌండ్ వాళ్ళు నిర్మిస్తున్నాడు. వాటిని వెంటనే తొలగించాలని ఈరోజు ఆ స్థలం ఎదురుగా నినాదాలు ఇస్తూ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 13వ తేదీన హతి రాంజీ మఠం ఎదురుగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఈ కరపత్రాలను విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయచంద్ర మాట్లాడుతూ..... 2014 లో ఆ భూమిని కొనుగోలు చేశారు. శేషగిరిరావు తనకు టైటిల్ తో కూడుకున్న భూమి ఉంది. దాన్ని హతిరాంజీ మఠం వారికి ఇచ్చిన తర్వాత దాన్ని ఆ ప్రాంతం చెందిన తుమ్మలకుంట రైతులకు భూమి ఇవ్వడం జరిగింది. కాలక్రమమైన ఆ భూమిని రైతులు అమ్మేసుకున్నారు వారి దగ్గర నుంచి గాంధీ పురం వాసులు 32 కుటుంబాలు కొనుగోలు చేశారు. అప్పటినుంచి భూమి వారి ఆధీనంలో ఉంది. ఈ మధ్యకాలంలో రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి ఈ భూమి నాది అని పేదలు నిర్మాణం చేసిన ఇళ్లను జెసిపి ద్వారా కూల్చివేశారు. వందల మంది రౌడీలను పెట్టి అక్కడ ఉన్నటువంటి పేదలను వారిపైన దాడి చేసి గాయపరిచారు.ఆ భూమిలో అక్రమంగా కాంపౌండ్ వాళ్లను నిర్మాణం చేస్తున్నాడు. కొంతమంది అధికార పార్టీ నాయకులు అండదండలతో ఇక్కడున్న బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

కేసులు పెడతామని బెదిరిస్తున్నారు : ఆ భూమిని కాపాడాలని సామూహికంగా తిరుపతి ఆర్ డి ఓ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది . అప్పటి నుంచి ఇప్పటివరకు రామసుబ్బారెడ్డి అక్కడ నిర్మాణం జరుగుతున్న అధికారులు గాని, అధికార పార్టీ నాయకులు గానీ ఆపడం లేదు.

ఆ భూమి మాది అని పేదలు వెళితే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

కాబట్టి ఆ భూమిని కాపాడ్డానికి మఠం అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప సమస్య పరిష్కారం చేయడం లేదు. కాబట్టి ముఖ్యమంత్రి . రెవెన్యూ శాఖ మంత్రి గారు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేసి బాధితులకు అండగా నిలవాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో మహేష్ శేఖర్ రమేష్ ఏలుమలై పుష్ప శంకర చంద్ర చంద్రారెడ్డి సతీషు నరసింహ శేఖర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఆర్థిక రుణ ప్రణాళికతో ఆర్థిక అభివృద్ధి - ఏపీఎం టి.ధనంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు స్వయం ఉపాధి పొంది అభివృద్ధి చెందేందుకు సెర్ప్ అమలు చేసే వార్షిక ఆర్థిక రుణ ప్రణాళికతో ఆర్థిక సహాయాన్ని అందుకొని అన్ని కుటుంబాలు అభివృద్ధి చెందాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు మేనేజర్ టి.ధనంజయ రెడ్డి సూచించారు.శుక్రవారం నారాయణవనం మహిళా సమాఖ్య కార్యాలయం నందు కళ్యాణపురం, తుంబూరు క్లస్టర్ల లోని వి ఓ ఏ లు, సిఆర్పిలు, ఈనారీలకు 2026 -27 వార్షిక ఆర్థిక రుణ ప్రణాళిక పై వర్క్ షాప్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన జీవనోపాదులు మెరుగు పరుచుకొని స్వయం ఉపాధి పొందుటకు అర్హత గల ప్రతి మహిళా సంఘం, గ్రామ సంఘం నందు స్వేచ్ఛతో ఆర్థిక వనరులను అందుకోవాలని తెలిపారు.అందుకోసం ప్రతి మహిళ ఇందులో భాగస్వామ్యమై వారి పురోగతికి సంఘాల ఐక్యమత్యంతో కృషి చేయాలని సూచించారు.ఎ సి ఎల్ పి సాధనతో గత ఏడాది జరిగిన వార్షిక ఆర్థిక రుణ ప్రణాళికల అభివృద్ధి కార్యక్రమాలలో అందరూ ఆర్థికంగా చైతన్యం పొంది ఆస్తులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు.పేదల సంఘాలు 100% కావలసిన రుణాలను పొంది జిల్లాలో ప్రత్యేక స్థానంలో నిలిచిందని కొనియాడారు. జీవనోపాదుల గుర్తింపుకు గత నెలలో ఇన్కమ్ ప్రొఫైల్ సర్వే చేపట్టడం ద్వారా వారి యొక్క కుటుంబ స్థితిని తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ప్రతి గ్రామసంఘం లో ఈ ఏడాది 20 మందికి తక్కువ లేకుండా కొత్త వ్యాపారాలను ప్రారంభించే విధంగా రుణాలకు ఎంసీపీలో పొందుపరచుకోవాలని తెలిపారు.ప్రస్తుతం చేస్తున్న జీవనోపాదులు అభివృద్ధి చేసుకునేందుకు సిఐఎఫ్, స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంకురుణాల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందజేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.అన్ని ప్రభుత్వపథకాలను ఎం సి పి సమ్మిళితంతో అభివృద్ధి చెందేందుకు వివో ఏ లు, ఈనారి, సిఆర్పిలు స్వయం సహాయక సంఘాల సమావేశాలలో సభ్యులకు తెలిపి పారదర్శకంగా సర్వే ప్లాన్ చేపట్టాలని సూచించారు. అధిక ఆదాయాన్ని పొందేందుకు ప్రతి మహిళ వారి యొక్క ప్రణాళికను కుటుంబ సభ్యులతో చర్చించి జీవనోపాధిని ఎంసీపీలో పొందుపరచుకునే విధంగా చూడాలని కోరారు.ఈ నెల 30 వ తేదీ లోపు సంఘాలకు నిర్దేశించిన సమయంలో డిజిటల్ ఎంసీపీలను పూర్తి చేసుకుని బ్యాంకులకు సమర్పించుకోవాలని తెలియజేశారు.అన్ని ఆర్థిక కార్యక్రమాల ద్వారా మహిళలు సమానత్వం పొందేదుకు ఆర్థిక వనరులు అవసరమైనప్పుడు సి సి ఎల్ లోన్ల ద్వార అందుకోవాలని సూచించారు.డిజిటల్ డాక్యుమెంట్ ద్వారా సులభతరంగా బ్యాంకు రుణాలను అందుకునే విధంగా సరళతరం చేయడం జరిగిందని తెలిపారు.తీసుకున్న రుణాలను నూతన వ్యాపారానికి, లైవ్ స్టాక్, పౌల్ట్రీ, చేపల పెంపకం, ఆధునిక వ్యవసాయానికి, యంత్ర పరికరాలకు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.తీసుకున్న రుణాలతో ఆదాయం పొంది బ్యాంక్ లకు సకాలంలో కంతులు సక్రమంగా తిరిగి చెల్లించాలని కోరారు.

**పోషన్ పక్వాడ పక్షోక్షవాలు విజయ వంతం చేయండి**

పౌష్టికాహార అభివృద్ధికి తల్లి బిడ్డల సంపూర్ణ ఆహారం ఆవశ్యమని ఏపీఎం తెలిపారు.సమతుల్య ఆహారంలో చిరుధాన్యాలు, పోషకాహార తోటల ఏర్పాటుతో వచ్చిన ఆకుకూరలు, కూరగాయల ఆహారాలను భుజించడం, జంక్ ఫుడ్స్ నియంత్రిశీచడం, కల్తీ లేని ఆహారాలను మాత్రమే భుజించుట వంటి వాటిపై విస్తృతంగా మహిళా సంఘాలలో అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లల కు తల్లిపాల ఆవశ్యం,పిల్లల మానసిక వికాసం, పౌష్టికమైన స్నాక్స్ అందించడం, సెల్ ఫోన్ కు అడిట్ కాకుండా ఉండటం, రక్తహీనతకు గురికాకుండా చూసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమశీలో ఏపిఎం టి.ధనంజయ రెడ్డి , సి సి లు నిమ్మి,నాగేంద్రరావు, రాజేశ్వరి, అరుణ్ కుమార్, ఎమ్మెస్ అధ్యక్షులు పి. రామతులసి, కోశాధికారి జ్యోతి, అకౌంటెంట్ మల్లిక, వి ఓ ఏ లు, సి ఆర్ పి లు, ఈనారి లు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం

## పెద్దపీట: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



స్థానిక తిరుపతి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి .అధ్యక్షతన ఉద్యోగులు మరియు బీడీసీ వర్కర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధి, బకాయిల వసూలు మరియు రాబోయే వేసవి శిబిరాల నిర్వహణపై ఆయన దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, దైవసమానులు నారా చంద్రబాబు నాయుడు .నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చైర్మన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం (2019-24) కాలంలో పేరుకుపోయిన లైబ్రరీ సెస్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వాటిని త్వరితగతిన వసూలు చేసి గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీడీసీ నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశమై బీడీసీ కార్యకలాపాలు మరియు విధివిధానాలపై నిర్వాహకులకు దిశ నిర్దేశించి తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. వేసవి శిక్షణ శిబిరాలు సమ్మర్ క్యాంప్ ఈ ఏడాది ఏప్రిల్ 28.2026 నుండి మే 6 .2026 వరకు నిర్వహించనున్న వేసవి శిబిరాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రంథాలయాలను ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు మరింత చేరువ చేయాలని గ్రంథాలయాలు విజ్ఞానబాండగారాలు సరస్వతి దేవి నిలయాలు అని ప్రజలకు తెలియపరచాలని చైర్మన్ సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ .అధికారులు, గ్రంథాలయ సిబ్బంది మరియు బీడీసీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బి డి సి నిర్వాహకులు చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు .

# రేపు సత్యవేడు,దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### సత్యవేడు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వాసుదేవయ్య...

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు,దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో ఏప్రిల్ 11వ తేదీ( రేపు) శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య పేర్కొన్నారు. సబ్స్టేషన్ల మరమ్మత్తు,విద్యుత్ స్తంభాల వద్ద చెట్లు తొలగింపు,లూసు విద్యుత్ వైర్లు సరి చేయడం వంటి పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు నిలిపివేస్తున్నామన్నారు. అందువల్ల రెండు సబ్స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.వినియోగదారుల సహకరించాలని ఆయన కోరారు.

# షెడ్యూల్ కులాల వినతుల స్వీకరణ కార్యక్రమం

### రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.. పూరిమిట్ల కుమారి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల వినతుల స్వీకరణ కార్యక్రమానికి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబు, మరియు ఎస్సీ విభాగం కు సంబంధించిన ముఖ్య అధికారులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాలకు సంబంధించిన వినతుల స్వీకరించివారికీ తొందరలోనే తగిన పరిష్కారము రాష్ట్ర ప్రభుత్వం పరంగా అవుతుందని భరోసా కల్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

# వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ .మార్గదర్శకత్వంలో తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు వడదెబ్బ నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మరియు అక్కడ వేచి ఉన్న ప్రయాణికులకు సూర్యా ఘాతం (వడ దెబ్బ )గురించి అవగాహన కల్పించారు.అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బప్రమాదం పెరుగుతుందని బయట పనిచేసే కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉపయోగించే విధానాన్ని డెమోన్స్ట్రేషన్ నిర్వహించి అక్కడ ఉన్న ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.బస్టాండ్ ఆవరణంలో కూలింగ్ ఏరియాస్,తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ కార్నర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని డి ఎం హెచ్ ఓ గారు సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు 1 ఎండలో బయటకు వెళుతున్నప్పుడు టోపీ,రుమాలులేదా గొడుగు ఉపయోగించాలి. 2. తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలి. 3.దాహం లేకపోయినా తరచూ నీరు త్రాగాలి 4.ఓ ఆర్ ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి 5.ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట పనులు మానుకోవాలి. వడదెబ్బ లక్షణాలు: తలనొప్పి, తల తిరగడం,అధిక శరీర ఉష్ణోగ్రత,వాంతులు,అలసట,చమటలు ఆగిపోవడం,అపస్మారక స్థితి.ఒకవేళ ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కండక్టర్లు, డ్రైవర్లు మరియు ప్రజలకు వడదెబ్బ పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యం అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి పి. ఓ. డాక్టర్ రెడ్డి ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెల్వియా,డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డీఎస్ఓ డాక్టర్ జితేంద్ర ఆర్టీసీ రీజనల్ మేనేజర్,కంట్రోలర్,యూపీహెచ్సీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్సీడీ సిబ్బంది మరియు ఐ డి ఎస్ పి పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు .

# సుబ్రమణ్యం రెడ్డి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి:తొట్టంబేడు



తొట్టంబేడు మండలం, గుండేలీ గుంట (మిట్ట ఇల్లు)కి చెందిన వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుడు ఖ సుబ్రమణ్యం రెడ్డి ఆకస్మిక మృతి చెందారు కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ధర్మరెడ్డి,భాస్కర్ రెడ్డి,అర్జున్ రెడ్డి, వెంకటేష్,రవి, చెంచు రెడ్డి, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ . ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశము డీ ఎం హెచ్ ఓ కార్యాలయ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. సదరు మీటింగులో జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి మరియు మార్చి నెలలో జరిగిన పది శిశు మరణములపై సమీక్ష నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిశు మరణములు జరిగిన పది ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులనుండి మరియు చికిత్స అందించిన ఆసుపత్రుల డాక్టర్ల నుండి కారణాలు అడిగి తెలుసుకున్నారు.. తదుపరి డి ఎం హెచ్ ఓ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ,అంగన్వాడీ కార్యకర్తలు వారికి అందించిన సేవలను గురించి సమీక్షించారు. డిఎంహెచ్వో మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు, బాలింతలు,చిన్నపిల్లలను క్రమం తప్పకుండా సందర్శించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు, సూచనలు, సలహాలు సకాలంలో అందించాలని ఆదేశించినారు.సేవల్లో జాప్యం జరిగినట్లయితే చర్యలు తప్పవన్నారు. సదర్ మీటింగునకు డి .ఐ. ఓ .డాక్టర్ శాంతకుమారి,డిప్యూటీ డిఎంహెచ్వోలు ,డాక్టర్ సెల్వియా ,డాక్టర్ మృదుల వాణి, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, రుయా హాస్పిటల్ పీడియేట్రీషియన్లు, గైనకాలజిస్ట్ డాక్టర్లు, డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, డిప్యూటీ డెమో బలరామరాజు , స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్రకుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు



# ఉయ్యాల సేవలో పద్మావతి అమ్మవారు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలిసిన ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం నిత్య పూజ కార్యక్రమాలు అనంతరం 10 గంటలకు స్వామి అమ్మవార్లకు అర్చకులు పాలు, పెరుగు, నెయ్యి, కొబ్బరి నీళ్ళు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో సూమనహారంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై పద్మావతి దేవి అమ్మవారిని అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించిన తర్వాత ఉయ్యాల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది,వాహన మోతగాళ్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శనివారం 11 ఏప్రిల్ 2026

# మన ఊరు మన జెండా... వాడవాడలా రెపరెపలాడుతున్న కమలం జెండా

### శ్రీకాళహస్తి నందు మా ఊరిలో మన కమలం జెండాను ఆవిష్కరించిన కోలా ఆనంద్

### ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అగ్రదేశంగా భారత్, కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు.

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్





దేశానికీ భద్రత, భరోసా భారతీయ జనతా పార్టీయేనని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన అగ్ర దేశంగా అవతరించబోతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఉద్ఘాటించారు. ఈ రోజు బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "మన ఊరు మన జెండా" పేరుతో శ్రీకాళహస్తి పట్టణం నందు శివపార్వతుల సర్కిల్ మరియు నంది సర్కిల్ ప్రాంతాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను అత్యంత వైభవంగా, ఘనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నిర్వహించారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, దేశ ఆర్థిక రక్షణ కోసం, సనాతన ధర్మం కోసం పుట్టిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. ఈ రోజు ప్రపంచాన్ని శాసించే విధంగా పార్టీ అధినేత నరేంద్ర మోడీ నాయకత్వంలో సుపరిపాలన సాగుతుందని తెలుపుతూ... పార్టీ నేతలకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కోలా ఆనంద్ తెలిపారు. అనంతరం చలివేంద్రాన్ని లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, దళిత మోర్చా అధ్యక్షులు గదిపాకుల యతీష్, బీజేపీ నేతలు చిలకా రంగయ్య, ఈరబోయిన లోకేష్, కనపర్తి ప్రసాద్, జీవి అమర్నాథ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, చొక్కని రవిచంద్ర, మద్దు వాసు యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, బీజేపీ వెంకటేష్, పెద్దాసరి శివా రెడ్డి, భరత్ నాయుడు, నాగ శేషు, దక్కిలి శివ, విద్యాసాగర్, ఈమ్మిడిశెట్టి మోహన్, కిరణ్మణి, ఈర్ల రాజా, తులసీ, బిందు, కుమార్, శ్రీకర్ నాయుడు, మంచినీళ్ళ గుంట రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి యోగానంద ఆయిల్ మిల్ -పురపాలక అధికారులు సీజ్ చేశారు

ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి పురపాలక సంఘము శ్రీకాళహస్తి పట్టణ పరిధి ఆ .ఎం . పుత్తూరు నందు తలుపు నెంబర్ : 15-274 గల ఆర్ డి. శ్రీధర్ కి సంబంధించిన ఆర్ డి. యోగానంద్ ఆయిల్ మిల్ నందు కమీషనర్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు తేది 07.04.2026 న ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, శ్రీకాళహస్తి పురపాలక సంఘం నుండి ఐ డా ట్రేడ్ లైసెన్స్, ఆస్థి పన్ను, మరియు భవన నిర్మాణ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్టు మరియు ఆ గోడౌన్ లోపలి పరిసరాలు కూడా బూజు పట్టిపోయి చాలా అధ్వాన్నంగా ఉన్న పరిస్థితిని గమనించడమైనది. పై అపరిశుభ్ర వాతావరణం ప్రజారోగ్యమునకు తీవ్ర భంగము కలిగించే విధంగా ఉన్నదని గుర్తించడమైనది. తదుపరి కమీషనర్ గారు ఆయిల్ మిల్ యజమాని తో 48 గంటలలోపు పై తెలిపిన డాకుమెంట్స్ ను సమర్పించవలసినదిగా తెలియజెసినారు. వారికీ 48 గంటల వ్యవధి కాలం ఇచ్చినప్పటికీ వారి యొక్క వంట నూనె విక్రయ గోడౌన్ కు సంబంధించి ఎటువంటి ట్రేడ్ లైసెన్స్ , ప్రాపర్టీ టాక్స్ , బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్, వంటివి కార్యాలయానికి సమర్పించలేదు. కావున సదరు వంటనూనెల విక్రయ గోడౌన్ పై 1965 మున్సిపల్ చట్టాలను అనుసరించి సెక్షన్ 293,294,295,296 ప్రకారం ఈ రోజు ఉదయము 10.00 గంటలకు ఆయిల్ మిల్ ను మరియు ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ కాకుండా పరిసర ప్రాంతమును సీజ్ చేయడం జరిగినది, మరియు వారి గృహమునకు ఎలాంటి సీజ్ చేయలేదని తెలియజెయడమైనది.ఈ కార్యక్రమములో మునిసిపల్ కమీషనర్ గారు వీఆర్వోలు, పంచనామా నిర్వహించి సీజ్ చేయడం జరిగినది.

## విశ్రాంతి ఇరిగేషన్ ఈఈ నజీర్ హుస్సేన్ ఆకస్మిక మృతి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఇరిగేషన్ విభాగంలో ఈఈ గా సేవలు అందించి, శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన విశ్రాంతి ఉద్యోగి నజీర్ హుస్సేన్ ఆకస్మికంగా కన్నుమూశారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో బసచేసిన ఆయన, నిద్రలోనే మృతిచెందినట్లు సమాచారం అందింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు పంచనామ నిర్వహించిన అనంతరం, నజీర్ హుస్సేన్ పార్థివదేహాన్ని శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహానికి తరలించనున్నారు. ఆయన మరణవార్త తెలిసి సహచరులు, స్థానిక ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

# లోకల్ మరియు మల్టీ నేషనల్ కంపెనీలతో ఏప్రిల్ 15 బుధవారం

### - మెగా జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



నియోజకవర్గ యువతీ యువకుల ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం మన కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే, నాన్నగారు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో భారీ మెగా జాబ్ మేళాను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. సుమారు 70 కి పైగా లోకల్ మరియు మల్టీ నేషనల్ కంపెనీల భాగస్వామ్యంతో, నిరుద్యోగ యువతకు అద్భుతమైన ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నాము. 10వ తరగతి నుండి పీజీ వరకు చదివిన అభ్యర్థులందరూ ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.

కార్యక్రమ వివరాలు: తేదీ: ఏప్రిల్ 15, 2026.సమయం: ఉదయం 9:00 గంటల నుండి. వేదిక: స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీకాళహస్తి. మన కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఊరిలో, ప్రతి వార్డులో ఉన్న అర్హులైన యువతకు ఈ సమాచారాన్ని అందించి, వారు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని కోరుతున్నాను.

# జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### పనులు పూర్తి చేయుటకు అదనంగా మరో 10 లక్షలు కావాలి

### జడ్పీ సీఈవో ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీపురం

పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం పరిశీలించారు. ఈ పనులకు జడ్పీ నిధులు రూ.25 లక్షలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కళాశాల చుట్టూ పూర్తిగా ప్రహరీ గోడ నిర్మించాలంటే మరో 10 లక్షలు కావాల్సి వస్తోందని ప్రిన్సిపాల్ వెంకట సుబ్బమ్మ ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టికి తెచ్చారు. వెంటనే జడ్పీ సీఈవో కు ఎమ్మెల్యే ఆదిమూలం ఫోన్ చేసి పరిస్థితిని వివరించి అదనంగా రూ.10 లక్షలు విడుదల చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జడ్పీ సీఈఓ నిధులు విడుదలకు అంగీకారం తెలిపినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. అలాగే ఈ కళాశాలకు అదనపు తరగతి గదులు నిర్మాణానికి ప్రభుత్వం త్వరలో నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆరనియార్ ఆయకట్ట సంఘం అధ్యక్షుడు రవి రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యులు సుమాంజలి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.





# ఎన్డీఏ, ఎన్ఏ, సీడీఎస్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాల కల్పన -- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఈ నెల 12న జరిగే నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), నేవల్ అకాడమీ; కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ (సీడీఎస్) పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేవల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లైజన్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్వైజర్లు, సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల12వ తేదీ ఆదివారం విజయవాడలోని ఏడు కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. సీడీఎస్‌కు 699 మంది, ఎన్డీఏ అండ్ ఎన్ఏకు 2,101 మంది మొత్తం 2,800 అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సీడీఎస్‌కు సంబంధించి ఉదయం 9 గం. నుంచి 11 గం. వరకు సెషన్-1, మధ్యాహ్నం 12.30 గం. నుంచి 2.30 గం. వరకు సెషన్-2, సాయంత్రం 4 గం. నుంచి 6 గం. వరకు సెషన్-3 జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ అండ్ ఎన్ఏకు సంబంధించి సెషన్-1 ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం 12.30 గం. వరకు సెషన్-2 మధ్యాహ్నం 2 గం. నుంచి సాయంత్రం 4.30 గం. వరకు జరుగుతుందని వివరించారు. భద్రతకు సంబంధించి పోలీసు శాఖ ఏర్పాట్లు చేయాలని.. అదేవిధంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని.. వేసవి నేపథ్యంలో అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీటిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరీక్షల స్టేట్ అబ్జర్వర్ ప్రేమ్ కుమార్ లకావత్, యూపీఎస్సీ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సుమిత్ వర్మ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో టీవీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న మన వారసత్వానికి ఘనమైన వెలుగు

- ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు
- వారసత్వాన్ని కాపాడుకుంటూ బలమైన భవిష్యత్తును నిర్మించే ప్రయత్నం
- హెరిటేజ్ ట్రెక్కింగ్, హెరిటేజ్ వాక్, కొండపల్లి బొమ్మల మేళా, వారసత్వానికి సంగీత ఝరి
- వినూత్న కార్యక్రమాలతో వారసత్వానికి పట్టంకట్టేందుకు చొరవ
- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



మన ఘనమైన వారసత్వాన్ని కాపాడుకుంటూ బలమైన భవిష్యత్తును నిర్మించే ప్రయత్నంలో భాగంగా ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, వినూత్న కార్యాచరణతో వారసత్వానికి పట్టంకట్టే ఈ చొరవను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ వారి ఆలయంతో పాటు మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న గుహలు, గాంధీ కొండ, కొండపల్లి ఖిల్లా.. ఇలా మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ఎన్నో ప్రతీకలు ఉన్నాయని.. వీటిని కాపాడుకుంటూ భావితరాలకు విలువైన వెలకట్టలేని వారసత్వాన్ని బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. హెరిటేజ్ ట్రెక్కింగ్ నుంచి సంగీత స్వర ఝరి వరకు: ఈ నెల 18వ తేదీ ఉదయం కొండపల్లి ఖిల్లాపైకి హెరిటేజ్ ట్రెక్కింగ్ ఉంటుందని.. ఉదయం 6 గంటలకు ఇది ప్రారంభమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అదేవిధంగా కొన్ని స్పోర్ట్స్ ఈవెంట్లు కూడా జరుగుతాయన్నారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఐఎన్‌టీఏసీహెచ్) భాగస్వామ్యంతో నగరంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కొండపల్లిలో కొండపల్లి బొమ్మలతో మేళా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఇది మూడు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని.. ఇందులోని విజేతకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 18వ తేదీ రాత్రి ఇందిరాగాంధీ మునిసపల్ మైదానం పక్కన ఖాళీ స్థలంలో సంగీత ఝరితో వారసత్వానికి పట్టంకట్టే కార్యక్రమం జరుగుతుందని.. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయకులు ఎస్‌పీ చరణ్, సునీత తదితరులు పాల్గొంటారని తెలిపారు. వారసత్వ ఔన్నత్యానికి ప్రతీకలుగా నిలిచే వారిని గుర్తించి, వారిని ఘనంగా సత్కరించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. వారసత్వ సంపదను భావితరాలకు అందించే బృహత్ సంకల్పానికి ప్రతిఒక్కరూ కలిసిరావాలని.. సమష్టి కృషితో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ ఒక్క సంవత్సరానికి పరిమితం కాకుండా వీటిని ఏటా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో ఇన్‌టాక్ విజయవాడ చాప్టర్ కన్వీనర్ సాయి పాపినేని, ఆర్‌టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల హస్తకళాకారుల సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీలో కేవీబీ పురం విద్యార్థుల విశిష్ట ప్రతిభ

### రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఆరుగురు విద్యార్థులు

### ప్రతిభావంతులను సన్మానించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం-జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్ష

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం





కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటి విద్యా సంస్థకు గుర్తింపు తెచ్చారు. హైదరాబాద్‌లోని హిందీ సేవా సదన్ మహావిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి విశిష్ట హిందీ ప్రతిభ రత్న అవార్డు-2025 కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. 7వ తరగతికి చెందిన ఎస్. వైష్ణవి, డి. కీర్తి, 9వ తరగతి విద్యార్థినులు డి. కీర్తన, జె. లక్ష్మి ప్రవంతి, 8వ తరగతికి చెందిన కె. ప్రేమలత మరియు 6వ తరగతి విద్యార్థి డి. దేవిశ్రీ ప్రసాద్‌లు ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిద్ధం చేసి, ఉత్తమ శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయురాలు అనిత ను కూడా ఎమ్మెల్యే ఆదిమూలం ప్రశంసించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు భాషా నైపుణ్యంలో రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషితో పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెరిగాయని, రాబోయే విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

గృహప్రవేశంలో ఎమ్మెల్యే.. కేవీబీ పురంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థీభన్, ప్రమీల దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలా రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



అనంతపురం జిల్లా నందు సిపిఐ పార్టీవారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును కొనసాగించాలని చేస్తున్నటువంటి పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి . పాల్గొన్నటువంటి పాదయాత్రలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగింపు కొరకు కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఉద్యమాలకైనా వెనుకాడబోదని ఈ పథకం పేద ప్రజల వలసలు ఆపినటువంటి గొప్ప పథకం అని పేద ప్రజలకు సంజీవని వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 716 భూసేకరణ పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావులి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట, కడప జాతీయ రహదారి భూసేకరణ పనులను శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి పరిశీలించిన అనంతర జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రేణిగుంట, కడప జాతీయ రహదారి భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి కరకంబాడి ఇందిరానగర్ కాలనీకి చెందిన గ్రామస్తులకు చెల్లించాల్సిన భూ పరిహారం ఇప్పించేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ను గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయగా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామస్తులకు భూ పరిహారం ఇప్పించేలా చూడాలని తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న నందమూరి బాలకృష్ణ

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి భరోసా
- చిన్నారిని కాపాడుకుందామని సోషల్ మీడియా ద్వారా పిలుపు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాక మంచి మనసున్న మనిషిగా ఇప్పటికే ఎందరో మన్ననలు పొందారు. సినిమాల్లో అభిమానులను అలరిస్తూనే వీలైనప్పుడు పలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారు. సాధారణంగా సినిమాల్లో ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడం కథానాయకుడిగా ప్రదర్శించడం పరిపాటి. అయితే నందమూరి బాలకృష్ణ నిజజీవితంలో సైతం కష్టాల్లో ఉన్న బాధితులను ఆదుకునేందుకు సహకారం అందిస్తూ ఉన్నారు. తాజాగా ఈ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన, తన నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న రెండున్నరేళ్ల చిన్నారి పరిస్థితిపై స్పందించారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబం చిన్నారికి చికిత్స చేయించుకోవడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. హిందూపురం నియోజకవర్గం లేపాక్షి గ్రామ నివాసి నటరాజు దంపతుల కుమారుడు కేయాన్ష్ అద్విక్ అత్యంత అరుదైన వ్యాధి -- స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ టైప్ 2తో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ చికిత్స అందిస్తున్నారు. బేబీ కేయాన్స్ అద్విక్ గత 21 నెలలుగా ప్రాణాపాయమైన అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని బెంగళూరు బాప్టిస్ట్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. అయితే ఈ వ్యాధికి అవసరమైన జీవరక్షక ఔషధం భారతదేశంలో తయారు కావడం లేదు. ఇంజెక్షన్ ధర రూ.16 కోట్లు ఒక్కసారి మాత్రమే జీవరక్షక ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. బిడ్డ ప్రాణాలు దక్కించుకోవాలంటూ రూ.16 కోట్లు సర్దుబాటు చేయలేక ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఈ క్రమంలోనే హిందూపురం పర్యటనలో ఉన్న బాలకృష్ణ ఇటీవల మా కుటుంబం కలిసి బిడ్డ పరిస్థితిని వివరించారు. బిడ్డ చికిత్స వివరాలు తెలియజేసి సహాయాన్ని కోరారు. తన వంతుగా సహాయం చేస్తూనే.. ప్రభుత్వ పరంగా కూడా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ హామీ ఇచ్చారు. ఇంత భారీ మొత్తంలో డబ్బును సమకూర్చుకునే పరిస్థితిలో ఆ కుటుంబం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమవంతు సాయంగా ఆ చిన్నారి భవితకు బాటలు వేసేలా అడుగు వేయాలని నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. చిన్నారి వైద్య చికిత్స కోసం సాయం అందించాలని పూర్తి వివరాలను ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు బాలకృష్ణ. కొన ఊపిరితో ఉన్న చిన్నారిని కాపాడుకుందామని బాలకృష్ణ పిలుపునిస్తూ సామాజిక మాధ్యమం ద్వారా మానవతావాదులకు సూచనలు చేశారు. మానవతావాదులు ముందుకు వచ్చి ఆ చిన్నారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరిస్తారని ఆకాంక్షిద్దాం.

## ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### - ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు



ప్రజాభూమి, వేంపల్లె:

స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల అధ్యాపకులు వేంపల్లె పంచాయతీ పరిధిలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి అడ్మిషన్లపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు కరపత్రాలను పంపిణీ చేసి, తల్లిదండ్రులకు కళాశాలలో అందిస్తున్న విద్యా బోధన, సౌకర్యాల గురించి వివరించారు. ఉర్దూ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫారం, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు తక్కువగా ఉండటంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా విద్యార్థులకు అందుతాయని తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని, అన్ని ల్యాబ్ మరియు మౌలిక వసతులు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యాపకులు మహమ్మద్ షరీఫ్, ఫైరోజ్ ఖాన్, ఇర్ఫాన్, బాషా, షఫీవుల్లా, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తు బలం

### పౌష్టికాహారం -- ఆరోగ్యానికి పునాది

### జంక్ ఫుడ్, స్క్రీన్ టైమ్‌పై అవగాహన పెంచాలి

### జిల్లాలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

జిల్లాలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాల ద్వారా ఈ నెల 23 వరకు అంగన్వాడీ కేంద్రాలు, పంచాయితీలు, గ్రామ స్థాయిలో పౌష్టికాహారం లోపంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులు ఆదేశించారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్లోని తన చాంబర్లో... ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ప్రచార పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం తల్లిదండ్రులు, గర్భిణీలు మరియు బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచడం, అనారోగ్యకర ఆహారపు అలవాట్ల వల్ల కలిగే ప్రమాదాలను వివరించడం అని పేర్కొన్నారు. పిల్లల జననం నుండి రెండు సంవత్సరాల లోపు 1000 రోజుల కాలం అత్యంత కీలకమని, ఈ దశలోనే మెదడు అభివృద్ధిలో 80 శాతం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమయంలో సరైన పోషకాహారం, సంరక్షణ చాలా అవసరమని స్పష్టం చేశారు. పౌష్టికాహారం ఆరోగ్యానికి పునాది లాంటిది అన్నారు. పౌష్టికాహారం లోపం వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ఊబకాయం, మధుమేహం, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. స్థానికంగా లభించే సంప్రదాయ ఆహారాలను ప్రోత్సహించాలని సూచించారు.

### జంక్ ఫుడ్, అధిక ఉప్పు-నూనె ప్రమాదకరం

జంక్ ఫుడ్ వినియోగం, మితిమీరిన ఉప్పు మరియు నూనె వాడకం ఆరోగ్యానికి హానికరమని, ఇవి భవిష్యత్తులో అనేక రకాల వ్యాధులకు దారి తీస్తాయని తెలిపారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు మొబైల్ స్క్రీన్ వినియోగం వల్ల మానసిక, శారీరక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, స్క్రీన్ టైమ్ తగ్గించి ఆటలు, కుటుంబ అనుబంధాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూసీడబ్ల్యూ , ఈఓ కె. హైమావతి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ అసిస్టెంట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం 2026-27 సంవత్సరానికి పొడిగింపు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించేందుకు అమలు చేస్తున్న "వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం"ను 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగిస్తూ జీవోఎంఎస్ 43 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ ఎస్.విశ్వనాథ్ పంపడం జరిగిందని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి.గురుస్వామి చెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన అక్రిడిటెడ్ జర్నలిస్టులు, ఫ్రీలాన్స్ మరియు వేటరన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు క్యాష్‌లెస్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ పథకం మొదటగా 2015-16లో ప్రారంభించబడింది. అనంతరం ప్రతి సంవత్సరం ఈ పథకాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం పునరుద్ధరిస్తూ వస్తోంది. ప్రస్తుత జీవోఎంఎస్ 43ఉత్తర్వుల ప్రకారం.. 2026 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చే విధంగా, ప్రస్తుత నిబంధనలు మరియు మార్గదర్శకాలతోనే ఈ పథకాన్ని కొనసాగించ నున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారని చెప్పారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ వైఎస్సార్ వైద్య సేవా ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి మరియు సమాచార మరియు పౌరసంబంధాల శాఖను ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన అక్రిడిటెడ్ జర్నలిస్టులు, ఫ్రీలాన్స్ మరియు వెటరన్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనితిరుపతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జడ్పీ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన సీఈఓ రామచంద్రారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జడ్పీ షాపింగ్ కాంప్లెక్స్‌ను జడ్పీ సీఈఓ రామచంద్రా రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ రామచంద్రా రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్రహ్మణ్యంతో కలిసి వేంపల్లెలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం నాలుగు రోడ్ల కూడలిలోని షాపింగ్ కాంప్లెక్స్ గదులను పరిశీలించి వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న గదులకు త్వరలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు సీఈఓ రామచంద్రా రెడ్డి తెలిపారు. రోడ్డు పనులు జరుగుతున్న కారణంగా వ్యాపారాలు తగ్గిపోయాయని, అద్దెలు తగ్గించాలని వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులతో చర్చించి తగిన న్యాయం చేస్తామని సీఈఓ హామీ ఇచ్చారు. అలాగే పెండింగ్ అద్దెలను సకాలంలో చెల్లించాలని వ్యాపారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు.

## రంగంపేటలో ఆటో కు ట్రాక్టర్ కు నిప్పు పెట్టిన దుండగులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి మండలం, రంగంపేట పంచాయతీ పరిధిలోని యాదవ వీధిలో గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి వేళ వాహనాలకు నిప్పు పెట్టి భీభత్సం సృష్టించారు. ఈ ఘటనలో శేషాద్రి అనే వ్యక్తికి చెందిన ఆటో పూర్తిగా కాలి బూడిదైంది. ఉపాధికి ఆధారమైన వాహనం కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో ఆ కుటుంబం దిగ్భ్రాంతికి లోనైంది. అదేవిధంగా రాజశేఖర్ అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్ టైర్లకు కూడా దుండగులు నిప్పు పెట్టారు. అయితే, యజమాని సమయానికి అప్రమత్తమై మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దుండగులు కారులో వచ్చి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం అందింది. నివాస ప్రాంతంలోకి చొరబడి ఇలాంటి చర్యలకు పాల్పడటం స్థానికులలో భయాందోళనలు రేకెత్తిస్తోంది. దుండగులు కారులో వచ్చిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ఆడంబరంగా పుత్తూరు డిగ్రీ కళాశాల వార్షికోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

మనిషి జీవితం లో విద్యార్థి దశ అమూల్యమైనదని, విద్యార్థి దశలో క్రమశిక్షణతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శుక్రవారం కళాశాల 43వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ కుటుంబానికి, తాము చదివిన కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి కళాశాల వార్షిక నివేదికను వివరించారు. కళాశాల లో నిరంతరం విద్యార్థుల అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియచేశారు. ఇరవై లక్షల రూపాయల రూస నిధులతో నిర్మించిన మహిళల టాయిలెట్స్ గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మరియు మెరిట్ పొందిన విద్యార్థులకు శాసన సభ్యులు గాలి భానుప్రకాష్ బహుమతులు అందచేశారు. మధ్యాహ్నం తరువాత విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ కోటేశ్వరయ్య, డాక్టర్ మన్యం నరసింహులు, ఎస్. ఆర్. ఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. గోపాల్ రెడ్డి, డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ, టి. నరసింహులు, డాక్టర్ సి. వెంకటకృష్ణయ్య,డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ పి. గాయత్రి, నాగేశ్వరావు, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ పి. ఏకంబరాచారి, డాక్టర్ సంజీవరావు, రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం- మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కడప జిల్లా ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

## కళాశాల రికార్డులను తనిఖీ చేసిన ఉన్నత విద్యాధికారులు

### -పనితీరు మెరుగుకు సూచనలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం ఆదేశాల మేరకు రీజినల్ జాయింట్ డైరెక్టర్ సూచనలతో శుక్రవారం స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ అధికారులు తనిఖీ చేశారు. అకడమిక్ ఆడిట్ అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి తో కలిసి రికార్డులను పరిశీలించారు. అధ్యాపకుల బోధన పనితీరును సూచించే పలు రికార్డులను, అకడమిక్ ఆడిట్ అడ్వైజర్స్ డాక్టర్ యశోద రాణి, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ లు తనిఖీ చేసి పరిశీలించారు. అధ్యాపకుల పనితీరును పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం రికార్డులను ప్రామాణికంగా తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అందే మౌలిక సదుపాయాలపై కూడా విద్యార్థులచే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే కళాశాలకు శ్రీ సత్యసాయి జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో న్యాక్ లో ఏ గ్రేడింగ్ పొందిన ఏకైక కళాశాలగా ఉన్నందున కళాశాల కోసం మరింత కృషి చేసి వచ్చే న్యాక్ లో మెరుగైన గ్రేడ్ కోసం పనిచేయాలని అధ్యాపకులకు సూచించారు. అకడమిక్ అడ్వైజర్స్ వెంట కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.వెంకటేశులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.శ్రీ లక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు ఉన్నారు.

## భవిష్యత్తు సైబర్ సెక్యూరిటీ, ఏఐదే... -నైపుణ్యాలున్న వారికే బంగారు అవకాశాలు

### -ఎస్.డి.జి.ఎస్. కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, భవిష్యత్తు సైబర్ సెక్యూరిటీ, ఏఐలదేనని, ఇందులో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులకు సువర్ణ అవకాశాలు లభిస్తాయని కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికే "ఫేర్‌వెల్" కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తు మొత్తం సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ రంగాలదేనని స్పష్టం చేశారు. ఈ రంగాలలో వేగంగా జరుగుతున్న మార్పులను అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యాలు ఉన్నవారికి ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రాధాన్యత పెరుగుతోందని, సంస్థల అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో ఎంబీఏ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల ఉద్యోగాల కల్పన కూడా గణనీయంగా పెరుగుతోందని వివరించారు. నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో విశిష్ట స్థానం సంపాదించిన ఎస్.డి.జి.యస్ కళాశాల ఎంబీఏ విద్యను అందిస్తూ అనేక మంది నిపుణులను తయారు చేసి దేశ, విదేశాలలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందేలా మార్గనిర్దేశం చేస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఎస్.వి.ఎస్. ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతికి ఎంపికైన జ్ఞానబయపు రెడ్డి. ఎంఈఓ శ్రీదేవి



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని దోసలేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న జ్ఞాన భయపు రెడ్డి లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయం లో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. విజయానికి కారణమైన తండ్రి ప్రోత్సాహం ఇంటి వద్ద తండ్రి పర్యవేక్షణలో నిరంతర సాధన, క్రమశిక్షణతో చదువుకోవటం, ఉపాధ్యాయురాలి మార్గదర్శకత్వం ప్రత్యేక శిక్షణ, మెళకువలు అందించి విద్యార్థిని విజయపథంలో నడిపించడం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, దోసలేడు నవోదయ విద్యాలయం (లేపాక్షి) లో 6వ తరగతి ప్రవేశం గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇంత పెద్ద విజయాన్ని సాధించడం పట్ల గ్రామస్తులు , ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సరైన ప్రోత్సాహం ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతాలు సృష్టించగలరని జ్ఞానబయపు రెడ్డి నిరూపించాడు." ఈ విజయాన్ని సాధించిన విద్యార్థికి అతని తండ్రికి మరియు ఉపాధ్యాయురాలుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.



## రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకోవాలి


### లాటి, బెల్ట్, గన్ వీటిలో ఏది ఉపయోగించే పరిస్థితి తేవద్దండి



ప్రజాభూమి,పులివెందుల

రౌడీ షీటర్లు ఇప్పటికైనా తమ ప్రవర్తనను మార్చుకొని, సత్ ప్రవర్తనతో జీవించాలని అర్బన్ సీఐ శ్రీరాం రౌడీ షిటర్లను హెచ్చరించారు. శుక్రవా రం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీరామ్, ఎస్సై మధుసూదన్ రెడ్డి సిబ్బందితో కలిసి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తన స్టేషన్ పరిధిలో ఎక్కడ నేరం జరిగిన ఊరుకునే ప్రసక్తి లేదని, ఎవరైనా తప్పు చేస్తే కట్టిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మట్కా,జూదం, నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానన్నారు. గంజాయి విక్రయించే వారి పట్ల రాక్షసంగా వ్యవహరిస్తానని ఆయన గంజాయి విక్రతలను హెచ్చరించారు. ఏదైనా సమస్య జరిగితే తన దృష్టికి తీసుకురావాలి అని ఘర్షణలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అలాగే బాధితులకు అండగా ఉంటానని, నిర్భయంగా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. రౌడీ షీటర్లు ఇప్పటికైనా తమ ప్రవర్తనను మార్చుకోవాల ని లాఠి , బెల్ట్, గన్ వీటిలో ఏది ఉపయోగించే పరిస్థితి తేవద్దండి అని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆయన రౌడీ షీటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వర్మ, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 89 లక్షల 30 వేలు పలికిన పెర్రి పాట



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.
ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రం కోట, అల్లూరి జిల్లా కూనవరం మండలం కూనవరం కు మధ్య గోదావరి నదిపై పడవ నడిపేందుకు శుక్రవారం జరిగిన వేలంపాట ను వేలేరుపాడు మండలం తెల్ల పల్లి గ్రామానికి చెందిన కరటం రాజమ్మ అనే మహిళ 89 లక్షల 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు. రుద్రం కోట కూనవరం గ్రామపంచాయతీల అధికారుల సమక్షంలో జరిగిన ఈ వేళలో పలువురు పాల్గొనగా అందరికంటే అధిక రేటు కు పాడిన రాజమ్మ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు యధా ప్రకారం నామమాత్రంగా ప్రయాణికుల నుంచి వసూళ్లు చేయాల్సిన ధరల పట్టికను అందరి ముందు చదివి వినిపించారు.

## శ్రీ అభయ కోదండ రామస్వామి ఆలయంలో పుష్పయాగం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ అభయ కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ కళ్యాణం జరిగి 16 రోజుల పూర్తయిన సందర్భంగా శనివారం శ్రీ స్వామివారికి శ్రీ వైఖానసాగమోక్తముగా" శ్రీ పుష్పయాగం" నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు యావన్మంది కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ అష్టాక్షరీ జీయార్ స్వామి పాల్గొంటారని తెలిపారు.

## నేడు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె
విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు శనివారం వేంపల్లి, చక్రాయపేట మండలాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇఇ వెంకట నాగేంద్ర తెలిపారు. వేంపల్లి లోని 132 కెవిఎస్ఎస్‌లో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 8:30 నుండి 10:30 వరకు వేంపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అలాగే చక్రాయపేట 220 కెవిఎస్ఎస్‌లో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు చక్రాయపేట మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని డిఇఇ వెంకట నాగేంద్ర విజ్ఞప్తి చేశారు.

# వైసీపీకి నుంచి టిడిపిలోకి 26 కుటుంబాలు చేరిక



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు
వేలేరుపాడు మండలంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొవ్వాసి నంసయ్య ఆధ్వర్యంలో ఎడవెల్లి గ్రామంలో వైసిపి పార్టీకి చెందిన 26 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో శుక్రవారం చేరారు. వీరిని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి పార్టీలో చేరిన కోవ్వాసి యర్రయ్య, గడుపుల ముత్యాలు మాట్లాడుతూ, వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వారానికి ఒకసారి పత్రికా సమావేశం నిర్వహించి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడటం, ఒక మాజీ ముఖ్యమంత్రి అయ్యుండి ఇలా మాట్లాడటం చూస్తుంటే రానున్న రోజుల్లో ఆ పార్టీకి మనుగడ లేదని భావించి, ఎంతో సుపరిపాలన అందిస్తున్న తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న తమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిహారం అందించారని, అలానే తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అందించారని,అలానే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులు కూడా మా అకౌంట్లో జమ అయ్యాయని, మా మహిళలకు ఉచితంగా బస్సు సదుపాయం కూడా కల్పించారని, ఇలా మొదలగు పథకాలు మంచిగా అమలు చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ మాలాంటి వెనుకబడిన గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని నమ్మి పార్టీలో చేరామని వారన్నారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి సంజీవులు, గొంది నాగేశ్వరరావు, కారుటూరి రాధాకృష్ణ ,కట్టం రాంబాబు, నోపా శ్రీరాములు, కోటిపల్లి ముత్యాలరావు, రామకృష్ణ ,ఎస్కే సలీం, చిట్టిపోతుల పోసి తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో అఖండ అన్న సమారాధన



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
పాలకొల్లు యడ్ల బజార్ లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం నందు అఖండ అన్న సమారాధన జరిగింది. ఫిబ్రవరి 26 నుండి మార్చి 6వ తేదీ వరకు జరిగిన శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఈరోజు అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈవో సతీష్ కుమార్,ఆలయ చైర్మన్ తులా రామ లింగేశ్వర రావు సిబ్బంది చిట్టి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 15 వేల మంది భక్తులు అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పెచ్చేట్టి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు గండేటివెంకటేశ్వరరావు,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర నాయకులు కొమ్ముల దినేష్ ట్రస్టీలు సూదా కాంతారావు, కొండేటి పుల్లారావు, మాదుగుల రమణమ్మ, అమలాపురపు దేవి,చిప్పాడ రిషి,గంధం సుబ్బారావు, ఉత్సవ కమిటీ వీరా శ్రీనివాసరావు, గవర శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అష్టమి సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో విశేష పూజలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని శ్రీ శోభనాద్రి గట్టుపై ఉన్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో పరాభావ నామ సంవత్సరం ఉత్తరాయణం చైత్ర మాసం బహుళ అష్టమి సందర్భంగా పరమేశ్వరుడికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపనం, అలంకరణ, అష్టోత్తర శతనామావళి వంటి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.అలాగే వరాహ పుష్కరిణి వద్ద ఉన్న స్వయంభు దేవాలయమున శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాసమూర్తి చే తీర్థప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనట్లు ఆలయ నిర్వాహణాధికారి సీహెచ్ సాయి తెలిపారు.

# పడవ నిర్వాహకులుప్రయాణికుల వద్ద అధిక వసూలు చేస్తే సహించేది లేదు.



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు
రుద్రం కోట, కూనవరం గ్రామాల మధ్య గోదావరి నదిపై 2026, 27 సంవత్సరంకుగాను రుద్రం కోట పెర్రి పాయింట్ 89 లక్షల 30000 రూపాయలకు కరాటం రాజమ్మ అనే మహిళ తీసుకోవడం జరిగినది. ఆమెకు రుద్రంకోట జనసేన పార్టీ తరపున అభినందనలు తెలుపుతున్నామని రుద్రం కోట జనసేన నాయకులు క్రాంతికుమార్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, పడవపై ప్రయాణించే ప్రయాణికుల నుంచి చార్జి వసూలు విషయంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక్కొక్కరికి 50 రూపాయలు మాత్రమే వసూలు చేయాలనీ, అదే విధంగా వాహనాలకు పశువులకు కూడా ప్రభుత్వ నిర్ణయం రెట్లను మాత్రమే వసులు చేయాలని, ధరల పట్టికను ఫెర్రి పాయింట్ వద్ద ఏర్పాటు చేయాలని అన్నారు. అమాయక గిరిజనుల వద్ద నుండి అధిక చార్జీలు వసులు చేస్తే సహించేది లేదు అన్నారు. అదేవిధంగా ప్రతిరోజు కూడా అధికారుల పర్యవేక్షణ రేవుల వద్ద ఉండాలని కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలని అన్నారు. మరియు గ్రామ పంచాయతీలకు సంబంధించిన బకాయిలను కూడా సకాలంలో చెల్లించాలని పాటదారునికి తెలిపారు.

# అడ్వకేట్స్ క్రికెట్‌లో ఏపీ ఆధిపత్యంలో జయప్రకాశ్ కీలక పాత్ర

## దక్షిణ భారత హైకోర్టు అడ్వకేట్స్ క్రికెట్‌లో ఏపీ జట్టు ఘన విజయం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం
దక్షిణ భారత హైకోర్టు అడ్వకేట్స్ క్రికెట్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో ఏపీ జట్టు సమిష్టి కృషితో విజయం సాధించింది. ఈ విజయానికి వి.ఆర్.పురం మండలానికి చెందిన అడ్వకేట్ ధన్నాన జయప్రకాశ్ కీలక పాత్ర పోషించారు. తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలుపు దిశగా నడిపించారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమర్థవంతంగా ఆడుతూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చాటారు. టోర్నీ అనంతరం జట్టు సభ్యులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దిరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రామకృష్ణ ప్రసాద్‌లను కలిసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు జట్టును ప్రశంసిస్తూ, క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. దక్షిణ భారత స్థాయిలో జరిగిన ఈ పోటీలో ఏపీ జట్టు విజయం సాధించడం రాష్ట్ర న్యాయవాదుల ప్రతిభను ప్రతిబింబించింది. జయప్రకాశ్ స్వగ్రామంలో స్థానికులు, సహచర న్యాయవాదులు ఆయన విజయాన్ని కొనియాడుతూ ఆ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ ఆన్లైన్ పన్నుల వసూళ్లలో దేశంలోనే ఏపీకి నెంబర్ వన్ స్థానం

- ఆన్లైన్ పన్నుల వసూళ్లలోరూ. 1000 కోట్లు వసూళ్ళ తో ఆల్ టైం రికార్డ్
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రశంసల వెల్లువ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గా సినిమాల్లో ఓ ప్రత్యేక ట్రెండ్ సెట్ చేసుకుంటూ పేరుగాంచిన విషయం తెలిసిందే. అదే విధంగా జనసేన అధినేత గా రాజకీయాల్లో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారని పలువురు అంటున్నారు. ఆయన తీసుకున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని నిలబెడుతున్నారు. వేల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు నిర్మించడానికి, మురిగిపోయిన నిధులు వేలాది కోట్లు రూపాయల జల్జీ వన్న మిషన్ నిధులు మళ్లీ తిరిగి ఏపీకి తెచ్చి ఇంటింటికి కులాయి తెచ్చే ప్రక్రియ చేపట్టారు. 13,326 పంచాయతీలో గ్రేడ్లుగా విభజించి పదివేల మందికి ప్రమోషన్లు కల్పించారు. గిరిజన రహదారులు నిర్మించారు. దీంతో మంత్రి పవన్ కళ్యాణ్ కు జాతీయ స్థాయిలో పంచాయతీరాజ్కు అభివృద్ధిలో ప్రథమ ర్యాంకు స్థానం పొందారు. ఇప్పుడు మళ్లీ దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆన్లైన్ పనులు వసూళ్ల నూతన విధానం అమలు చేసి ఏకంగారు. 1000 కోట్లు రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేయించి మళ్లీ దేశంలోనే ప్రథమ స్థానం పొందే అవకాశం కల్పించుకున్నారు. పన్నుల వసూలు ఒక్క రూపాయి కూడా చేతికి నేరుగా తీసుకోకుండా ఆన్లైన్లో చెల్లించడం ఇదే ప్రథమంగా పలువురు చెప్తున్నారు. మొత్తం మీద ఆన్లైన్ పన్నుల వసూలు విధానంలో కూడా పంచాయతీ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మళ్ళీ దేశంలోనే ప్రథమ ర్యాంకు వచ్చినట్లేనని పలువురు ప్రశంసిస్తున్నారు.

# బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
అమలాపురం అయినవిల్లి మండలం అయినవిల్లి పంచాయితీ పెద పేట చెందిన పాము ఆదిత్య కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదిత్య కు ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు ఆదిత్య అతని తండ్రి సుబ్బారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాగాపు ఈశ్వరరావు, సాదే కోటేశ్వరరావు, పాము వెంకటరమణ, కుంచే రాజేశ్వరి, మాగపు సిద్ధార్థ, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, నాయకులు నేలపూడి సుగంధ కుమార్,పందిరి సుబ్బరాజు, పెను మాల దొరబాబు, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ఎం.వినోద్, పరమట రాజేష్, విప్పర్తి రమేష్, ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు




ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు
వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు కొలుసు పెద్ద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు పట్టణంలో పలు సెంటర్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇవి మూడు నెలల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులు, పేద ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. మంత్రివర్యుల ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, కార్యకర్తలు చలివేంద్రాలను ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## ఆర్‌వీఆర్ ఎన్నారైలో తొలి అంతర్జాతీయ ఉపన్యాసం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆగిరిపల్లిలోని ఆర్‌వీఆర్ ఎన్నారై డీమ్డ్ విశ్వవిద్యాలయం డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మలేషియా ఐఎన్ఐటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రాజార్మని ధినకరన్ “క్వాంటం డేటా విజ్ఞానంలో జ్ఞాన విశ్లేషణ” అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. జ్ఞాన వినిమయం, క్వాంటం ఆధారిత అభ్యాసం, ఆర్థిక నేరాల నియంత్రణలో సాంకేతికత ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో కే ఆర్ ఎస్ సాంబశివరావు, జి సాంబశివరావు, సి నాగభాస్కర్, తేజ సాయి, రాఘవరావు, కేవీ సాంబశివరావు, సిహెచ్ వెంకట మురళీకృష్ణతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదినం సందర్భంగా చలివేంద్రం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు
ఏలూరు పాత బస్టాండ్ వద్ద జీప్ అండ్ టాక్సీ అసోసియేషన్ అధ్యక్షులు నెరుసు వెంకట సుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు ఉపయోగకరమైన సేవ అందించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం తదితర నాయకులు,యూనియన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.చివరగా నిర్వాహకులు అతిథులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.

## నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డీఐజీ మాధవి తనిఖీ



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు
ప్రభుత్వ కార్యాలయాల్లో అనధికార జోక్యాన్ని ఏమాత్రం సహించబోమని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ డీఐజీ మాధవి స్పష్టం చేశారు. అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.శుక్రవారం నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పనితీరును సమగ్రంగా పరిశీలించారు. రిజిస్ట్రే షన్ ప్రక్రియ, స్టాంపుల జారీ, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను ఆమె సమీక్షించారు. కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై త్వరలోనే నియామకాలు చేపట్టే దిశగా చర్యలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా, కార్యాలయంలో ఉన్న ప్రస్తుత సౌకర్యాలు సరిపోకపోవడంతో ఏర్పడుతున్న ఇబ్బందులను ఆమె గమనించారు. వసుధ కేంద్రం ఇరుకుగా మారిన నేపథ్యంలో, సౌకర్యవంతమైన భవనానికి కార్యాలయాన్ని మార్పిడి చేసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో స్వంత భవన నిర్మాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు సేవలందించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈ తనిఖీలో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ నడింపల్లి ఫణి సీతారామరాజు సహా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి కొరత నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

### జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి..!



ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన, ఎంపీడీఓ వాసుదేవరావు ఆధ్వర్యంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పరివేక్షణలో సింగల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి,తాసిల్దార్ సంతోష్ సాయి సమక్షంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగాఎంపీడీఓ వాసుదేవరావు మాట్లాడుతూ మండలంలోని సమస్యలను వివిధ శాఖల అధికారులను, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.అర్హత కలిగిన రైతులకు గోకులాలను వెటర్నరీ సిబ్బంది మంజూరు చేసి,ఫీల్డ్ అసిస్టెంట్లు షెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగాలు,పంచాయతీ కార్యదర్శులతో బృందాలు ఏర్పాటు చేసి,పైప్‌లైన్ లీకేజీలను అరికట్టడం,అడుగంటిన బోర్లను బాగు చేయడం మరియు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయట తిరగరాదని,ఎక్కువగా త్రాగునీరు,పండ్ల రసాలు సేవించాలని చెప్పారు. సింగల్ విండో చైర్మన్ కృష్ణమనేని సావిత్రి మాట్లాడుతూ పాకాల మండలంలోని పలు పంచాయతీలలోని త్రాగునీటి సమస్య,విద్యుత్ సమస్య,స్ట్రీట్ లైట్లు,డ్రైనేజ్,వాటర్ ట్యాంక్, ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలని చెప్పారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్పి. వెంకటరమణ,ఏ.ఈలు హరిప్రసాద్ రెడ్డి, ప్రశాంత్,ఎం.ఈ.ఓ లింగయ్య,ఉద్యానశాఖ అధికారిణి శైలజ,ఏ.ఓ హరిత కుమారి, ఏపిఎం రామ్మోహన్,ఏపీఓ ఆషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి,ఆర్టీసీ కంట్రోలర్ నాగరాజ నాయుడు,పాకాల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అలగ్జాండర్,ఫారెస్ట్,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు,వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం





ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం అయినవిల్లి మండలం అయినవిల్లి పంచాయితీ పెద పేట చెందిన పాము ఆదిత్య కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడు తున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదిత్య కు ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు ఆదిత్య అతని తండ్రి సుబ్బారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాగాపు ఈశ్వరరావు, సాదే కోటేశ్వరరావు, పాము వెంకటరమణ, కుంచే రాజేశ్వరి, మాగపు సిద్ధార్థ, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, నాయకులు నేలపూడి సుగంధ కుమార్,పందిరి సుబ్బరాజు,పెనుమాల దొరబాబు, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ఎం.వినోద్, పరమట రాజేష్, విప్పర్తి రమేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణపై పోలీసులకు ఫిర్యాదు

- అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ దాఖలు చేసిన అమలా పురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్
- మహిళల ఆత్మగౌరవంతో ఆటలాడితే సహించేది లేదు డాక్టర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ తీరును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినే టర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ నేతృత్వంలో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాధా కృష్ణపై అధికారికంగా ఫిర్యాదు చేశారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని కోరారు.మీడియా రంగంలో ఉంటూ సామాజిక బాధ్యత మర్చిపోయి, మహిళలను కించ పరచడం దుర్మార్గమని శ్రీకాంత్ ధ్వజమెత్తారు.చేసిన తప్పును ఒప్పుకుంటూ రాధాకృష్ణ వెంటనే మహిళా లోకా నికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు బొమ్మి ఇశ్రాయేల్ కుడుపూడి సూర్యనారా యణ రావు ,రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి బాబీ ,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు,జడ్పీటీసీ పందిరి శ్రీహరి పట్టణ,మండలాల అధ్యక్షులు సంసాని నాని బద్రి బాబ్జీ ,గుత్తుల చిరంజీవి,ఎంపీపీ ఇళ్ల శేషారావు ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్యనగేంద్ర మణి, మరియు రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు,అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతో బీసీ సంఘాల భేటీ

### ప్రత్యేక బీసీ కమిషన్, రక్షణ చట్టం ప్రవేశపెట్టాలని వినతి



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

బీసీల సంక్షేమానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బీసీల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని వెల్లడించారు. సచివాలయంలో శుక్రవారం ఏపీ బీసీ సంక్షేమ సంఘం నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జాతీయ అధ్యక్షుడు జే. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నేతలు సీఎంకు విజ్ఞాపన పత్రాలను అందించారు. జనాభా దామాషా ప్రాతిపదికన తమకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బీసీలకు రక్షణ చట్టాన్ని కూడా త్వరితగతిన తేవాలని కోరారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు, కేంద్రంతో మాట్లాడి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయించడంతో పాటు, ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగాల నియామకాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంఘం నేతలు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏపీ బీసీ సంఘం నేతల నుంచి విజ్ఞాపన పత్రాలను తీసుకున్న ముఖ్యమంత్రి.... కేంద్రం పరిధిలో ఉన్న అంశాలను వారితో సంప్రదించి నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. బీసీలకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. బీసీల అభ్యున్నతి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా నేతలు ముఖ్యమంత్రితో అన్నారు. బీసీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆదరణ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట నిషేధ భృతి, 217 జీవో రద్దు, కల్లు గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు, వడ్డెరలకు మైనింగ్‌లో రిజర్వేషన్లు వంటి వాటిని తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని బీసీ నేతలు వ్యాఖ్యానించారు.

## సేవా కార్యక్రమాలే ఊపిరిగా సాగుతున్న రావెళ్ల ఉదయ్ అభినందనీయులు

ప్రజా భూమి ప్రతినిధి-అవనిగడ్డ/చల్లపల్లి

సేవా కార్యక్రమాలే ఊపిరిగా సాగుతున్న రావెళ్ళ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు, ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, తెలుగుదేశం పార్టీ యువ నేత రావెళ్ళ ఉదయ్ కుమార్ అభినందనీయులని పలువురు వక్తలు కొనియాడారు. రావెళ్ల ఉదయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చల్లపల్లిలో పలు సేవ కార్యక్రమాలను రావెళ్ల కృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ పర్యవేక్షణలో రావెళ్ల ఉదయ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.చల్లపల్లి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు, స్వీట్ లను ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు. నడకుదురు రోడ్డులోని కోమలా థియేటర్



ఎదుట గల పేదలతో కలిసి నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివలు కేకును కట్ చేసి, పంచిపెట్టారు. అనంతరం వందమందికి వస్త్రాలను పంపిణీ చేశారు.సీయోను వృద్ధాశ్రమంలోని వృద్ధులకు రావెళ్ల ఉదయ్ పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఆహార పదార్థాలను తెలుగుదేశం పార్టీ నేతలు స్వయంగా వృద్ధులకు వడ్డించారు.ఈ సందర్భంగా రావెళ్ల విజయ్, మోర్ల శివలు ఉదయ్ సేవలను కొనియాడారు. తన తండ్రి రావెళ్ల కృష్ణ ఆశయాల దిశగా పయనిస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. విద్యతోనే సమాజం ముందుకు వెళుతుందనే దృఢ సంకల్పంతో ఎక్కువ శాతం విద్య కోసం నగదు వెచ్చిస్తున్న ఉదయ్ అభినందనీయుడన్నారు. సేవా కార్యక్రమాలతో పలువురి మన్ననలు పొందుతున్న రావెళ్ల ఉదయ్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజల ఆశీస్సులు ఆయనకు ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఆయా కార్యక్రమాలలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు నసీం ఘోరీ, తెలుగు యువత నాయకులు జన్ను నాంచారయ్య, తాతా ప్రదీప్, డొక్కు తిరుమలేశ్వరరావు, పరిశే వెంకటేశ్వరరావు, మాచవరపు నాంచారయ్య, పిట్టు ఉపేంద్ర లతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలి

- ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలి
- ఏం నేర్చుకున్నారన్నది కాదు.. ఎలా ఆలోచిస్తున్నారనేది ముఖ్యం
- షార్ట్‌కట్‌ల ప్రపంచంలో నైతికతే గొప్ప బలం
- ఎవరూ చూడనప్పుడు మీరేం చేస్తారో అదే మీ వ్యక్తిత్వం
- ఏపీ, విశాఖ అభివృద్ధిలో సత్వా గ్రూప్ భాగస్వామ్యం కాబోతోంది
- గ్రీన్ ఉడ్ హై సంస్థ గ్లోబల్ సిటిజన్స్‌ను తయారుచేస్తుండటం గర్వకారణం
- బెంగళూరు గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి-బెంగళూరు

యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలని, ట్రెండ్ ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బెంగళూరు సర్జాపూర్ లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలోని గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ(ఐబీ డిప్లమా ప్రోగ్రామ్) గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో(2026) మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ రోజు కేవలం గ్రాడ్యుయేషన్ డే వేడుక మాత్రమే కాదు. జ్ఞాపకాలు కలలను కలిసే చోటు, విద్యార్థులు భవిష్యత్ నాయకులుగా మరే ప్రత్యేకమైన క్షణం. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడానికి పాఠశాల బృందం వచ్చినప్పుడు.. ఈ ఏడాది గ్రాడ్యుయేషన్ థీమ్ 'కొత్త అవకాశాలకు నాంది పలకడం' అనే థీమ్‌ను విద్యార్థులే ఎంచుకున్నారని చెప్పడం నాకు ఆశ్చర్యంతో పాటు ఆనందాన్ని కలిగించింది. ఇది చాలు మీరేంటో చెప్పడానికి. ఎందుకంటే ఇది కేవలం థీమ్ మాత్రమే కాదు.. ఒక ఆలోచనా విధానం. మీలో ఉన్న ధైర్యాన్ని, జిజ్ఞాసను ప్రతిబింబిస్తోంది. 'తర్వాత ఏమిటి' అని అడగడానికి భయపడని తరం, మరీ ముఖ్యంగా 'ఎందుకు కాదు?'అని ప్రశ్నించే తరం. నేటి ప్రపంచానికి అవసరమైనది కూడా అదే.

**గ్రీన్ ఉడ్ హై సంస్థ గ్లోబల్ సిటిజన్స్‌ను తయారుచేస్తుండటం గర్వకారణం**

గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ వంటి సంస్థలను నిర్మించడంలో సత్వా గ్రూప్ పాత్ర అభినందనీయం. సత్వా గ్రూప్ ఏపీ, విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతోంది. అలా ఈ అనుబంధం ప్రారంభమైంది. అందుకే ఈ రోజు మీ ముందుకు వచ్చి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఈ క్యాంపస్‌ను, మీ మౌలిక సదుపాయాలను, మీ విజయాలను, మీ ప్రపంచ దృష్టిని చూసినప్పుడు.. గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ వంటి సంస్థలు అత్యున్నత ప్రమాణాలతో గ్లోబల్ సిటిజన్స్ ను తయారు చేస్తున్నాయని గర్వంగా అనిపిస్తోంది.

**ఏం నేర్చుకున్నారన్నది కాదు.. ఎలా ఆలోచిస్తున్నారనేది ముఖ్యం**

ఇక్కడకు రావడం వల్ల నా పాత రోజులు గుర్తుకువస్తున్నాయి. నేను కార్నెగీమెలన్ యూనివర్సిటీలో, తర్వాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన రోజుల్ని గుర్తు చేసుకుంటున్నాను. అవి కలలు, ఆశయాలు, అనిశ్చితితో నిండిన రోజులు. కానీ నేను ఎంతో స్పష్టంగా నేర్చుకున్న ఒక విషయం ఉంది. విద్య అనేది మీరు ఏం నేర్చుకుంటారన్నది మాత్రమే కాదు. మీరు ఎలా ఆలోచించడం నేర్చుకుంటారన్నదే ముఖ్యం. అదే విషయం నాకు ఇక్కడ కూడా కనిపిస్తోంది. పరీక్షల కోసం మాత్రమే కాదు, జీవితానికి సిద్ధం చేసే ఒక విధానం.

**ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలి**

మీలో ఎంతమంది డాక్టర్లు, ఇంజనీర్లు, కావాలనుకుంటున్నారు? మీలో ఎంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల వైపు చూస్తున్నారు? ఎంత మంది వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కావాలనుకుంటున్నారు? మీరు ఏ దారిని ఎంచుకున్నా ఒక విషయాన్ని గుర్తుంచుకోండి. ట్రెండ్స్‌ను అనుసరించకండి, మీ లక్ష్యాన్ని అనుసరించండి. ఎందుకంటే ట్రెండ్స్ మారిపోతాయి... కానీ లక్ష్యం మాత్రం నిలిచే ఉంటుంది. ఎప్పుడూ ఇతరులు నడవని దారినే ఎంచుకోండి.

**యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలి**

మీరు నన్ను ఒక మంత్రిగా చూస్తున్నారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. 2017-19 వరకు నేను పంచాయతీరాజ్, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా పనిచేశాను. ఒక గదిలో కూర్చొని నిర్ణయం తీసుకుంటే.. ఎక్కడో దూరంగా ఉన్న గ్రామంలో, ఎవరో ఒకరి జీవితం మారిపోతుంది. అదే రెస్పాన్స్ బులిటీ పవర్. ఒక్కోసారి జీవితం మనల్ని పరీక్షిస్తుంది కూడా. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయాను. దాదాపు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ గెలవని నియోజకవర్గం అది. ఆ సవాల్ ను స్వీకరించా. కానీ ఓడిపోయా. ఆ క్షణం ఎంతో బాధపడ్డా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. వెనక్కి తగ్గకూడదని నిర్ణయించుకుని ముందుకు సాగాను. 2023లో ఏపీ వ్యాప్తంగా 3,132 కిలోమీటర్లకు పైగా యువగళం పేరుతో పాదయాత్ర చేశా.

## రవ్వ ప్లాంట్ వద్ద ఆగ్రహ జ్వాలలు

- నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నా స్పందన కరవు.
- వేదాంత జిఎం మను ఖన్నా దిష్టిబొమ్మ దగ్ధం
- గ్రామాన్ని అభివృద్ధి చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో ఉన్న వేదాంతం ఆయిల్ కంపెనీ (రవ్వ ప్లాంట్ ) గ్రామ నిరుద్యోగులకు హామీ ఇచ్చిన100 ఉద్యోగాలు తక్షణం ఇవ్వాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని అమలాపురం ఎర్ర వంతెన వద్దనుండి యానం వరకు రెండు లైన్ల రోడ్డు నిర్మించాలని గత నాలుగు రోజులుగా రవ్వ ప్లాంట్ దిగ్బంధం చేసి ఆందోళన నిర్వ హిస్తున్న ఇప్పటివరకు వేదాంత యాజమాన్యం స్పందించకపోవడంతో శుక్రవారం ఎస్ యానం రవ్వ ప్లాంట్ వద్ద గ్రామ ప్రజలు నిరుద్యోగులు అగ్రహా జ్వాలలు వ్యక్తం చేశారు, గ్రామ ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరి స్తున్న వేదాంత కంపెనీ జిఎం మను ఖన్నా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మును ఖన్నా డౌన్ డౌన్ వేదాంత యాజమాన్య నిరంకుశ వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఎస్ యానం నుండి వేదాంత కంపెనీ గో బ్యాక్ అంటూ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించా లని గత నాలుగు రోజులుగా రవ్వ ప్లాంట్ ముట్టడించి కార్యకలా పాలు నిలిపివేశారు కార్మికులను కూడా వెళ్ళనీయకుండా అడ్డు కొని నిరసన ప్రదర్శన నిర్వహించి నిరవధిక ధర్నా చేపట్టారు .రాత్రి వేళ కూడా ఆందోళనకా రులు రవ్వ ప్లాంట్ వద్ద నిద్రాహారాలు అయినా వేదాంత యజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ధర్నాకి నాయకత్వం వహించిన నాయకులు మాట్లాడుతూ వేదంతో ఆయిల్ కంపెనీ గత 15 సంవత్స రాలుగా గ్రామస్తులకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వంద లాది మంది కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని 35 సంవత్సరా లుగా లక్షల కోట్ల రూపాయల సంపద తరలించకపోయారని ఇప్పటికీ దోచుకుంటు న్నారని ఆరోపించారు గ్రామాన్ని స్మశానములా మార్చి గ్రామ ప్రజల ఉపాధిని కొల్లగొట్టారని అన్ని రకాలుగా కాలుష్య భరితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రవ్వ ప్లాంట్లో గ్రామస్తులకు కేవలం 200 గడ్డి కోయడం బాత్రూం లు కడగడం రోడ్లు ఊడవడం లాంటి ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ప్లాంట్ లో 700 మంది పైగా కార్మికుల పని చేస్తున్నారని మెజారిటీ శాతం ఇతర రాష్ట్రాల నుండి తీసు కొచ్చిన కార్మికులే ఉన్నారని ఆరోపించారు 15 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ అనేక సందర్భాలలో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో సమక్షంలో గ్రామస్తులతో చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా గ్రామ ప్రజల పట్ల నిరుద్యోగుల పట్ల వేదాంత యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు రవ్వ ప్లాంట్ వలన గ్రామంలో అన్ని రకా లుగా కాలుష్యం పెరిగి పంట భూములు నాశనం చేశారని గ్రామస్తులకు ఉపాధి లేకుండా కొల్ల గొట్టారని ఇక్కడి నుండి వేలకోట్ల రూపాయల సంపద దోచుకుంటూ ఈ ప్రాంతాన్ని ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. వేదాంత ఆయిల్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన అనేకమంది గ్రామ ప్రజలు భయంకరమైన వ్యాధుల కు గురవుతున్నారని తెలిపారు గత సంవత్స రం ఫిబ్రవరిలో స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అమలాపురం ఆర్డిఓ సమక్షంలో వేదాంత ముఖ్యమైన అధికారులు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని 2026 ఏప్రిల్ నెల వచ్చిన ఆ హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని దీనికి కారణం ప్లాంట్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన ఉన్నత స్థాయి అధికా రులు మను ఖన్నా లాంటివాళ్ళు ఈ ప్రాంతం పట్ల తెలుగు



వారి పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వేదాంత అధికారులు ఎస్ యానం గ్రామస్తులకు నిరుద్యో గులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వంద ఉద్యోగాలు వెంటనే కల్పించాలని ఎర్ర వంతెన నుండి ఎస్ యానం వరకు మెయిన్ రోడ్డు ను ఆధునికరించాలని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రీన్ ప్లాంట్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తూ హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి వేదాంత యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు రవ్వ ప్లాంట్ కార్యకలాపాలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దంగేటి చిట్టిబాబు లంకె భీమరాజు .అయితా బత్తుల రాజశేఖర్. పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ యానం గ్రామస్తులు రేవు తిరుపతిరావు .చిలుకూరి రాంబాబు. రాపాక నాగేశ్వరరావు. పులిశెట్టి దొరబాబు .పలచోళ్ళ పద్మనాభం. జోగి రాజు పినిశెట్టి నరసింహారావు పెట్ట అప్పారావు .ఉండ్రు సామేలు. రేవు రాజేష్ ఉడుము కిషోర్ .మన్నె వాసు. పలుప్రోలు సుబ్బరాజు .పలచోళ్ళ వెంకటేశ్వరరావు బడుగు వినయ్. రేవు మనోహర్ బాల ప్రసాద్ .నాతి వెంకటేశ్వరరావు. డాక్టర్ బాబ్జి. కొల్లు ఏడుకొండలు అయితా బత్తుల అజయ్. రేవు స్వామి లంకె రాంబాబు .ముత్తా బత్తుల శ్రీను .కోటిపల్లి రాజు .మేకల నానాజీ తదితరులు పాల్గొన్నారు,